ఈనాడు ఖమ్మం

మంగళవారం 2 జనవరి 2018 16 పేజీలు



ఖమ్మంలో తెలంగాణ భవన్ ప్రారంభోత్సవంలో మంత్రి తుమ్మల

నాయకులు, కార్యకర్తలనుద్దేశించి మాట్లాడుతున్న మంత్రి తుమ్మల

పని చేసే దేవాలయం.. పార్టీ కార్యాలయం

ఈనాడు, ఖమ్మం

పని చేసే దేవాలయం.. తెరాస కార్యాలయం ఇక నుంచి పార్టీ కార్యనిర్వాహక పనులన్నీ ఖమ్మం తెలంగాణ భవన్ నుంచే కొనసాగాలని రహదారులు, భవనాలశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. సుమారు ఏడాది కిందట ముఖ్యమంత్రి కేసీఆర్ శంకుస్థాపన చేసిన పార్టీ కార్యాలయ భవనాన్ని మంత్రి తుమ్మల సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ హైదరాబాద్ తర్వాత రాష్ట్రంలో తొలి తెలంగాణ భవన్ నిర్మించుకున్న ఘనత ఖమ్మంకే దక్కిందన్నారు. ఈ కార్యాలయ భవనాన్ని తాను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలదరికి తీసుకువెళ్లడం ప్రతి ఒక్కరి బాధ్యతన్నారు. ప్రజలను మెప్పించడం, ఒప్పించడం, వారి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవడం ముఖ్యమన్నారు. అభివృద్ధి, ప్రభుత్వ పథకాల అమలు విషయంలో ఖమ్మం, భద్రాద్రికొత్తగూడెం జిల్లాలను రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలపడం తన లక్ష్యమని ఉద్ఘాటించారు. పార్టీ కోసం కష్టపడిన వారు నియమిత(నామినేటెడ్) పదవులను కోరుకోవడంలో తప్పులేదని దశల వారీగా పదవులు రావడం ఖాయమన్నారు. నియమిత పదవుల విషయానికి వస్తే కొన్ని మార్కెట్ కమిటీ ఛైర్మన్లు, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ పదవులు ఉద్యమకారులకే దక్కాయన్నారు. ఇప్పటి వరకు సముచిత నియమిత పదవులు జిల్లాకు దక్కాయని, రానున్న రోజుల్లో

మిగతా 2లో



కొత్తగూడెనికి 2 కొత్త రైళ్లు?

బీడీసీఆర్ నుంచి ముంబయి, పుణెలకు నూతన రైళ్లు

ప్రతిపాదనలు అందజేత

కొత్తగూడెం రామవరం, న్యూస్‌టుడే

దశాబ్దాలుగా జిల్లా ప్రజలు నిరీక్షణకు తెర దించేలా రైల్వే శాఖ కసరత్తు చేస్తోంది. బీడీసీఆర్(కొత్తగూడెం) నుంచి నూతన రైళ్ల కోసం స్థానికులు చేస్తున్న వినతులు, జిల్లా నాయకులు తీసుకొస్తున్న ఒత్తిళ్ల నేపథ్యంలో జిల్లాకు పలు నూతన రైళ్లు రానున్నట్లు సంబంధిత వర్గాల నుంచి స్పష్టమైన సమాచారం అందుతోంది. ఇప్పటికే మణుగూరు నుంచి మహారాష్ట్ర-కొల్హాపూర్ వరకు రైలు మంజూరు కాగా అది మార్చి 14 నుంచి జిల్లా వాసులకు అందుబాటులోకి రానుంది. తాజాగా మరో రెండు రైళ్లు జిల్లా వాసులకు

మిగతా 2లో



రానున్నది వెలుగుల కాలం

శరవేగంగా భద్రాద్రి పవర్ ప్లాంటు పనులు

ప్రత్యేక రైల్వే లైను ప్రతిపాదనలపై కసరత్తు



చిమ్నీ నిర్మాణ పనులు

మణుగూరు పారిశ్రామిక ఆణిముత్యం భద్రాద్రి విద్యుత్తు ప్లాంటును ఈ ఏడాది చివరి నాటికి పూర్తి చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇటీవల విద్యుత్తు ప్లాంటు అధికారులు, ప్రభుత్వానికి మధ్య జరిగిన సమావేశంలో ఈ మేరకు గడువుపై నిర్ణయం తీసుకున్నారు.

మణుగూరు, న్యూస్‌టుడే

ప్లాంటుకు సంబంధించిన అన్ని అనుమతులు రావడంతో పనులను వేగవంతం చేశారు. ముఖ్యంగా ప్లాంటుకు అన్ని వనరులు అనుకూలంగా ఉన్నాయి. ఫలితంగా అతితక్కువ ఖర్చుతో విద్యుత్తును ఉత్పత్తి చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ విషయాన్ని ఉన్నతాధికారులు సైతం అంగీకరిస్తున్నారు. తెలంగాణలో ఏ ఒక్క పరిశ్రమకు కూడా ఇంతటి అనుకూలతలు లేవనే వాదనలు వినిపిస్తున్నాయి. ఒక పరిశ్రమకు కావాల్సిన వనరులన్నీ ఈ ప్లాంటుకు అందుబాటులో ఉండటం విశేషం.

బొగ్గు ఊపిరి.. విద్యుత్తు ప్లాంటుకు బొగ్గు ప్రాణంగా ఉంటుంది. భద్రాద్రి ప్లాంటుకు కేవలం 15 కిలోమీటర్ల దూరంలోనే బొగ్గుబావులున్నాయి. ఇంకా 60 ఏళ్లపాటు ఈ ప్రాంత బొగ్గుగనులు పని చేస్తాయి. కొత్త గనుల విస్తరణకు అనుమతులు వస్తే వందేళ్లకు పైగా బొగ్గు నిక్షేపాలు అందుబాటులో ఉంటాయి. రవాణాకు పెద్దగా దూరం లేకపోవడం వల్ల ఎంతో ఖర్చు ఆదా కానుంది. వీటీపీఎస్(విజయవాడ), రాయలసీమ థర్మల్ పవర్ కేంద్రాలతో పోల్చుకుంటే బొగ్గు రవాణాకు సుమారు 55.85 శాతం ఖర్చు ఆదా చేసుకోవచ్చు.

జలాలు ఆయువు: ముఖ్యంగా

మిగతా 2లో

కాయకల్ప బరిలో..



భద్రాచలం ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రి

	సాధారణ కాన్పులు	శస్త్ర చికిత్సల ద్వారా..	మొత్తం కాన్పులు	ఓపీ
2016-17	2406	1925	4331	2,04,977
2017-18 (డిసెంబరు వరకు)	1998	1891	3889	1,71,309

భద్రాచలం, న్యూస్‌టుడే

భద్రాచలం ప్రభుత్వ ప్రాంతీయ ఆస్పత్రి మళ్లీ కాయకల్ప బహుమతి అందుకునేందుకు బరిలో నిలిచింది. మన్యానికి మణిహారంగా మారిన ఈ దవాఖానా ఇప్పటికే ఒకసారి రూ.20 లక్షల బహుమతిని సొంతం చేసుకుంది. ప్రభుత్వం ఏటా ఈ అవార్డును అందజేస్తుండగా ప్రత్యేక పారిశుద్ధ్యాన్ని పెంపొందించేందుకు ఈ విధానం తోడ్పడుతుందన్నది వైద్య విధాన పరిషత్ ఉద్దేశం. శరీరానికి వచ్చే మొండి జబ్బులను నయం చేసేందుకు కేరళలో కాయకల్ప చికిత్సకు ఆదరణ ఉంది. ఇక్కడ మాత్రం ఇది ఆస్పత్రులకు చేసే చికిత్స. అపరిశుభ్ర వాతావరణం ఉంటే ఉన్న జబ్బులకు ఇన్‌ఫెక్షన్లు పెరిగి కొత్త రోగాలు చుట్టు ముడతాయి. ఇలాంటి సమస్యకు విరుగుడుగా కాయకల్ప దోహదపడుతోంది. ఇప్పటికే ఇక్కడ ప్రాథమిక తనిఖీలు పూర్తవగా 3న భద్రాచలంలో నిపుణుల బృందం చేసే తనిఖీలపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఇది తుది తనిఖీ. వీరు ఇచ్చే మార్కుల ఆధారంగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు వస్తాయి. పనితీరు బాగోలేదని గుర్తిస్తే భవిష్యత్తును దిశా నిర్దేశం చేసేలా ఈ తనిఖీలు ఉంటాయి.

పోటీ పడుతున్నవి పది.. కాయకల్ప అవార్డు బరిలో రాష్ట్రవ్యాప్తంగా మొత్తం పది ఆస్పత్రులు పోటీ పడుతుండగా..

మిగతా 2వ పేజీలో

(మొదటిపేజీ తరువాయి) మరిన్ని పదవులు వస్తాయని ప్రకటించారు. రైతు సమన్వయ సమితుల్లోనూ పలువురికి సముచిత స్థానం కల్పించినట్లు చెప్పారు. పార్టీలోనూ పలువురికి నియమిత పదవులు ఇచ్చే విషయంలో కసరత్తు జరుగుతుందన్నారు. ఎమ్మెల్యేల కనుసన్నల్లోనే నియమిత పదవులు ఉంటాయని, వారి ప్రతిపాదనల ఆధారంగానే నిర్ణయాలు తీసుకుంటున్నట్లు వివరించారు. పార్టీకి చెందిన ఎమ్మెల్యేలులేని ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని మూడు నియోజకవర్గాల పరిధిలో ఇన్‌ఛార్జిల మాట చెల్లుబాటు అవుతుందన్నారు. రెండు పడక గదుల ఇళ్ల పంపిణీ విషయంలో లాటరీ విధానమే మంచిదని సూచించారు. పార్టీ ఎమ్మెల్యేల ఇష్టప్రకారం లబ్ధిదారులను గుర్తించడంతో ఇబ్బందులు ఎదురవుతాయని చెప్పారు.

ఖమ్మంలోనే తొలి తెలంగాణ భవన్

తెలంగాణ భవన్ ఖమ్మంలో నిర్మించడం హర్షనీయమని, మంత్రి తుమ్మల కృషి అభినందనీయమని కార్పొరేషన్ ఛైర్మన్లు బుడాన్‌బేగ్, కొండబాల కోటేశ్వరరావు, పిడమర్తి రవి, తాటి వెంకటేశ్వర్లు, జడ్పీ అధ్యక్షురాలు గడిపల్లి కవిత, డీసీసీబీ ఛైర్మన్ మువ్వా విజయ్

పని చేసే దేవాలయం.. పార్టీ కార్యాలయం

బాబు పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో పూర్వ ఖమ్మం జిల్లాలో 10 శాసనసభ స్థానాలు, 2 పార్లమెంటు స్థానాలు గెలుచుకొంటామన్న ఆశాభావం వ్యక్తం చేశారు. 2018 కీలకమైన ఏడాదని పార్టీని మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్సీలు బాలసాని లక్ష్మీనారాయణ, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు పువ్వాడ అజయ్ కుమార్, జలగం వెంకటరావు, బానోతు మదన్‌లాల్ మాట్లాడుతూ తెరాసకు ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలు కంచుకోటగా మారాలని, ఆ దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. పార్టీ కార్యాలయాన్ని కార్యనిర్వాహక కేంద్రంగా ఉపయోగించుకోవాలన్నారు. అభివృద్ధితోపాటు పార్టీ నిర్మాణాన్ని క్షేత్రస్థాయికి తీసుకువెళ్లడానికి కార్యాలయం ఉపయోగపడుతుందన్నారు. ఇంటింటికి మంచినీళ్లు ఇచ్చే కార్యక్రమం ఈ ఏడాదిలోనే శ్రీకారం చుట్టనున్నట్లు చెప్పారు. తాగు, సాగునీరు, రైతులకు పంట పెట్టుబడి ఇస్తున్న చరిత్ర ముఖ్యమంత్రికే దక్కుతుందన్నారు. ప్రతి ఎన్నికల్లో విజయం తెరాస ప్రభుత్వ ఘనతన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ దిండిగల రాజేందర్, ఖమ్మం మేయర్ పాపాలాల్, పార్టీ నేతలు నూకల నరేశ్ రెడ్డి, తాళ్లూరి వెంకటేశ్వర్లు, తక్కెలపల్లి రవీందర్ తదితరులు మాట్లాడారు.



పార్టీ జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు



హాజరైన నాయకులు, కార్యకర్తలు

ఖమ్మంను ఆదర్శంగా తీసుకోండి.. ముఖ్యమంత్రి ఆదేశం

ఖమ్మం జిల్లా కేంద్రంలో పార్టీ కార్యాలయం నిర్మించుకోవడం, ప్రారంభించడం అభినందనీయమని, ఇదే మాదిరి రాష్ట్రంలోని మిగతా జిల్లాల్లో పార్టీ కార్యాలయాలను నిర్మించాలని ముఖ్యమంత్రి ఆదేశించినట్లు ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి వెల్లడించారు. ఆధునిక హంగులతో నిర్మించిన పార్టీ కార్యాలయం ఖమ్మం తొలి తెలంగాణ భవన్ అని పలువురు వ్యాఖ్యానించారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు బుడాన్ బేగ్ అధ్యక్షత నిర్వహించిన ఈ వేడుకలో ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన పార్టీ మున్సిపల్ ఛైర్మన్లు, జడ్పీటీసీ సభ్యులు, ఎంపీపీలు, ఇతర ప్రజా ప్రతినిధులు, నేతలు తదితరులు హాజరయ్యారు.

తెరపై ఈనాడు

నర్తకి	ఖాకీ
వినోద	ఎంసీఏ
శ్రీతిరుమల	టైగర్ జిందాహై
ఆదిత్య	ఒక్క క్షణం
కిన్నెరసాని	2కంట్రీస్
శ్రీనివాస	హలో
శ్రీసుందర్	ప్రోజెక్ట్

చికెన్ ధరలు



వెన్‌కాబ్ (కిలో 1కి రూ.లలో)

బ్రాయిలర్ ఫారం ధర	91
రిటైల్ ధర	106
చికెన్ విత్ స్కిన్	148
చికెన్ స్కిన్‌లెస్	175



ఉదయం 4.30 గంటలకు ఆలయం తలుపులు తెరచి రామయ్యకు సుప్రభాతం నిర్వహిస్తారు. ఆ తర్వాత ఆరాధన, సేవాకాలం, నివేదన ఉంటుంది. 7 గంటల నుంచి దర్శనాలు ఉంటాయి. మధ్యాహ్నం 1 గంట నుంచి 3 గంటల వరకు ఆలయం తలుపులు మూస్తారు. ఆ తర్వాత తలుపులు తెరిచాక రాత్రి 9 గంటల వరకు దర్శనాలు ఉంటాయని ఈవో ప్రభాకర శ్రీనివాస్ తెలిపారు.

అభిషేకాలు

ప్రతీరోజు(ఆదివారం మినహా) భద్రుడి మండపంలో స్వామివారి పాదాలకు అభిషేకం ఉంటుంది. ఇది ఉదయం 7 నుంచి 8.30 వరకు జరుగుతుంది. టిక్కెట్ ధర రూ. 100. ప్రతీ ఆదివారం మూలవరులకు అభిషేకం జరుగుతుంది. టిక్కెట్ ధర రూ.1100. ప్రతీ శుక్రవారం లక్ష్మీతాయారు అమ్మవారి సన్నిధిలో ఉదయం 8.30 నుంచి 9 వరకు అభిషేకం ఉంటుంది. టిక్కెట్ ధర రూ.100. ప్రతీ మంగళవారం ఆంజనేయస్వామి వారికి అభిషేకం ఉంటుంది. ప్రతీ శనివారం నరసింహస్వామివారి ఆలయంలో ఉదయం 9 నుంచి 10 వరకు అభిషేకం ఉంటుంది. టిక్కెట్ ధర రూ.100.

శాశ్వత సేవలు(పదేళ్లకు పరిమితం)

శ్రీరామ నవమి మినహా దాత కోరిన రోజు స్వామివారి కల్యాణం చేపించవచ్చు. ఇలా ఏడాదికి ఒక రోజు అవకాశం ఉంటుంది. ఇందుకు రూ.10 వేలు చెల్లించాలి. నలుగురికి అన్నదానం చేయదలిస్తే రూ.1116 చెల్లించాలి. శాశ్వత పట్టాభిషేకం చేయించదలిస్తే ఏడాదిలో ఒకసారి పుష్యమి నక్షత్రం రోజున ఈ అవకాశం వర్తిస్తుంది. ఇందుకు రూ. 2500 చెల్లించాలి. శాశ్వత వాహన సేవకు రూ.10 వేలు చెల్లించాలి.

కాయకల్ప బరిలో..

(మొదటిపేజీ తరువాయి) భద్రాద్రి ఆస్పత్రి, బాన్సువాడ పెద్దాసుపత్రి మధ్య నువ్వా? నేనా? అన్నట్లు పోటీ ఉంది. అక్కడి వైద్యులు కూడా ఎట్టి పరిస్థితుల్లో కాయకల్పలో ఎంపికవ్వాలన్న పట్టుదలతో పని చేస్తున్నారు. సిరిసిల్ల ఆస్పత్రి సైతం పారిశుద్ధ్యంపై దృష్టి సారించి శెభాశ్ అనిపించుకుంటుంది. రాష్ట్రంలో సుమారు 30కి పైగా ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రులు ఉండగా వీటిలో 10 ఆసుపత్రులు పోటీలో తీవ్రంగా శ్రమిస్తున్నాయి. ఎలాంటి ఒత్తిళ్లు పైరవీలకు తావు లేకుండా కాయకల్ప బృందాలకు ఆదేశాలు అందాయి. ఎంతటి క్లిష్టమైన నిబంధనలు ఉన్నప్పటికీ భద్రాచలం పెద్దాసుపత్రి కాయకల్పను సాధిస్తుందన్న ధీమా ఇక్కడి వైద్య సిబ్బందిలో కనిపిస్తుంది. వ్యర్థాల నిర్వహణకు ప్రాధాన్యం ఇచ్చి ఎక్కడా చెత్తా చెదారం చేరకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. రోగులకు చికిత్స జరిగే అన్ని విభాగాలు శుభ్రంగా ఉంచుతున్నారు. మొదటి బహుమతి వస్తే రూ.20 లక్షలు, రెండో బహుమతికి రూ.15 లక్షల నగదు పురస్కారం అందుతుంది. మూడో బహుమతి కింద కొంత మొత్తాన్ని అందిస్తారు. ఈ పథకం కేంద్రానిదే అయినప్పటికీ పర్యవేక్షణ మాత్రం రాష్ట్ర ప్రభుత్వం పరిధిలోని వైద్య విధాన పరిషత్ నేతృత్వంలో ఉంటుందని సూపరింటెండెంట్ డా.కోటిరెడ్డి తెలిపారు.

పారదర్శకతతోనే ఫలితం..

ప్రస్తుతం సేవలు అందిస్తున్న 100 పడకల ఆస్పత్రిలో రోజుకు 300 మందికి ఓపీ సేవలు అందిస్తుంది. ఒక్కోసారి ఈ సంఖ్య ఎక్కువే ఉంటుంది. 1965లో 25 పడకలతో ఏర్పడగా 1966లో 42కి ఆ సంఖ్య పెరిగింది. 1998లో 100 పడకల స్థాయికి చేరగా మన్యంతోపాటు సరిహద్దున ఉన్న ఛత్తీస్‌గఢ్, ఒడిశా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి రోగులు నిత్యం ఇక్కడకు వచ్చి వైద్య సేవలు పొందుతుంటారు. ఇప్పటికే కాన్పుల విషయంలో అవార్డులు దక్కాయి. నెలకు 100 వరకు కాన్పులు జరగాల్సిన ఇక్కడ 350 నుంచి 400 కాన్పులు జరుగుతున్నాయి. పడకలకు మించి రోగులు చేరుతున్నప్పటికీ సేవల్లో ఇబ్బంది రాకుండా శ్రమిస్తున్నారు. కొన్ని లోపాలు ఉన్నప్పటికీ సూపరింటెండెంట్ డా.కోటిరెడ్డి, ఆర్ఎంవో డా.యుగంధర్ నేతృత్వంలో సత్ఫలితాల కోసం సిబ్బంది సమష్టిగా కృషి చేస్తున్నారు. ఇలాంటి ఆసుపత్రి సేవలను ప్రత్యేకంగా గుర్తించి అదనపు నిధులు మంజూరు చేసి అంతరాష్ట్ర ఆసుపత్రిగా తీర్చిదిద్దాల్సి ఉంది. చికిత్సల కోసం చేరిన వారందరికీ ఇక్కడి పథకాలను అందించగలిగితే కార్పొరేట్‌కు దీటైన సేవలను మరింత విస్తృతం చేసే వీలుంది. 2015లో రూ.18.14 కోట్లు మంజూరవ్వడంతో 100 మంచాలకు సరిపడా నిర్మాణాలు పూర్తయి ప్రారంభం కూడా జరిగింది. వీటిలో వైద్య నిపుణులను భర్తీ చేయకపోవడంతో సేవలందించలేకపోతోంది. ఇన్ని ప్రతికూల పరిస్థితుల్లో కూడా మెరుగైన సేవలు అందిస్తున్నందున మరోసారి కాయకల్ప ఇస్తారా? లేదా? అన్నది త్వరలో తేలనుంది.

మా ప్రయత్నం మేం చేస్తున్నాం..

డా.కోటిరెడ్డి, సూపరింటెండెంట్

బహుమతి కోసమే కాకుండా రోగుల ఆరోగ్యాన్ని కాపాడాలనే ఉద్దేశంతో ఆసుపత్రిని పరిశుభ్రంగా ఉంచడానికి ప్రయత్నిస్తున్నాం. వైద్యులు, సిబ్బంది తమ విధులను వంద శాతం నిర్వహించి ఆసుపత్రికి ఉన్న మంచి పేరును కాపాడే ప్రయత్నం చేస్తున్నారు. మరోసారి కాయకల్ప వస్తుందని ఆశిస్తున్నాం. దీనికి సంబంధించిన అన్ని నిబంధనలను పాటిస్తున్నాం. 3న ప్రత్యేక బృందం తనిఖీ చేసిన తర్వాత స్పష్టత వస్తుంది.

రానున్నది 'వెలుగుల' కాలం

(మొదటిపేజీ తరువాయి) బీటీపీఎస్‌కు రెండు కి.మీ. దూరంలోనే జీవనది గోదావరి ఉంది. ఈ అనుకూలత ప్లాంటుకు గొప్ప వరంగా భావించవచ్చు. ప్లాంటుకు అవసరమయ్యే నీటిని అతి తక్కువ దూరం నుంచి తీసుకునే వీలు ఉంది. ఈ ప్రాంతంలో దుమ్ముగూడెం ప్రాజెక్టు ఉండడంతో.. నిల్వ నీటికి కొదవ ఉండదు. పైపులైను ఖర్చు భారీగా తగ్గుతుంది. ఎప్పుడూ అందుబాటులో ఉండే నీటిని సద్వినియోగం చేసుకోవచ్చు.

రవాణా సౌలభ్యం

ముఖ్యంగా మణుగూరు-వరంగల్ రహదారి పక్కనే ఈ ప్లాంటు ఉంటడం కూడా అనుకూలతగా చెప్పవచ్చు. ఎలాంటి ఖర్చు లేకుండా లారీల ద్వారా బొగ్గు, ఇతర పరికరాలను రవాణా చేసుకునే అవకాశం ఉంది. మణుగూరు సింగరేణి బొగ్గగనుల నుంచి ప్లాంటుకు కూడా కేవలం 16.50 కి.మీ. దూరం వరకు రైల్వేలైన్ వేస్తే నిత్యం బొగ్గును రవాణా చేసుకునే అవకాశం ఉంది. ఒక పరిశ్రమకు జీవంగా మారే ఈ అంశాలన్నీ భద్రాద్రి ప్లాంటుకు విజయ సూచికలుగా అధికారులు అభివర్ణిస్తున్నారు.

విస్తరణ అనివార్యం..

మణుగూరు భద్రాద్రి విద్యుత్తు ప్లాంటు 270×4 మెగావాట్లుగా నిర్ణయించారు. ఈ ప్లాంటు ప్రారంభం అయితే మరింత విస్తరించే అవకాశాలు ఉన్నాయి. 2018 చివరి నాటికి 270 మెగావాట్ల విద్యుత్తును ఉత్పత్తి చేసే దిశగా అడుగులు వేస్తున్నారు. ఈ మేరకు అధికారులు చర్యలు చేపట్టారు. దశల వారీగా విద్యుత్తు ఉత్పత్తిని విస్తరించనున్నారు. పరిస్థితులు అనుకూలిస్తే ప్లాంటును పదేళ్లలో సుమారు 4 వేల మెగావాట్లకు కూడా విస్తరించే అవకాశాలు ఉన్నాయి. తెలంగాణలో ఒక అత్యాధునిక విద్యుత్తు సంస్థగా రూపాంతరం చెందేలా భవిష్యత్తులో మరిన్ని చర్యలు తీసుకోనున్నట్లు జెన్‌కో అధికారులు చెబుతున్నారు. ప్లాంటుకు అనుమతులు రాగానే పనులను వేగవంతం చేసినట్లు చెప్పారు. అతి తక్కువ కాల వ్యవధిలోనే వేగంగా పనులు పూర్తిచేయనున్నట్లు ఇప్పటికే వారు ప్రకటించారు.

లక్ష్యంలోగా విద్యుదుత్పత్తి ప్రారంభం: బాలరాజు, సీఈ

భద్రాద్రి విద్యుత్తు ప్లాంటు పనులు వేగంగా కొనసాగుతున్నాయి. ఈ ఏడాది చివరి నాటికల్లా ప్లాంటును ప్రారంభిస్తాం. విద్యుత్తు ఉత్పత్తి జరుగుతుంది. మణుగూరు సింగరేణి నుంచి భద్రాద్రి ప్లాంటుకు సంబంధించిన రైల్వేలైను ప్రతిపాదన పూర్తయింది. రైట్స్ ఇండియా సంస్థ ఆధ్వర్యంలో నిర్మాణం ఉంటుంది. ఈ మేరకు అంచనాలను పూర్తిచేసే పనిలో ఉన్నాం. భద్రాద్రి ప్లాంటుకు బొగ్గు, నీరు, ఇతర వనరులు అనుకూలంగా ఉండటం ప్రత్యేకతగా చెప్పవచ్చు.



కూలింగ్ టవర్ నిర్మాణం

ఇవీ.. విశేషాలు

- బీటీపీఎస్ ప్లాంటు పనులు 1,050 ఎకరాల్లో జరగనున్నాయి. 270×4 మెగావాట్ల సామర్థ్యంతో ఏర్పాటు చేస్తున్న సంస్థ ఇది.
- ప్రస్తుతం 1200 మంది తాత్కాలిక కార్మికులు ప్లాంటు పనుల్లో పాల్గొంటున్నారు.
- జనవరి నుంచి 5 వేల మంది ఒప్పంద కార్మికులు విధుల్లో పాల్గొంటారని అంచనా.
- ప్రస్తుతం ఈఎస్‌పీ బైలర్, కూలింగ్ టవర్, చిమ్ని పనులు కొనసాగుతున్నాయి.
- జనవరి నుంచి మూడు బైలర్స్ పనులు కొనసాగుతాయి.
- ప్లాంటు పూర్తయితే సుమారు 800 మంది రెగ్యులర్ కార్మికులు, అధికారులు విధుల్లో ఉంటారు.

కొత్తగూడేనికి రెండు కొత్త రైళ్లు?

(మొదటిపేజీ తరువాయి) అందుబాటులోకి తీసుకువచ్చే ప్రయత్నంలో రైల్వే శాఖ కసరత్తులు ప్రారంభించింది. ఇప్పటికే వాటికి సంబంధించిన ప్రతిపాదనలు పూర్తయిన నేపథ్యంలో ఫిబ్రవరిలో కేంద్ర బడ్జెట్ సమయానికి ప్రకటించే అవకాశం ఉందని సికింద్రాబాద్ డివిజన్ రైల్వే వర్గాలు పేర్కొంటున్నాయి. ఇవి అందుబాటులోకి వస్తే ప్రయాణికుల కష్టాలు చాలావరకు తీరినట్టే. సరకుల రవాణా విషయంలో ఒక పెద్ద ముందడుగు పడుతుంది.

భద్రాచలంరోడ్(కొత్తగూడెం) నుంచి నేరుగా ముంబయి వరకు ఒక రైలు, భద్రాచలంరోడ్ నుంచి పుణె వరకు మరో రైలు రాకపోకలు సాగించేలా రైల్వేశాఖ కృతనిశ్చయంతో ఉన్నట్లు తెలుస్తుంది. ఇప్పటికే ప్రతిపాదనలు సమర్పించిన నేపథ్యంలో రైళ్ల సమయాలను నిర్ణయించే విషయంలో రోడ్లతో ఉన్న అనుసంధాలను అధికారులు క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. ఈ పరిశీలన పూర్తయిన తర్వాత బడ్జెట్‌లో అధికారికంగా ప్రకటించే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది. ఇదే జరిగితే జిల్లా సమగ్ర అభివృద్ధిలో ముందడుగు పడినట్లేనని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

వేకువజామున నడిపించేలా..

జిల్లా నుంచి సికింద్రాబాద్ వరకు రాత్రి సమయంలో మణుగూరు ఎక్స్‌ప్రెస్, కాకతీయ ఫాస్ట్‌పాసింజర్ ఇప్పటికే అందుబాటులో ఉన్నాయి. కొత్త ప్రతిపాదనలో ఉన్న రైళ్లలో ఒకటి వేకువజామున సికింద్రాబాద్ వరకు అందుబాటులోకి తీసుకొచ్చే ప్రయత్నాలు సాగుతున్నాయి. ఇది విజయవంతమైతే వేకువజామున సికింద్రాబాద్ వరకు రైలు అందుబాటులోకి వస్తుంది. ఉదయం 10 గంటల లోగానే సికింద్రాబాద్ స్టేషన్ చేరుకునేలా ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. జిల్లా నుంచి వివిధ పనులపై రాజధానికి వెళ్లే ప్రయాణికులకు ఇది ఎంతో ఉపయుక్తంగా ఉంటుంది. మరొకటి మధ్యాహ్న సమయంలో అందుబాటులో తెచ్చే అవకాశాలున్నాయి. సమగ్ర సర్వే ఫలితాలను పరిగణలో తీసుకున్నప్పుడు జిల్లా నుంచి అధికసంఖ్యలో కుటుంబాలు, ఉద్యోగార్థులు ముంబయి, పుణెలతో ప్రత్యక్ష సంబంధాలు కలిగి ఉన్నట్లు కనిపిస్తుండడంతోపాటు జిల్లాలో భద్రాచలం పుణ్యక్షేత్రం, పేరొందిన భారీ పరిశ్రమలు, భౌగోళిక వాతావరణం దృష్ట్యా నూతన రైళ్ల ఏర్పాటు ఉన్నట్లు కనిపిస్తుంది. కొత్తవి అందుబాటులోకి వస్తే జిల్లాలో వర్తక, వాణిజ్యం, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు విస్తృతమవుతాయి.



రెండు రైళ్లు వచ్చే అవకాశం

మణికుమార్, భద్రాచలంరోడ్ స్టేషన్ ఏరియా అధికారి

జిల్లా నుంచి ఉన్న డిమాండ్ మేరకు ముంబయి, పుణెలకు రైళ్లు నడిపించే ఆలోచనలు ఉన్నాయి. ఇప్పటికే బోర్డుకు ప్రతిపాదనల సమర్పణకు కూడా పూర్తయింది. ఏ సమయంలో నడిపించాలనే విషయం పరిశీలనలో ఉంది. రహదారుల సౌకర్యం, దూరప్రాంతాల నుంచి చేరుకునే సమయాలను ఆధారంగా చేసుకొని రైళ్ల రాకపోకల నిర్ణయం ఉంటుంది.

కలిసొచ్చిన ముక్కోటి

గత ఏడాదితో పోల్చితే 'గూడెం' డిపో ఆదాయం మెరుగు

భద్రాచలం డిపోకు తగ్గిన ఆదాయం

కొత్తగూడెం పట్టణం, న్యూస్‌టుడే

ఎట్టకేలకు ముక్కోటి ఉత్సవాలు కొత్తగూడెం డిపోకు కాస్త కలిసొచ్చాయి. ఆదాయాన్ని 2016తో పోల్చి చూస్తే కొంత పెరిగింది. పట్టణానికి 35 కిలోమీటర్ల దూరంలో ఉన్న భద్రాచలం పుణ్యక్షేత్రానికి తరలి వెళ్లడానికి కొత్తగూడెం ప్రధాన కేంద్రంగా మారడంతో ఎక్కువ శాతం భక్తులు ఇక్కడి నుంచి వెళ్లాల్సి వచ్చింది. దాన్ని అనువుగా భావించిన ఆర్టీసీ అధికారులు భక్తుల కోసం ప్రత్యేకంగా బస్సులను ఏర్పాటు చేయడమే కాకుండా వాటిని సవ్యంగా సమయానుసారంగా కొనసాగించడంలో సఫలీకృతులయ్యారు. రీజినల్ మేనేజర్ శివకుమార్, ఖమ్మం, కొత్తగూడెం డివిజినల్ మేనేజర్లు జగన్, వి.శ్రీకృష్ణల సారథ్యంలో మొత్తానికి ఆదాయాన్ని పెంచుకోవడానికి చేసిన ప్రయత్నాలు ఊరటనిచ్చాయి. ముక్కోటి ఉత్సవాలకు ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన బస్సులను ప్రధానంగా కొత్తగూడెం రైళ్లకు అనుసంధానంగా నడిపించడంలో సిబ్బంది సైతం శ్రమించారు. నేరుగా రైల్వే స్టేషన్‌లో ప్రత్యేక సర్వీసులను ఏర్పాటుచేసి అక్కడినుంచే భక్తులను భద్రాద్రికి తరలించారు. ఈ క్రమంలో గత నెల 28న కొత్తగూడెం నుంచి 2338 కిలోమీటర్ల మేర బస్సులను నడిపించారు. దాంతో ఆదాయం రూ. 72,537తోపాటు ఓఆర్‌ను 73 శాతం సాధించారు. రెండో రోజు 29వ తేదీన 20 బస్సులను కేటాయించి 7759 కిలోమీటర్ల మేరకు సర్వీసులను కొనసాగించడం వల్ల రూ.2,57,801 ఆదాయం రావడమే కాకుండా 78 శాతం ఓఆర్ నమోదైంది. మొత్తంమీద రెండు రోజుల్లో 27 సర్వీసులను నడిపించి 10,098 కిలోమీటర్ల వరకు బస్సులను నడిపించి రూ. 3,30,338 ఆదాయంతోపాటు సగటున మొత్తంమీద 77శాతం ఓఆర్‌తో డిపోను నిలిపారు. 2016లో మొత్తం రెండు రోజులపాటు 22 సర్వీసులతో 8236 కిలోమీటర్ల వరకు బస్సులు నడిపించి రూ.2,65,588 ఆదాయాన్ని సాధించి 75 శాతం ఓఆర్‌తో డిపో నిలిచింది. 2017లో మాత్రం పక్కా ప్రణాళికతో రంగంలోకి దిగిన అధికారులు పూర్తిస్థాయిలో ప్రత్యేక సర్వీసులు ప్రయాణికులకు ఉపయోగపడే విధంగా చర్యలు చేపట్టారు. దాంతో 2016 కంటే 2017లో అదనంగా అయిదు బస్సులను పెంచుకుని 1862 కిలోమీటర్లు ఎక్కువగా బస్సులను కొనసాగించడం వల్ల రూ.64,750 ఆదాయాన్ని ఎక్కువగా సాధించారు.



కొత్తగూడెం బస్టాండ్

భద్రాచలం డిపోకు తగ్గిన ఆదాయం..

2017 ముక్కోటి ఉత్సవాల్లో భద్రాచలం డిపోకు ఆదాయం కొంత వరకు తగ్గుముఖం పట్టింది. ప్రధానంగా భద్రాచలం వచ్చిన భక్తులు పర్ణశాలను దర్శించుకునే సంస్కృతి ఉంది. ఆ దిశగా భద్రాచలం డిపో అధికారులు కార్యాచరణ రూపొందించారు. అధిక సంఖ్యలో హాజరయ్యే భక్తులు భద్రాద్రి రాముడి దర్శనంతో పాటు పర్ణశాలకు వెళ్లేందుకు బస్సులను ఏర్పాటు చేసినప్పటికీ ఆశించినమేర భక్తుల నుంచి స్పందన లేకుండాపోయింది. దాంతో ఆదాయం తగ్గుముఖం పట్టిందని అధికారులు చెబుతున్నారు. భారీ మొత్తంలో కాకపోయినా వేల రూపాయల్లో ముక్కోటి ఆదాయం తగ్గింది. మొదటి రోజు భద్రాచలం డిపో నుంచి మూడు 03 బస్సులు 948 కిలోమీటర్లు నడిపించగా రూ.22,856 ఆదాయంతో పాటు 61 శాతం ఓఆర్ సాధించారు. రెండో రోజు 9 బస్సులను 3738 కిలోమీటర్ల మేరకు నడిపించి రూ.1,93,639 ఆదాయంతో 130 ఓఆర్ సాధించింది. మొత్తంమీద 12 ప్రత్యేక బస్సులను 4686 కిలోమీటర్ల మేరకు తిప్పడంద్వారా రూ.2,16,495 ఆదాయాన్ని సాధించింది. అయితే 2016లో అధికంగా బస్సులను కేటాయించారు. మొత్తం రెండు రోజుల్లో 20 బస్సులను 7668 కిలోమీటర్ల మేరకు బస్సులను నడిపించి రూ.2,22,525 ఆదాయాన్ని ఆ డిపో గడించింది. 2017లో భక్తుల తాకిడి పర్ణశాలకు తగ్గుముఖం పట్టడంతో ఆదాయంలోనూ వ్యత్యాసం చోటుచేసుకుంది. తక్కువ బస్సులతో అంతే స్థాయిలో తక్కువ కిలోమీటర్ల మేరకు బస్సులు నడపడం వల్ల ఆదాయంలో పెద్ద వ్యత్యాసం లేదనే డివిజనల్ మేనేజర్ వి.శ్రీకృష్ణ 'న్యూస్‌టుడే'కు తెలిపారు.



జైలులో కేక్ కట్ చేసి వేడుకలను నిర్వహిస్తున్న దృశ్యం

జిల్లా కారాగారంలో కొత్త వేడుకలు

ఖమ్మం అర్బన్, న్యూస్‌టుడే: ఖమ్మం నగరం దానవాయిగూడెంలో జిల్లా కేంద్ర కారాగారంలో సోమవారం నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జైలు సూపరింటెండెంట్ పి.అశోక్‌రెడ్డి కేక్‌ను కత్తిరించి మాట్లాడారు. నూతన సంవత్సరం ఖైదీల జీవితాలలో కొత్త వెలుగులు ప్రసరించాలని కోరుకుంటున్నానన్నారు. సత్ప్రవర్తనతో ఖైదీలు అందరి మన్ననలు పొందాలని సూచించారు. కార్యక్రమంలో జైలు సిబ్బంది, ఖైదీలు పాల్గొన్నారు.

విద్యుత్ ఎస్ఈకి ఉద్యోగుల శుభాకాంక్షలు

ఖమ్మం అర్బన్, న్యూస్‌టుడే: ఎన్పీడీసీఎల్ ఎస్ఈ కె. రమేష్‌కు సోమవారం ఉద్యోగులు శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 24గంటల వ్యవసాయ విద్యుత్తు ప్రారంభించడంపట్ల వారు హర్షం వ్యక్తం చేస్తూ ఎస్ఈకి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో డీఈలు రామారావు, రవి, కృష్ణ, శ్రీనివాస్, ఏడీఈ బాలాజీ, ఉద్యోగ సంఘాల నాయకులు తక్కెళ్లపల్లి శేషగిరిరావు, నాయకులు జీవీఎస్ఎస్ శ్రీనివాస్, ఎస్.వెంకటేశ్వరరావు, సీతారామయ్య, సురేష్, లక్ష్మీనరసింహారావు, ఎం. సత్యనారాయణరెడ్డి, వి.సీతారామ్‌గోపాల్, కె.రవికుమార్, నరసింహారావు, యుగంధర్, బీవీఎస్ మూర్తి, వెంకటనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి రాష్ట్ర స్థాయి బాస్కెట్ పోటీలు

ఖమ్మం, క్రీడలు, న్యూస్‌టుడే: రాష్ట్రస్థాయి సీనియర్ బాస్కెట్ బాల్ పోటీలు మంగళవారం నుంచి నాలుగు రోజుల పాటు ఖమ్మం పెవిలియన్ మైదానంలో జరగనున్నాయి. పది జిల్లాల నుంచి 20 జట్లు ఈ పోటీల్లో పాల్గొంటున్నాయి. పురుషులకు, మహిళలకు వేర్వేరు విభాగాలలో వీటిని నిర్వహించనున్నారు. రాష్ట్ర బాస్కెట్ సంఘం నిర్వాహక బృందం, అధికారులు ఇప్పటికే ఖమ్మం చేరుకున్నారు. పోటీల కోసం పెవిలియన్ మైదానంలో ఉన్న కోర్టును ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. పోటీలు ఉదయం నుంచి కొనసాగుతాయని నిర్వాహకులు తెలిపారు.

'పాలస్తీనా ముస్లింలపై అమెరికా అరాచకాలు'

ఖమ్మం గాంధీచౌక్, న్యూస్‌టుడే: పాలస్తీనాలోని ముస్లింలపై అమెరికా అరాచకాలు చేస్తూ దాడులకు పాల్పడుతోందని ప్రముఖ ముస్లిం రాష్ట్ర ధార్మిక పండితులు మౌలానా ఉమేజ్ అహ్మద్ నద్వి ఆరోపించారు. నగరంలోని చెరువుబజారు మదర్సా ఇమ్దాదుల్ ఉలూంలో సోమవారం జరిగిన బహిరంగ సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఉత్తరప్రదేశ్‌కు చెందిన ధార్మిక పండితులు అబ్దుల్ బాతిన్ ఫైజి ప్రసంగించిన నాతియా కలాం అందరినీ ఆకట్టుకుంది. ప్రవక్త ప్రవచనాలను కూడా ఆయన ఆలపించారు. ముఫ్తి జలాలుద్దీన్ అధ్యక్షతన జరిగిన ఈసభలో ఉభయ జిల్లాలకు చెందిన ఉలేమాలు, ముస్లింలు పాల్గొన్నారు.



సభనుద్దేశించి మాట్లాడుతున్న మౌలానా ఉమేజ్ అహ్మద్ నద్వి

నేడు ప్రైవేటు ఆస్పత్రుల్లో సాధారణ వైద్య సేవలు బంద్

ఖమ్మం వైద్యవిభాగం, న్యూస్‌టుడే: నేషనల్ మెడికల్ కమిషన్ బిల్లును నిరసిస్తూ మంగళవారం 'బ్లాక్ డే'ను పాటిస్తున్నట్లు ఇండియన్ మెడికల్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డా.బి.శ్రీనివాసరావు, డా. సంధ్యారాణి, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు డా.శ్రీకళ, డా.రెహనాబేగం తెలిపారు. తమ జాతీయ కార్యవర్గం పిలుపు మేరకు దేశవ్యాప్తంగా జరిగే కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని అన్ని ప్రైవేటు ఆసుపత్రులలో ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు సాధారణ వైద్యసేవలను నిలిపివేస్తున్నట్లు వారు తెలిపారు. ఎమర్జెన్సీ, క్రిటికల్ కేసులకు మాత్రమే ఆ సమయంలో వైద్య సేవలు కొనసాగుతాయని సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

విద్యార్థుల ఆరోగ్యమే దేశ సౌభాగ్యం: మంత్రి తుమ్మల

ఖమ్మం గ్రామీణం, న్యూస్‌టుడే: 'విద్యార్థుల ఆరోగ్యమే దేశ సౌభాగ్యం. అందుకే ముఖ్యమంత్రి కేసీఆర్ వీరి ఆరోగ్య పరిరక్షణ, వారి సమగ్రాభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలు చేపడుతున్నారని' ర.భ.శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ప్రభుత్వం కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల విద్యార్థినులకు 15రకాల వస్తువులతో కూడిన ఆరోగ్య, పరిశుభ్రత కిట్‌లు సోమవారం పంపిణీ చేశారు. ఖమ్మం గ్రామీణ మండలం పెద్దతండాలోని కేజీబీవీ పాఠశాలలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడారు. ప్రభుత్వం ప్రత్యేకంగా గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేసి విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తుందన్నారు. వారికి కల్పిస్తున్న సౌకర్యాలు అన్నింటికి కలిపి ఏడాదికి ఒక్కో విద్యార్థిపై ప్రభుత్వం రూ. 1.25లక్షలు ఖర్చు చేస్తుందన్నారు. విద్యార్థులకు ప్రతి రోజూ పెట్టే మెనూను తు.చ.తప్పకుండా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. పదో తరగతిలో వెనకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలనుకోవడం చాలా మంచిదే ముందుగా ఆయా పాఠశాలలో విద్యార్థులు కొన్ని విషయాలలోనే ఎందుకు వెనుకబడి ఉన్నారు, ఉపాధ్యాయులు సక్రమంగా భోదిస్తున్నారో లేదో పరీక్షించాలన్నారు. ముందుగా ఉపాధ్యాయులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వండి, అవసరమైతే విశ్రాంత ఉపాధ్యాయుల సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కేంద్రాన్ని ఒప్పించి ప్రస్తుతం మండలానికో కేజీబీవీ పాఠశాలను ఏర్పాటు చేశామని గుర్తు చేశారు.



మాట్లాడుతున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

వెనకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు: కలెక్టర్ లోకేశ్‌కుమార్

పదో తరగతి చదువుతున్న విద్యార్థులను పరీక్షలకు పూర్తి స్థాయిలో సన్నద్ధం చేసేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నామనీ, వారికి ప్రతీ రోజు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నామని కలెక్టర్ లోకేశ్‌కుమార్ పేర్కొన్నారు. కొన్ని పాఠశాలలల్లో విద్యార్థులు ముఖ్యంగా గణితం, ఆంగ్లం, తెలుగు సబ్జెక్టులలో వెనకబడి ఉన్నట్లు గుర్తించామనీ, ఇలాంటి విద్యార్థులందరిని సమీప గురుకుల పాఠశాలలు, వసతి గృహాలు, బాలికలు అయితే కేజీబీవీ పాఠశాలలో ఉంచి వారికి ఆయా పాఠశాలలోని ఉపాధ్యాయుల చేత ప్రత్యేక తరగతులు నిర్వహిస్తామన్నారు. వెనకబడిన విద్యార్థులు పరీక్షలు పూర్తయ్యే వరకు ఉపాధ్యాయుల ఆధీనంలో ఉంటే మంచి ఫలితాలు వచ్చే అవకాశం ఉంటుందన్నారు. గతంలో కంటే ఈ ఏడాది పదో తరగతిలో మెరుగైన ఫలితాలు తీసుకురావాలని కృషి చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. కేజీబీవీ విద్యార్థులు గతంలో కాస్మోటిక్, ఇతర వస్తువుల కోసం తీవ్ర ఇబ్బందులు పడేవారని గుర్తు చేశారు. ప్రస్తుతం ప్రభుత్వం అందజేస్తున్న ఆరోగ్య, పరిశుభ్రతా కిట్‌లతో విద్యార్థినులకు అవసరమైన వస్తువులన్నీ విడివిడిగా సేకరించుకునే ఇబ్బందులు తప్పాయన్నారు. అనంతరం స్ఫూర్తి పుస్తకాన్ని మంత్రి, కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ అధ్యక్షురాలు కవిత, డీసీసీబీ ఛైర్మన్ మువ్వా విజయబాబు, ఎస్సీ కార్పొరేషన్ ఛైర్మన్ పిడమర్తి రవి, విత్తనాభివృద్ధి సంస్థ ఛైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, డీఈవో వాసంతి, ఆత్మ ఛైర్మన్ మద్ది మల్లారెడ్డి, కార్పొరేటర్ ధరావత్ రామ్మూర్తినాయక్, పీఏసీఎస్ ఛైర్మన్ మంకెన నాగేశ్వరరావు, ఎంపీపీ మేళ్లచెర్వు లలిత, సర్పంచి చెరుకుపల్లి లక్ష్మి, ఎంపీటీసీ సభ్యురాలు ఉమారాణి, తెరాస మండలాధ్యక్షుడు బెల్లం వేణు పాల్గొన్నారు.

సత్తుపల్లి

తల్లాడ మీసేవకు ఉత్తమ పురస్కారం

తల్లాడ, న్యూస్‌టుడే: 100కె అవార్డుల పంపిణీలో భాగంగా మీసేవ నిర్వహకులకు ఇచ్చిన అవార్డుల్లో తల్లాడ మీసేవకు ఉత్తమ పురస్కారం దక్కింది. తల్లాడ మీసేవ నిర్వహకుడు ఎండీ బహుదూర్‌కు అవార్డు దక్కింది. హైదరాబాద్ జెఎన్‌టీయూ ఆవరణంలో నిర్వహించిన కార్యక్రమంలో మీసేవ ఇఎస్‌డీ జి.వెంకటేశ్వర్లు, ఈగవర్నన్స్ రాష్ట్రవైస్‌ఛైర్మన్ రాజ్‌కిశోర్ చేతుల మీదుగా ఈ పురస్కారాన్ని ఆయన అందుకున్నారు.

50 శాతం రాయితీపై ముడి జింకు పంపిణీ

పెనుబల్లి, న్యూస్‌టుడే: ప్రభుత్వం 50 శాతం రాయితీపై మండలంలోని రైతులకు ముడి జింకు సరఫరా చేస్తుందని మండల వ్యవసాయాధికారిణి వాణిశ్రీ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల వ్యవసాయశాఖ కార్యాలయంలో ముడి జింకు పంపిణీకి సిద్ధంగా ఉందని తెలిపారు. జింకు కావాల్సిన రైతులు పట్టాదారు పాస్ పుస్తకం కానీ మీ సేవా పహాణీ, ఆధార్‌కార్డు తీసుకొని రావాలని కోరారు.

వాసవిక్లబ్ నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారం



ప్రమాణ స్వీకారం చేసిన వాసవీక్లబ్ నూతన కార్యవర్గం

సత్తుపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: సత్తుపల్లి గ్రేటర్ వాసవీ క్లబ్ 2018 నూతన కార్యవర్గం సోమవారం ప్రమాణస్వీకారం చేసింది. అధ్యక్షుడిగా సోమిశెట్టి శ్రీధర్, కార్యదర్శిగా పోకూరి కృష్ణప్రసాద్, కోశాధికారిగా మల్లూరు మోహన్ ప్రమాణ స్వీకారం చేశారు. వీరిని నగర పంచాయతీ వైస్ ఛైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, క్లబ్ బాధ్యులు కొత్తూరు రాజేశ్వరరావు, శ్రీనివాసరావు, కొత్తూరు కోటేశ్వరరావు, లక్ష్మీనారాయణ, గుప్తా, వరప్రసాద్, యుగంధర్‌లు అభినందించారు.

మహిళా ఉపాధ్యాయుల దినోత్సవాన్ని ప్రకటించాలి



సమావేశంలో మాట్లాడుతున్న వ్యకాస జిల్లా సహాయ కార్యదర్శి జాజిరి శ్రీనివాసరావు

గంగారం (సత్తుపల్లి గ్రామీణం), న్యూస్‌టుడే: సావిత్రి బాయి పూలే జయంతి సందర్భంగా జనవరి 3న ప్రభుత్వం మహిళా ఉపాధ్యాయుల దినోత్సవాన్ని ప్రకటించాలని వ్యకాస జిల్లా సహాయ కార్యదర్శి జాజిరి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. సోమవారం మండల పరిధిలోని గంగారంలో అన్నపూర్ణ డ్వాక్రా బృంద సభ్యుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ బృందం రుణాల చెల్లింపులో గ్రామంలోనే ఆదర్శంగా నిలిచిందన్నారు. అనంతరం నూతన సంవత్సర కేక్‌ను కత్తిరించి పంపిణీ చేశారు. ఈ సమావేశంలో జక్కంపూడి సరోజిని, దుర్గా, ఆదిలక్ష్మి, సీతామహాలక్ష్మి, సత్యకుమారి, సంధ్యారాణి, యాలాద్రి పాల్గొన్నారు.

కోడి పందాల స్థావరాలపై పోలీసుల దాడులు

సత్తుపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: కోడి పందాల స్థావరాలపై దాడులు నిర్వహించి ఎనిమిది మందిని అరెస్టు చేసినట్లు సత్తుపల్లి సీఐ ఎం.వెంకటనర్సయ్య స్థానిక ఠాణాలో సోమవారం విలేకర్లకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని బుగ్గపాడులో కోడి పందాలు నిర్వహిస్తున్నారనే సమాచారంతో దాడులు నిర్వహించామన్నారు. రుద్రాక్షపల్లి, గుడిమెట్లగూడెంకు చెందిన ఎనిమిది మందిని అరెస్టుచేసి కేసు నమోదు చేసి, వారి వద్ద నుండి ఆరు కోడి పుంజులు, మూడు ద్విచక్రవాహనాలు, రూ.520లు, నాలుగు చరవాణిలు, ఒక సైకిల్ స్వాధీనం చేసుకున్నామన్నారు. కోడి పందాలకు, జూదాలకు పాల్పడితే సహించేది లేదని హెచ్చరించారు. సమావేశంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

రిక్షాను ఢీ కొట్టిన కారు : ఇద్దరికి గాయలు

కిష్టారం (సత్తుపల్లి గ్రామీణం), న్యూస్‌టుడే: ఓ కారు రిక్షాను ఢీ కొట్టడంతో ఇద్దరికి గాయాలైన ఘటన సోమవారం రాత్రి మండల పరిధిలోని కిష్టారంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... మండల పరిధిలోని కిష్టారానికి చెందిన పానెం వెంకటేశ్వరరావు తన రిక్షాతో సెంటర్‌కు వెళ్తుండగా ఓ గుర్తుతెలియని వ్యక్తి వెంకటేశ్వరరావు రిక్షాపై ఎక్కాడు. అశ్వారావుపేట నుంచి ఖమ్మం వైపు వెళ్తున్న కారు వెనుక నుంచి రిక్షాను ఢీ కొట్టింది. దీంతో వెంకటేశ్వరరావుకు, తన రిక్షాపై ఉన్న మరో వ్యక్తికి గాయాలు కాగా సత్తుపల్లి సామాజిక ఆరోగ్య కేంద్రానికి 108 వాహనం ద్వారా తరలించి చికిత్స అందిస్తున్నారు.

వరి సాగుకే అన్నదాత మొగ్గు

ఆరుతడి పంటలపై విముఖత

పెనుబల్లి, న్యూస్‌టుడే:

వ్యవసాయ, ఎన్ఎస్పీ అధికారులు సాగునీటి కొరత దృష్ట్యా వరికి బదులుగా ఆరుతడి పంటలు సాగు చేయాలని ఎంతగా మొత్తుకుంటున్నా రైతులు ఎక్కువగా వరి సాగుపైనే ఆసక్తి చూపుతున్నారు. వ్యవసాయ బావుల ఆధారంగా వరినార్లు పోసుకున్న అన్నదాతలు ప్రస్తుతం నాట్లు వేసే పనుల్లో నిమగ్నమయ్యారు. మరికొంత మంది ఎన్ఎస్పీ కాలువల ద్వారా నీరు వస్తుండటంతో వరి నాట్లకు సిద్ధమవుతున్నారు. ఆరుతడి పంటలకు ప్రకృతి సహకరించకపోవడం, కూలీల సమస్య, దిగుబడులపై నమ్మకం లేకపోవడం తదితర కారణాలతో 90 శాతానికి పైగా రైతులు వరిసాగుకే మొగ్గు చూపుతున్నారు. ఖరీఫ్‌లో వరి, పత్తి పంటల సాగు చేస్తే వర్షాభావ పరిస్థితులు, దోమపోటు, గులాబీ రంగు పురుగు తదితర కారణాల వల్ల పెట్టుబడి కూడా చేతికందక నియోజకవర్గంలోని అన్నదాతలు తీవ్ర నిరాశలో ఉన్నారు. దీంతో ప్రస్తుతం రబీ సాగుపై వారు ఆశలు పెంచుకుంటున్నారు.

నియోజకవర్గంలో 70వేల ఎకరాల సాగు

సత్తుపల్లి మినహా తల్లాడ, కల్లూరు, పెనుబల్లి, వేంసూరు మండలాలలకు సాగర్ జలాలపైనే రైతులు వరి సాగు చేస్తారు. కల్లూరు, పెనుబల్లి, తల్లాడ, వేంసూరు మండలాల్లో దాదాపు 70వేల ఎకరాలలో సాగర్ జలాలు ద్వారా రబీలో వరిసాగు చేస్తారు. పెనుబల్లి మండలంలో లింగగూడెం, యడ్లబంజర్, రామచంద్రారావు బంజర్, భవన్నపాలెం, గౌరారం, లంకపల్లి, ఏరుగట్ల, మండాలపాడు పంచాయతీలలోని రైతులకు సాగర్ జలాలు అందవు. దీంతో వాగులు, వ్యవసాయ బోర్లపైనే వరి సాగు చేస్తారు. మిగతా 13 పంచాయతీల మీదుగా సాగర్ జలాలు ప్రవహిస్తుండటంతో ఈ ప్రాంతంలో రెండు పంటలు సాగవుతాయి. మండలంలో దాదాపు 2వేల వ్యవసాయ బోర్లు ఉన్నాయి. అలాగే సత్తుపల్లి మండలంలో 2500, వేంసూరు మండలంలో 4వేలు వ్యవసాయ బోర్లు ఉండటంతో జనవరి నుంచి ప్రభుత్వం 24 గంటలు వ్యవసాయానికి విద్యుత్తు సరఫరా ఇస్తామని ప్రభుత్వం ప్రకటించింది. దీంతో ఈ సారి బోర్ల కిందా పూర్తి స్థాయిలో రైతులు వరి సాగు చేస్తున్నారు.

వారబందీతో ఇబ్బంది..

రబీ సీజనుకు ఎలాంటి ఇబ్బంది లేకుండా నీటి సరఫరా ఉంటుందని ప్రజాప్రతినిధులు పదేపదే చెప్పడంతో రైతులు వరిసాగుకు సిద్ధమయ్యారు. అయితే సాగర్ జలాలను వారబందీ విధానంలో నీటిని విడుదల చేస్తామని, ఆరుతడి పంటలే సాగు మాత్రమే చేపట్టాలని అధికారులు చెబుతుండటం సమస్యగా మారింది. వరుసగా నీరు విడుదల చేస్తే చివరి ఆయకట్టుకు సైతం నీరు అందుతుంది. కాలువల శిథిలావస్థకు చేరుకోవడం, మొదటి భాగంలో ఉన్న రైతులు ఇష్టారీతిన నీటిని వృథా చేయడం, తూములకు బదులు కాలువలకు గండ్లు కొట్టి నీటిని మళ్లించడం తదితర కారణాలు నీటి విడుదల వారబందీ పద్ధతిన చేపట్టనుండటంతో చివరి ఆయకట్టుకు సాగునీరుందడం కష్టంగా మారనుంది.



కుప్పెనకుంట్ల శివారులో నాటుకు సిద్ధంగా ఉన్న వరినారు

రబీలో రాయితీ విత్తనాలు జాడలేదు..

ప్రభుత్వం ప్రతి ఏటా 33 శాతం రాయితీపై వరి విత్తనాలు రైతులకు రబీలో సరఫరా చేస్తోంది. ఈసారి ప్రభుత్వం నుంచి వరి విత్తనాలు సరఫరా కాలేదు. రైతులు ప్రైవేటు వ్యాపారుల మీదే ఆధారపడ్డారు. దీంతో రైతులకు వరి విత్తనాల దగ్గర నుంచి పెట్టుబడి పెరుగుతోంది. నియోజకవర్గంలో దాదాపు వెయ్యి ఎకరాలలో మొక్కజొన్న సాగు చేస్తున్నారు. అలాగే నువ్వులు, జొన్న సాగు నామమాత్రంగా ఉంది. వేంసూరు మండలంలోనే మొక్కజొన్న ఎక్కువగా సాగవుతోంది. మొక్కజొన్న విత్తనాలకు కేజీకి రూ.5 రాయితీ ఉంది. అయితే రైతులు ప్రభుత్వం నుంచి సరఫరా చేసే విత్తనాల నాణ్యతపై అనుమానంతో రైతులు వాటిని తీసుకోకపోవటంతో నియోజకవర్గంలోని మండలాలకు రాయితీ విత్తనాల పంపిణీ నిలిచిపోయింది.



కల్లూరు మండలంలో నాటు వేయడానికి సిద్ధం చేస్తున్న నారు



పెనుబల్లి మండలంలో కుప్పెనకుంట్లలో వేసిన వరినాట్లు

ఆరుతడి పంటలు సాగు చేయాలని సూచించాం

- నరసింహారావు, ఏడీఏ, సత్తుపల్లి



ఈ రబీలో ప్రభుత్వం నుంచి 33 శాతం సరఫరా అయ్యే వరి విత్తనాలు రాలేదు. వ్యవసాయ పరిశోధనా స్థానం నుంచి 50 శాతం రాయితీపై ఆర్ఎంఆర్ 14058 వరి విత్తనాలను రైతులకు పంపిణీ చేయటానికి 57 మెట్రిక్ టన్నులు విత్తనాలు సిద్ధం చేస్తున్నాం. వరికి బదులుగా ఆరుతడి పంటలు వేసుకోవడమే ఉత్తమం. ఎండలు ముదిరినప్పుడు రైతులు సాగు నీటి కోసం ఇబ్బందులు పడతారు. ఆ ఇబ్బందులు ఎదుర్కోవాలంటే ఆరుతడి పంటలు మేలు.

కాంగ్రెస్‌కు పూర్వ వైభవం : సంభాని



వేంసూరులో మాట్లాడుతున్న సంభాని చంద్రశేఖర్

వేంసూరు, న్యూస్‌టుడే: కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభవం వస్తుందని మాజీమంత్రి సంభాని చంద్రశేఖర్ అన్నారు. వేంసూరులో కాంగ్రెస్ కార్యాలయాన్ని ఆయన సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వేంసూరు కాంగ్రెస్ పార్టీకి కంచుకోట అన్నారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ క్యాడర్ వైసీపీ వైపు మళ్లడంతో ఓటమిని చవిచూశామన్నారు. కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే నాయకులన్నారు. పార్టీని బూత్ స్థాయి నుంచి పటిష్ఠపరిచేందుకు ప్రతి కార్యకర్త పనిచేయాలన్నారు. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఉడతనేని అప్పారావు మాట్లాడుతూ పూర్వం నుంచి వేంసూరు మండలం అంటే కాంగ్రెస్ పార్టీయేనన్నట్లు ఉండేదని మళ్లీ ఆరోజులు రాబోతున్నాయన్నారు. తెరాస దొరల పెత్తనానికి చరమగీతం పాడాలని కాంగ్రెస్ నాయకుడు మాజీ సర్పంచి పరెడ్ల సత్యనారాయణరెడ్డి పిలుపునిచ్చారు.

❑ కల్లూరుగూడెం గ్రామం నుంచి తెరాస పార్టీకి చెందిన 10 కుటుంబాలవారు ఆపార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. జయలక్ష్మీపురం గ్రామం నుంచి 32 మంది తెరాస కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నాగులమీరా, మాజీ అధ్యక్షుడు తుమ్మూరు వెంకటరెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు సురేశ్, రావుల పుల్లారావు, తాతారెడ్డి, వాసుదేవరావు, మోటపోతుల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

స్థానిక మేజరు పంచాయతీ పరిధిలోని గన్యా తండా గ్రామానికి చెందిన భానోత్ రాజేశ్వరి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్ సోమవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. రాజేశ్వరి చిత్రపటం వద్ద ఆయన నివాళులు అర్పించి, మృతురాలి తండ్రి రాజును ఓదార్చారు.

పీఆర్‌టీయూ దైనందిని, కాలమానిని ఆవిష్కరణ

కల్లూరు, న్యూస్‌టుడే: పీఆర్‌టీయూ సంఘం దైనందిని, కాలమానిని సోమవారం సంఘ జిల్లా అధ్యక్షులు చలపతి, కార్యదర్శి పి.రంగారావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఈ సంవత్సరం జరిగే 10 పరీక్షల్లో విద్యార్థులు మంచి ఫలితాలతో ఉత్తీర్ణత సాధించాలని ఆశించారు. అనంతరం జాబిశెట్టి వైద్యశాల యాజమాన్యం డాక్టర్ గౌతమ్, శ్రీనులు ఉపాధ్యాయులకు బ్యాగులు అందజేశారు. సంఘ జిల్లా మాజీ అధ్యక్షులు ఎన్.కృష్ణమోహన్, బోబోలు శ్రీనివాసరావు, మద్దినేని రాధాకృష్ణ, పాకాల రమేశ్, వరకా రామారావు తదితరులు పాల్గొన్నారు.



కాలమానిని, దైనందినిని ఆవిష్కరిస్తున్న జిల్లా పీఆర్‌టీయూ నాయకులు


సత్తుపల్లి

వృద్ధులు, వితంతువులకు దుస్తులు పంపిణీ

కల్లూరు, న్యూస్‌టుడే: నూతన సంవత్సరం సందర్భంగా కాటేపల్లి నర్సింహారావు మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో సోమవారం స్థానిక మేజరు పంచాయతీ పరిధిలోని శాంతినగర్ క్రీస్తు సంఘం చర్చిలోని 25 మంది వృద్ధులు, వితంతువులకు దుస్తుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ట్రస్టు నిర్వాహకులు కాటేపల్లి రజనీకాంత్, ప్రసన్నలక్ష్మి, సంఘకాపరి సంజీవరావు పాల్గొన్నారు.


కేక్ కత్తిరిస్తున్న అటవీశాఖ రేంజర్ వెంకటేశ్వర్లు


సీఐటీయూ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు


చింతగూడెంలో వృద్ధులకు, అనాథలకు దుప్పట్ల పంపిణీ

నవ వసంత వేళ.. ఆనంద డోల

సత్తుపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: సత్తుపల్లి మండలం, పట్టణంలో నూతన సంవత్సర వేడుకలు అంబరాన్నంటాయి. ఈ సందర్భంగా ప్రజలు సోమవారం పరస్పరం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకుని వేడుకలు చేసుకున్నారు. ఆదివారం రాత్రి స్థానిక రింగ్ సెంటర్ వద్దకు యువకులు పెద్ద సంఖ్యలో చేరుకుని కేరింతలు కొట్టారు. కల్లూరు ఏసీపీ బల్లా రాజేశ్ నూతన సంవత్సర కేక్‌ను కత్తిరించి సీఐ వెంకటనర్సయ్య, సీఐగా పదోన్నతి పొందిన వసంతకుమార్‌కు పంపిణీ చేశారు.

✷ స్థానిక అటవీశాఖ రేంజ్ కార్యాలయంలో కేకును రేంజర్ వెంకటేశ్వర్లు కత్తిరించి పంపిణీ చేశారు. కార్యక్రమంలో డీఆర్‌వోలు, ఎఫ్‌బీవోలు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

✷ నగర పంచాయతీ ఛైర్‌పర్సన్ దొడ్డాకుల స్వాతి ఆధ్వర్యంలో జలగంనగర్‌లో నూతన సంవత్సర కేక్ కత్తిరించి వేడుకలు నిర్వహించారు. తెరాస నాయకులు దొడ్డాకుల గోపాలరావు, గఫార్, పురుషోత్తం పాల్గొన్నారు.

✷ గంగారం 15వ ప్రత్యేక పోలీసు బెటాలియన్‌లో సహాయ దళాధిపతి అనీల్‌కుమార్‌నాయక్ కేకును కత్తిరించి సిబ్బందికి, ఇతర అధికారులకు అందజేసి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కొత్త సంవత్సరంలో నూతన ఉత్తేజంతో క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సహాయ దళాధిపతి వి. నరసింహస్వామి, ఆర్‌ఐలు, సి.హెచ్ పాపారావు, ఎస్. వెంకటేశ్వర్లు, రవీందర్, ఆర్ఎస్ఐలు పాల్గొన్నారు.

✷ రేజర్ల క్రీస్తుసంఘం చర్చిలో నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా ఆదివారం రాత్రి దిశ జిల్లా కమిటీ సభ్యుడు డాక్టర్ మట్టా దయానంద్‌విజయకుమార్ క్రైస్తవులకు దుస్తులు పంపిణీ చేసి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ కాపరి సీహెచ్ ప్రభాకరరావు పాల్గొన్నారు. బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు నారాయణవరపు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మండల పరిధిలోని పలు చర్చిల్లో మిఠాయిలు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు.

వేంసూరు, న్యూస్‌టుడే: నూతన సంవత్సరం సందర్భంగా పలు సంఘాలు, కార్మిక వర్గాలు వేడుకలు నిర్వహించాయి. టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో స్థానిక ప్రాథమిక పాఠశాలలో నూతన సంవత్సర కేకును మండల విద్యాశాఖాధికారి వెంకటేశ్వరరావు కట్‌చేశారు. టీఎస్‌యూటీఎఫ్ కాలమానిని, ప్యాకెట్ డైరీలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

✷ సీఐటీయూ అనుబంధ సంఘం భవననిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలను నిర్వహించారు. వేంసూరు సెంటరులో కేకును కట్ చేశారు. సంఘాల నాయకులు మల్లూరు చంద్రశేఖర్, గౌసుద్దీన్ అబ్దుల్ రెహమాన్, సలీమ్, కె. శ్రీను, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు

కల్లూరు, న్యూస్‌టుడే: నూతన సంవత్సరం సందర్భంగా మండలంలోని 184 చర్చిల్లో క్రైస్తవులు సోమవారం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఆదివారం అర్ధరాత్రి నుంచి సోమవారం తెల్లవారుజాము వరకు ప్రత్యేక ప్రార్థనలు చేయడంతోపాటు శుభాకాంక్షలు తెలిపారు. కల్లూరులోని చర్చిలను స్థానిక సర్పంచి భరోత్‌సుజాత, తెరాస నాయకులు కీసర వెంకటేశ్వరరెడ్డి సందర్శించి సంఘ కాపరులకు, క్రైస్తవులకు శుభాకాంక్షలు తెలిపారు.


కల్లూరులో క్రైస్తవులకు శుభాకాంక్షలు తెలుపుతున్న సర్పంచి భరోత్ సుజాత

ఆదివాసీ యూత్ ఆధ్వర్యంలో...

లింగగూడెం(పెనుబల్లి), న్యూస్‌టుడే: ఆదివాసీ యూత్ సొసైటీ ఆధ్వర్యంలో మండలంలోని లింగగూడెంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కేక్‌ను సర్పంచి పద్దం బుల్లెమ్మ కట్ చేశారు. ఈ సందర్భంగా సర్పంచి మాట్లాడుతూ... నూతన సంవత్సరంలో అందరికీ విజయాలు సొంతం కావాలని, శుభం కలగడంతోపాటు ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ యూత్ సొసైటీ అధ్యక్షుడు పద్దం తిరుపతిరావు, తెల్లం సురేశ్, కొర్సా గంగాధర్, సవలం నవీన్, పద్దం హేమలత, దుర్గ, దీప్తి, సునీలాకుమారి, వెంకటలక్ష్మి, వెంకటమ్మ, సౌమ్య తదితరులున్నారు.

✷ పెనుబల్లి మండలం చింతగూడెంలోని క్రీస్తు సంఘం, సియోన ప్రార్థన మందిరంలో నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం యంగ్‌స్టార్ యూత్ ఆధ్వర్యంలో వృద్ధులకు, అనాథలకు, నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. యంగ్‌స్టార్ యూత్ అధ్యక్షుడు వేమిరెడ్డి లక్ష్మిరెడ్డి చేతుల మీదుగా వారికి అందజేశారు. అనంతరం ఈ రెండు చర్చిలలోని క్రైస్తవులకు అన్నదానం ఏర్పాటు చేశారు.

ఏరుగట్ల, శ్రీనివాసపురంలో జలగం పర్యటన


ఏరుగట్లలో పర్యటిస్తున్న మాజీ మంత్రి జలగం ప్రసాద్‌రావు

ఏరుగట్ల, శ్రీనివాస పురం(పెనుబల్లి), న్యూస్‌టుడే: పెనుబల్లి మండలం ఏరుగట్ల, శ్రీనివాసపురంలో సోమవారం మాజీ మంత్రి జలగం ప్రసాద్‌రావు పర్యటించారు. ఆయా గ్రామాల్లోని గిరిజనులను కలిశారు. దీంతో స్థానిక గిరిజనులు వారు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయనకు విన్నవించారు. అందరినీ జలగం పేరుపేరున పలకరించారు. అనంతరం ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ మండలపాడుకు చెందిన ఉపాధిహామీ క్షేత్రసహాయకుడు యడవల్లి సుబ్బారావును జలగం ప్రసాద్‌రావు పరామర్శించారు.

తుమ్మలకు పిడమర్తి శుభాకాంక్షలు...


తుమ్మలకు శుభాకాంక్షలు తెలుపుతున్న పిడమర్తి

కల్లూరు, న్యూస్‌టుడే: రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు 2018 నూతన సంవత్సరం ఆరంభం సందర్భంగా తెరాస సత్తుపల్లి నియోజకవర్గ ఇన్‌ఛార్జి పిడమర్తి రవి సోమవారం ఖమ్మంలో మంత్రి నివాసంలో ఆయనను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట కల్లూరు, సత్తుపల్లి నాయకులు పసుమర్తి చందర్‌రావు, చల్లగుండ్ల నర్సింహారావు, బాబూ, రామారావు, మధిర ఇంజినీరింగ్ కళాశాల అధినేత ఎస్.సాంబశివరావు ఉన్నారు. అదేక్రమంలో నియోజకవర్గ ఆత్మఛైర్మన్ కట్టా అజయ్‌కుమార్, మండల నాయకులు నర్వనేని అంజయ్య, పుసులూరి శ్రీను ఉన్నారు.

శివాలయంలో అన్నదానం

వీఎం బంజర్(పెనుబల్లి), న్యూస్‌టుడే: నూతన సంవత్సరం సోమవారంతో ప్రారంభమవడంతో వీఎం బంజర్‌లోని ఎన్ఎస్పీ కాల్వ ఒడ్డు వద్ద ఉన్న శ్రీదుర్గామల్లికార్జునస్వామి ఆలయంలో దాతల వితరణతో అన్నదానం నిర్వహించారు. అలాగే ఆలయ నూతన కమిటీ అధ్యక్షుడిగా ఆచంటి శ్రీనివాసరావును ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు యారం వెంకటేశ్వర్‌రావు తెలిపారు. ఉపాధ్యక్షుడిగా పొన్నగంటి వాణీపతిరావు, కార్యదర్శిగా వేముల వెంకటేశ్వర్‌రావు, ఆలయ గౌరవ అధ్యక్షులుగా యలమంచి రామచంద్రారావును ఎంపిక చేశారు.

కుర్నవల్లి, పినపాక గ్రామాల్లో ఎమ్మెల్యే పర్యటన

తల్లాడ, న్యూస్‌టుడే: మండల పరిధిలోని కుర్నవల్లి, పినపాక గ్రామాల్లో సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య సోమవారం పర్యటించారు. పినపాక, కుర్నవల్లి చర్చిలలో నూతన సంవత్సరం సందర్భంగా ఏర్పాటుచేసిన కేకులను కట్‌చేసి మిఠాయిలను పంపిణీ చేశారు. పినపాక గ్రామంలో సేవెంత్‌డే చర్చి క్రీస్తుసంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. స్టేజి పినపాక గ్రామానికి చెందిన తేళ్ల పుట్ట హరిబాబు ఐ.ఆర్.ఎస్.కు ఎంపికై శిక్షణ పూర్తి చేసుకొని వచ్చిన నేపథ్యంలో ఆయనను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. హరిబాబుకు మిఠాయిలు తినిపించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కుర్నవల్లి గ్రామంలోని పడమర ఎస్సీ కాలనీ చర్చిలో కేకును కట్‌చేసి, చేతిపంపును ప్రారంభించారు. తెదేపా మండల అధ్యక్షుడు ధూపాటి భద్రరాజు, కాంపాటి జమలయ్య, తాళ్లూరి నరసింహారావు, అన్నెం కోటిరెడ్డి, ఉప్పెర్ల రామారావు పాల్గొన్నారు.

❑ తల్లాడ పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ మేడా ప్రసాద్ నూతన సంవత్సర కేకును కట్ చేసి మిఠాయిలను పంపిణీ చేశారు. తల్లాడలోని రాజ్య సువార్త ప్రార్థన మందిరంలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు.

❑ తల్లాడ ఎంపీపీ సరికొండ లక్ష్మీపద్మావతి నూతన సంవత్సర కేకును కట్ చేసి మిఠాయిలను పంపిణీ చేస్తూ నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలియజేశారు.


ఐ.ఆర్.ఎస్.కు ఎంపికైన హరిబాబుకు మిఠాయి తినిపిస్తున్న ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య

వంట షెడ్డు లేక విద్యార్థుల అవస్థలు

కాకర్లపల్లి (సత్తుపల్లి గ్రామీణం), న్యూస్‌టుడే: మిషన్‌భగీరథ పథకం ద్వారా ప్రజలకు తాగు నీరందించే ఆలోచన మంచిదే గాని.. ఆ పథకం పైపులైను నిర్మాణం కారణంగా మండల పరిధిలోని కాకర్లపల్లి ప్రాథమిక పాఠశాల వంట షెడ్డు మాత్రం దెబ్బతిన్న పరిస్థితి నెలకొంది. కాకర్లపల్లి మీదుగా సత్తుపల్లి వరకు మిషన్ భగీరథ పైపు లైను నిర్మాణ పనులు చేపట్టగా గ్రామంలోని ప్రాథమిక పాఠశాల వంట షెడ్డు నుండి పైపు లైను వేయాల్సి వచ్చింది. దీంతో వంట షెడ్డు మధ్యలో గోడను పగుల గొట్టి పైపు లైను నిర్మించి, మరమ్మతులు చేయకుండా వదిలేశారు. అధికారులు సైతం ఎలాగో రహదారి విస్తీర్ణం కూడా పెరుగుతుంది కాబట్టి మరమ్మతులు ఎందుకులే అనుకున్నారో ఏమో గాని ఎటువంటి చర్యలు తీసుకోకుండా అలాగే వదిలేశారు. అప్పటి నుంచి మధ్యాహ్న భోజనం కార్మికులు ఆరుబయటే భోజనం తయారు చేసి విద్యార్థులకు వడ్డిస్తున్నారు. ఏడాది కాలంగా ఆరుబయటే వంటలు చేస్తున్నా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించకపోవడం గమనార్హం. వంట పాత్రలు భద్రపరచుకోవడానికి వంట షెడ్డు లేకపోవడంతో పాఠశాల ఆవరణలోనే ఓ మూలన ఉంచాల్సి వస్తోందని వంట కార్మికుల వాపోతున్నారు. పాఠశాలలో 44 మంది విద్యార్థులు విద్యనభ్యశిస్తున్నారు. వంట షెడ్డు లేకపోవడంతో ఇబ్బందిగా ఉందని, వర్షాకాలంలో పరిస్థితి మరింత తీవ్రంగా ఉంటుందని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పాఠశాలలో వంటషెడ్డు నిర్మించి సమస్యను పరిష్కరించాలని విద్యార్థులు, తల్లిదండ్రులు కోరుతున్నారు.


మిషన్ భగీరథ పైపు లైను నిర్మాణంలో దెబ్బతిన్న వంట షెడ్డు

ఏషియన్ బుక్ ఆఫ్ రికార్డ్సులో స్థానం

పాల్వంచ సాంస్కృతికం, న్యూస్‌టుడే: హైదరాబాద్ ఇండోర్ మైదానంలో ఇండియా యోగా ఒలింపిక్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఏషియన్ బుక్ ఆఫ్ రికార్డ్సులో పాల్వంచ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. పాల్వంచ శ్రీరామ్స్ పతంజలి యోగా అకాడమీ విద్యార్థులు బుక్‌లో స్థానం సాధించినట్లు గురువు రాంబాబు తెలిపారు. ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో 31 నిమిషాల 31 సెకండ్లపాటు 31 యోగాసనాల కార్యక్రమంలో వైష్ణవి, హిమశ్రీ, గీతవర్షిణి, హసని, గంగవాత్సల్య, అక్షర, అధిర, అనిరుధ్‌సాయిలు ప్రతిభ కనబరిచి బుక్‌లో చోటు సంపాదించినట్టు వివరించారు.



ప్రతిభ కనబరిచిన విద్యార్థులతో గురువు రాంబాబు

నూతన సంవత్సర అభినందల వెల్లువ

కలెక్టర్‌ను కలిసి అధికారులు, ఉద్యోగులు

ఖమ్మం నగరం, న్యూస్‌టుడే: 2018 నూతన సంవత్సరం తొలిరోజు ఉదయం ఉద్యోగులు, అధికారులతో కలెక్టరేట్ ఆవరణలో సందడి నెలకొంది. ఉదయం తొమ్మిది గంటలకు కలెక్టర్ లోకేశ్‌కుమార్ ఇక్కడికి రాగా ఆయన్ని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు అన్ని శాఖల అధికారులు, వివిధ ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, ఉద్యోగులు కలెక్టరేట్‌కు చేరుకున్నారు. ఖమ్మం అదనపు డీసీపీ కొల్లు సురేశ్‌కుమార్‌తోపాటు పలువురు పోలీసు అధికారులు కలెక్టర్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఖమ్మం నగరపాలక కమిషనర్ సందీప్‌కుమార్‌ఝా, డీఎఫ్‌వో సునీల్ హిరామత్, డీఆర్డీవో మురళీధర్‌రావు, ఐసీడీఎస్ పీడీ, పీఆర్, ఎన్నెస్పీ, ఐబీ, ఆర్‌డబ్ల్యూఎస్ ఇంజినీరింగ్ అధికారులు శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు. ఉద్యోగుల సొసైటీ అధ్యక్షుడు ఏలూరి శ్రీనివాసరావు, టీఎన్జీఓ సంఘం ప్రతినిధులు రామయ్య, బాలకృష్ణ, వల్లోజు శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు, టీజీఓ సంఘం ప్రతినిధులు శ్రీనివాసరెడ్డి, నవాబ్‌పాషా, ఖాజా, జడ్పీ ఉప సీఈవో శిరీష, ఎంపీడీఓలు విద్యాలత, పాపారాణి, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం ప్రతినిధులు తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

▌ జడ్పీ అధ్యక్షురాలు గడిపల్లి కవితను సోమవారం ఉదయం జిల్లా పరిషత్ ఉద్యోగులు, పలువురు ఎంపీడీవోలు కలిసి పుష్పగుచ్ఛాలు అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కలెక్టరేట్ ఆవరణలోని టీఎన్జీఓ సంఘం భవనంలో, టీజీవో సంఘ భవనంలో కేక్ కత్తిరించారు. ఆయా సంఘాల ఉద్యోగులు పాల్గొన్నారు.



కలెక్టర్‌కు పూల మొక్కల కుండీలు అందించి శుభాకాంక్షలు తెలుపుతున్న డీఎఫ్‌ఓ సునీల్ హిరామత్

టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో వేడుకలు

ఖానాపురం హవేలి, న్యూస్‌టుడే: తెలుగునాడు విద్యార్థి వేదిక ఆధ్వర్యంలో ఆదివారం నూతన ఏడాది వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎన్నెస్పీ క్యాంపులోని ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య కార్యాలయంలో కేక్ కత్తిరించి శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. జిల్లా అధ్యక్షుడు సుమంత్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సండ్ర వెంకటవీరయ్య కేక్ కట్ చేశారు. విద్యార్థి సంఘ నాయకులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో తెలుగుయువత రాష్ట్ర ఉపాధ్యక్షుడు కేతినేని హరీష్, కోలేటి రాధ, చాగంటి శ్రీకాంత్, కాసానిబ్రహ్మం, బత్తుల అభిరామ్, ఎన్.శ్రీను, పూర్ణ తదితరులు పాల్గొన్నారు.

కాలమానిని ఆవిష్కరించిన నామ

హైదరాబాద్‌లోని నామ నాగేశ్వరరావు నివాసంలో నామ సేవా సమితి ఆధ్వర్యంలో రూపొందించిన కాలమానిని ఆవిష్కరించారు. సమితి సభ్యులు నామకు పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. రాజేష్, రాంబాబు, రవి, శ్రీనివాస్, మురళీకృష్ణ, వేల్పుల రామకృష్ణ,రమేష్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



నామ కార్యాలయంలో నామసేవాసమితి ఆధ్వర్యంలో కాలమానిని ఆవిష్కరిస్తున్న మాజీ ఎంపీ నామనాగేశ్వరరావు



ప్రార్థనలు చేస్తున్న అమెరికాకు చెందిన క్రైస్తవులు

జమలాపురం చర్చిలో విదేశీయుల ప్రార్థనలు

ఎరుపాలెం: న్యూస్‌టుడే: నూతన సంవత్సరం సందర్భంగా జమలాపురంలోని సీఎస్‌యూ చర్చిని అమెరికాకు చెందిన క్రైస్తవ సోదరులు సోమవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు ఫాదర్ జాన్ మార్క్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. ప్రతీ సంవత్సరం ఈ చర్చిని విదేశీయులు సందర్శించి ప్రార్థనల్లో పాల్గొంటారని ఫాదర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫాదర్‌లు మేరీ జ్ఞానాంబ, పాల్ నరసింహారావు, ఉన్నం వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

5న రాష్ట్ర స్థాయి బాడీబిల్డింగ్ పోటీలు

కొత్తగూడెం గణేశ్‌టెంపుల్, న్యూస్‌టుడే: ఈ నెల 5న భువనగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రాష్ట్ర స్థాయి మిస్టర్ తెలంగాణ బాడీబిల్డింగ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఉమ్మడి జిల్లాల బాడీబిల్డింగ్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ కార్యదర్శి వి.మల్లేష్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సాయంత్రం 5 గంటల నుంచి పోటీలు జరగనున్నట్లు వివరించారు. విజేతలు ఫిబ్రవరి చివరి వారం పుణేలో జరిగే జాతీయ స్థాయి పోటీలకు ఎంపికవుతారని పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయి పోటీల్లో మొదటి బహుమతిగా రూ.2వేలు, రెండో బహుమతిగా రూ.1500, మూడో బహుమతిగా రూ.వెయ్యితో పాటు మెడల్స్, మెరిట్ సర్టిఫికెట్స్ ఇవ్వనున్నట్లు వివరించారు.

భూ దస్త్రాల శుద్ధీకరణ పనితీరు బాగుంది: జేసీ

భద్రాచలం అంబేడ్కర్ సెంటర్, న్యూస్‌టుడే: జిల్లావ్యాప్తంగా భూదస్త్రాల శుద్ధీకరణ పనితీరు బాగుందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జేసీ రాంకిషన్ అన్నారు. సోమవారం భద్రాచలం ఆర్డీవో సమావేశం మందిరంలో ఎనిమిది మండలాల తహసీల్దారుల, రెవెన్యూ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో శివనారాయణరెడ్డితో కలసి భూదస్త్రాల పరిశీలన చేశారు. ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగకరమన్నారు. క్షేత్రస్థాయిలో రెవెన్యూ అధికారులకు భూదస్త్రాలపై పూర్తి అవగాహనతోపాటు శుద్ధీకరణపై పట్టు వచ్చిందన్నారు. రెండోదశలో భూరికార్డులు పూర్తి ఉంటుందని తెలిపారు. జిల్లాలో ప్రభుత్వ భూములు సుమారు 3.30 లక్షలకు పైగా ఉన్నాయని అన్నారు. పట్టా భూములు అదే స్థాయిలో 3.56 లక్షలకుపైగా ఉన్నాయని తెలిపారు. పది లక్షలకు పైగా అటవీశాఖ భూమి ఉందన్నారు. 30 వేల ఎకరాలకుపైగా గిరిజనులకు ప్రభుత్వ భూమి పట్టాలు పంపిణీ చేసే అవకాశం ఉందన్నారు. ప్రభుత్వ అవసరాలకు జిల్లాలో ఉన్న ప్రభుత్వ భూములు పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురానున్నట్లు పేర్కొన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా ముందుగా జేసి రాంకిషన్ కేకు కోసి పంచిపెట్టారు. భద్రాచలం తహసీల్దారు రామకృష్ణ, ఆర్ఐ గణేశ్, డివిజన్‌లో రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.



సమావేశానికి హాజరైన జేసీ రాంకిషన్, ఆర్డీవో శివనారాయణరెడ్డి

'వినియోగదారుల సహకారం మరువలేనిది'

ఖమ్మం సాంస్కృతికం, న్యూస్‌టుడే: ఖమ్మం నగరంలోని సోనోవిజన్ గృహ వినియోగ వస్తువుల విక్రయ షోరూంలో క్రిస్మస్, నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని కొనుగోలుదార్లకు 26 కార్లను బహుమతిగా అందిస్తున్నారు. అందులో భాగంగా సోమవారం సాయంత్రం నిర్వహించిన లాటరీ ప్రక్రియను ఖమ్మం ఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కుమార్ ప్రారంభించారు. ఈ లాటరీలో మారుతి కారును రఘునాథపాలెం మండలం వీవీ పాలెంకు చెందిన టి.వెంకటేశ్వరరావు గెలుచుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పండుగల సమయంలో వివిధ గృహ వినియోగ వస్తువుల షోరూంలు రాయితీలపై వస్తువులను అందించడంతోపాటు, కొనుగోలుదార్లకు బహుమతులు అందించడం అభినందనీయమన్నారు. మేనేజింగ్ పార్టనర్ పి.భాస్కరమూర్తి మాట్లాడుతూ ఇప్పటి వరకు రూ.వెయ్యి కోట్ల వ్యాపారాన్ని నిర్వహించడంలో వినియోగదారుల సహకారాన్ని మరువలేమన్నారు. వడ్డీలేకుండా వాయిదాల పద్ధతి ద్వారా వస్తువులను వినియోగదారులకు అందిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. కార్యక్రమంలో షోరూం నిర్వహకులు, తెరాస నాయకులు పాల్గొన్నారు.



లాటరీ తీసిన అనంతరం మాట్లాడుతున్న ఖమ్మం శాసనసభ్యుడు పువ్వాడ అజయ్‌కుమార్

విహారం వేళ అలముకున్న విషాదం

●విద్యుదాఘాతంతో విద్యార్థి దుర్మరణం ●అపస్మారక స్థితిలో మరొకరు

అశ్వారావుపేట, న్యూస్‌టుడే: ఆ క్షణం వరకూ ఆడుతూ పాడుతూ... కేరింతలతో ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మిత్రులు, బంధువులకు చరవాణిలో శుభాకాంక్షలు తెలిపారు. ఆనందంగా వీడ్కోలు పలికిన 2017 వెళ్లిన పది గంటలకే ఓ విద్యార్థి ప్రమాదం బారినపడి మృత్యువాత పడగా... మరో విద్యార్థి మృత్యువుతో పోరాడుతున్నాడు. తెల్లారితే తమ ఇంటికి చేరేలోపే ఆ విద్యార్థి జీవితం తెల్లారిపోయింది. బాన్సువాడలోని రేణుకా ఒకేషనల్ జూనియర్ కళాశాలకు చెందిన 72మంది విద్యార్థుల బృందం రెండు వాహనాల్లో నూతన సంవత్సరం నేపథ్యంలో విహారయాత్రగా విశాఖపట్టణం, అన్నవరం వెళ్లారు. తిరుగు ప్రయాణంలో సోమవారం భద్రాచలం వెళుతూ మార్గ మధ్యలో అశ్వారావుపేటకు ఆరుకిలోమీటర్ల దూరంలోని ఊట్లపల్లి ముత్యాలమ్మ గుడివద్ద స్నానం చేయాలని ఆగారు. గుడిముందు తుఫాన్ వాహనం ఉంచారు. వాహనం పైన ఉన్న దుస్తుల బ్యాగులు తీసుకునేందుకు సందీప్, సతీష్ ఇరువురూ పైకి ఎక్కారు. బ్యాగులు తీస్తూ పైనున్న విద్యుత్తు తీగలు చూసుకోకుండా పైకి లేవడంతో అవి వారి తలలకు తగిలాయి. ప్రమాదానికి గురైన సందీప్ వాహనంపైనే పడిపోగా, సతీష్ కింద పడ్డాడు. ఇరువురిని హుటాహుటిన స్థానిక ఓ ప్రైవేటు వైద్యశాలకు తరలించారు. చికిత్స చేస్తుండగానే ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థి మోదే సందీప్(17) మృతిచెందాడు. గుండ సతీష్ అపస్మారక స్థితిలో ఉన్నాడు. సతీష్‌ను మెరుగైన చికిత్స కోసం ఖమ్మం, అక్కడి నుంచి హైదరాబాద్‌కు తరలించారు. సతీష్‌కు వెన్నెముక, పక్కటెముకలు విరిగాయి. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సందీప్ మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం స్థానిక సామాజిక ఆసుపత్రికి తరలించారు. అందరితో ఆడుతూ పాడుతూ కలియదిరిగిన స్నేహితుల్లో ఒకరు మృత్యువాత పడి, మరొకరు ప్రాణాపాయ స్థితిలో ఉండటంతో వెంట వచ్చిన తోటి విద్యార్థులు కన్నీటి పర్యంతమయ్యారు. మృతిచెందిన సందీప్ పార్థివదేహాన్ని, అపస్మారక స్థితికి చేరుకున్న సతీష్‌ను చూసిన ఆ విద్యార్థులు తల్లడిల్లారు.



ప్రమాదానికి కారణమైన వాహనం వద్ద రోదిస్తున్న విద్యార్థులు



మోదే సందీప్ మృతదేహం



తీవ్ర గాయాలైన గుండ సతీష్

ప్రమాదంలోనూ తోడుగా...: ప్రాణ స్నేహితులుగా ఉన్న సందీప్, సతీష్, సాయి చిన్ననాటి నుంచి ఒక్కటిగా కలిసిమెలిసి ఉండేవారు. ఈ మూటు కుటుంబాల్లోనూ ఈ ముగ్గురే ఇంటికి పెద్ద కొడుకులు. ఒకరు ఏ పాఠశాలలో చదివితే మిగిలిన ఇద్దరూ అదే పాఠశాలలోనూ, ఇంటర్‌లో ఒకరు ఏగ్రూపు తీసుకుంటే మిగతా ఇద్దరూ అదే గ్రూపు తీసుకునేవారు. అలాంటి ప్రాణస్నేహితుల్లో ఒకరు మృతిచెందగా, మరొకరు ప్రాణాపాయ స్థితిలో ఉండటంతో ఆసుపత్రి ప్రాంగణంలో సాయి రోదనలు మిన్నంటాయి.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి..



సత్యనారాయణ (దాచిన చిత్రం)

కిష్టారం (సత్తుపల్లి గ్రామీణం), న్యూస్‌టుడే: నూతన సంవత్సర వేడుకల సందర్భంలో రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందిన విషాదకర ఘటన చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. పెనుబల్లి మండలం లంకపల్లిలోని గొల్లగూడేనికి చెందిన ఉల్లిబోయిన సత్యనారాయణ(27) ఆదివారం రాత్రి సత్తుపల్లికి తన ద్విచక్ర వాహనంపై వస్తున్నాడు. సింగరేణి వైజంక్షన్ వద్ద ఎదురుగా వెళ్తున్న లారీని వెనుక నుంచి ఢీ కొట్టాడు. దీంతో సత్యనారాయణ తలకు బలమైన గాయాలు కావడంతో స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స అందించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలిస్తుండగా మార్గం మధ్యలో మృతి చెందాడు. మృతుడికి భార్య వెంకటరమణ, కుమార్తెలు పూజా, భార్గవి ఉన్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. నూతన సంవత్సరంలో ఈ ఘటన జరగటంతో గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి.

గుర్తుతెలియని వృద్ధుడు..

ఇల్లెందు, న్యూస్‌టుడే: పట్టణంలోని ఆర్టీసీ బస్టాండులో ఓ గుర్తుతెలియని వృద్ధుడు మృతి చెందిన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. బస్టాండులో గుండాల బస్సులు నిలిచే ప్లాట్‌ఫాం వద్ద ఉన్న తాగు నీటి పంపుల వద్ద గుర్తుతెలియని వృద్ధుడు మృతి చెందాడు. ఇది గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఎస్సై పూర్ణచందర్‌రావు, సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొని విచారించారు. మృతుడు గోధుమ రంగు చొక్కా, లుంగీ ధరించి ఉన్నాడని పోలీసులు తెలిపారు. గుర్తుతెలియని వృద్ధుడి మృతదేహాన్ని పోలీసులు ఇల్లెందు ప్రభుత్వ వైద్యశాల శవాల గదికి తరలించారు.

రైలు ఢీకొని వ్యక్తి...

ఎరుపాలెం, న్యూస్‌టుడే: గుర్తు తెలియని రైలు ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన సోమవారం జరిగింది. రైల్వే హెడ్ కానిస్టేబుల్ బాలస్వామి కథనం మేరకు వివరాలు... కృష్ణా జిల్లా వీరులపాడు మండలం పెద్దాపురం గ్రామానికి యాలాపి వెంకట్రావు(52) ఎర్రుపాలెం మండలంలోని రేమిడిచర్ల రైల్వే గేట్ సమీపంలో పొలం పనులకు ఎగువ ట్రాక్ దాటి వెళ్తుండగా గుర్తు తెలియని రైలు ఢీకొని అక్కడికక్కడే మృతి చెందినట్లు హెడ్‌కానిస్టేబుల్ తెలిపారు. ఇతనికి భార్య, కుమారుడు ఉన్నారు.



ట్యాంకరును ఢీకొన్న కారు

నలుగురికి గాయాలు

కూసుమంచి, న్యూస్‌టుడే: కూసుమంచి మండలంలోని పాలేరులో సోమవారం మధ్యాహ్నం ట్యాంకరును ఓ కారు ఢీకొంది. ఈ ప్రమాదంలో కారు డ్రైవర్ సహా నలుగురు గాయపడ్డారు. ఖమ్మం నుంచి హైదరాబాద్ వైపునకు వెళ్తున్న కారు ఎదురుగా వచ్చిన ద్విచక్ర వాహనాన్ని తప్పించే క్రమంలో అదుపు తప్పి ఎదురుగా హైదరాబాద్ వైపు నుంచి ఖమ్మం వైపునకు వెళ్తున్న ట్యాంకర్‌ను ఢీకొంది. ఈ ప్రమాదంలో కారు డ్రైవర్, అందులో ప్రయాణిస్తున్న మరో ముగ్గురు గాయపడ్డారు. ఈ ప్రమాదంలో ఖమ్మం నగరానికి చెందిన కారు డ్రైవర్ మహ్మద్ ఆరిఫ్, తిరుమలాయపాలెం మండలానికి చెందిన నూకల ప్రవీణ్, తుంగతుర్తికి చెందిన ఎల్లయ్య, ముదిగొండకు చెందిన దుద్దిపాల అంజయ్య గాయపడ్డారు. క్షతాగాత్రులను వెంటనే చికిత్స నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. సంఘటన స్థలానికి వచ్చిన పోలీసులు తమ వాహనంలోనే క్షతాగాత్రులను ఎక్కించి ఖమ్మం తీసుకెళ్తూ.. మార్గమధ్యలోని తల్లంపాడు వరకు వచ్చిన 108 వాహనంలోకి మార్చారు. ప్రమాద సంఘటనపై కేసు నమోదు చేశామని ఎస్‌ఐ రఘు తెలిపారు.





ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ప్రయాణికులు

విశ్రాంత అధికారిపై క్రమశిక్షణ చర్యలు

'పింఛనులో 25 శాతం కోత'కు ఆదేశాలు

బూర్గంపాడు, చర్ల, న్యూస్‌టుడే: ఉద్యోగ విరమణ చేసిన ఓ అటవీ శాఖాధికారిపై ప్రభుత్వం క్రమశిక్షణ చర్యలు తీసుకుంది. అతని పెన్షన్‌లో రెండేళ్ల పాటు 25 శాతం కోత విధిస్తూ ప్రభుత్వం రెండు రోజుల క్రితమే ఉత్తర్వులు జారీ చేసింది. ఉత్తర్వుల ప్రకారం.. అటవీ శాఖ భద్రాచలం నార్త్ డివిజన్‌లో చర్ల రేంజి అధికారిగా పనిచేసిన బి.లక్ష్మణరావు 2014, ఏప్రిల్ నెలాఖరులో ఉద్యోగ విరమణ చేశారు. ఆయన 2007-08లో చర్ల రేంజి అధికారిగా పనిచేసిన కాలంలో.. తన రేంజి పరిధిలోని సింగసముద్రం, సూరవీడుకాలనీ వీఎస్‌ఎస్‌లో క్లోనల్ తోటల పెంపకంలో నిర్లక్ష్యం ప్రదర్శించారని అధికారులు గుర్తించారు. విధులలో నిర్లక్ష్యం కారణంగా క్లోనల్ మొక్కలు సరిగా పెరగక ప్రభుత్వానికి (వీఎస్‌ఎస్‌కు) రూ.2.41 లక్షలు నష్టం వచ్చిందని తేల్చారు. ఈ అభియోగాలపై నాటి జిల్లా ఉన్నతాధికారులు 2011 నుంచి విచారణ జరిపారు. అనంతరం ప్రభుత్వానికి నివేదిక సమర్పించారు. ఆరోపణలపై ఆ తర్వాత లక్ష్మణరావు కూడా వివరణ సమర్పించారు. వివరణలపై సంతృప్తి చెందని విచారణాధికారులు చర్యల కోసం ప్రభుత్వానికి నివేదించారు. దీనిపై తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ కూడా పెన్షన్‌లో కోత విధించేందుకు గత నవంబరులో సిఫార్సు చేసింది. ఈ మేరకు తాజాగా ప్రభుత్వం చర్యలు తీసుకుంది. పెన్షన్‌లో రెండేళ్ల పాటు కోత విధిస్తూ డిసెంబరు 30న ఉత్తర్వులు జారీ చేసింది.

కోడి పందాల స్థావరంపై పోలీసుల దాడి

లంకాసాగర్(పెనుబల్లి), న్యూస్‌టుడే: పెనుబల్లి మండలం లంకాసాగర్‌లో కోడిపందాలు జరుగుతున్నాయనే సమాచారంతో సోమవారం వీఎం బంజర్ ఎస్సై నరేశ్ తన సిబ్బందితో దాడి చేశారు. ఈ దాడిలో 10 మందిని అదుపులోకి తీసుకున్నారు. వారితోపాటు 4 ద్విచక్ర వాహనాలు, రూ. 7,130 నగదు, రెండు కోళ్లు, 4 ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు.

ఎస్పీ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు



భద్రాచలం ఏఎస్పీకి కేక్ తినిపిస్తున్న ఎస్పీ అంబర్ కిశోర్ ఝా

కొత్తగూడెం నేరవార్తలు, న్యూస్‌టుడే: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు, ఎస్పీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు, సిబ్బంది నడుమ ఎస్పీ అంబర్ కిశోర్ ఝా కేక్ కట్ చేసి అధికారులకు స్వయంగా తినిపించారు. కొత్త ఏడాదిని ఆహ్వానిస్తూ సంతోషంగా కేక్‌ను కట్ చేశారు. కార్యాలయానికి వచ్చిన కొంత మంది పిల్లలతో సరదాగా గడిపారు. నూతన సంవత్సరం సందర్భంగా గ్యాస్‌బుగ్గలను గాలిలోకి వదిలి సంబురాలు నిర్వహించారు. ఎస్పీ మాట్లాడుతూ కొత్త సంవత్సరంలో అందరూ ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు. సరికొత్త పోలీసింగ్ విధానాలను అమలు చేస్తూ ప్రజలతో మమేకం కావాలని సూచించారు. పోలీసు అధికారులు, సిబ్బందితోపాటు పలువురు ప్రముఖులు ఎస్పీకి పుష్పగుచ్ఛాలు అందచేసి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ నాయకులు, ప్రతినిధులు ఎస్పీకి శుభాకాంక్షలు తెలిపారు. భద్రాచలం ఏఎస్పీ సునీల్‌దత్, అదనపు ఎస్పీ (ఆపరేషన్స్) పి.రవీందర్, కొత్తగూడెం, పాల్వంచ, ఇల్లెందు, మణుగూరు డీఎస్పీలు, ఎస్‌ఎం. అలీ, బి.శ్రీనివాసులు, ప్రకాశ్‌రావు, సాయిబాబు, ఏఆర్ డీఎస్పీ కుమారస్వామి, ఎస్‌బీ సీఐ సుబ్బారావు, సీఐలు షుకూర్, సీహెచ్.శ్రీనివాస్, కె.కుమారస్వామి, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

నేరాలను వేగంగా అరికట్టేందుకు ప్రత్యేక వ్యవస్థ

వీడియో కాన్ఫరెన్సులో డీజీపీ మహేందర్‌రెడ్డి

ఖమ్మం నేరవిభాగం, న్యూస్‌టుడే: పోలీసు శాఖలోని అన్ని విభాగాలను ఒకే తాటిపైకి తీసుకొచ్చి ఇంటిగ్రేటెడ్ యాప్‌ను రూపొందించడం జరిగిందని తెలంగాణ రాష్ట్ర డీజీపీ ఎం.మహేందర్‌రెడ్డి తెలిపారు. నేరాలను వేగంగా అరికట్టే స్మార్ట్ పోలీస్ వ్యవస్థను రూపొందించే కార్యక్రమంలో భాగంగా టీఎస్‌కాప్ మొబైల్ అప్లికేషన్‌ను డీజీపీ సోమవారం ప్రారంభించారు. ఈసందర్భంగా జరిగిన వీడియో కాన్ఫరెన్సులో జిల్లా పోలీసు కమీషనరు తఫ్సీర్ ఇక్బాల్, పోలీసు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ పోలీసు శాఖలోని అన్ని విభాగాలకు చెందిన 54 సేవలను ఒకే తాటిపైకి తేవడం జరుగుతుందన్నారు. సేఫ్టీ, సెక్యూరిటీతో పాటు అత్యవసరంగా స్పందించడం, నేరాలు నిరోధించడం, ట్రాఫిక్, ముందస్తు సమాచార సేకరణ, నేరాల విచారణ వంటి అనేక అంశాలలో ఈ సేవలు విస్తృతంగా ఉపయోగ పడతాయన్నారు. కార్యక్రమంలో సీపీతో పాటు అదనపు డీసీపీ సురేష్‌కుమార్, ఏసీపీలు గణేష్, నరేష్‌రెడ్డి, రామానుజం, విజయబాబు పాల్గొన్నారు.



వీడియో కాన్ఫరెన్సులో సీపీ తఫ్సీర్ ఇక్బాల్

పుట్టెడు కష్టాల్లోంచి..

ఉత్తమ ఫలితాల వైపు..



అశ్వాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇదే

అంచెలంచెలుగా ఎదిగిన అశ్వాపురం ప్రభుత్వ జూ.కళాశాల

విభిన్న అంశాల్లో విద్యార్థుల ప్రగతి



ప్రశంసలు అందుకుంటున్న కబడ్డీ క్రీడాకారిణి సంధ్య

అశ్వాపురం, న్యూస్‌టుడే

అశ్వాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల..! పుట్టెడు కష్టాల్లో పురుడు పోసుకుంది. బాలారిష్టాలను అధిగమించి ఎదిగింది. నేడు ఆదర్శంగా నిలుస్తూ జిల్లాలోని అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో తనకంటూ ప్రత్యేకతను సాధించుకుంటోంది.

ఎన్నో పోరాటాల అనంతరం..

నాటి ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు హయాంలో అశ్వాపురంలో ఎట్టకేలకు 2008లో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటైంది. స్థానిక ప్రాథమికోన్నత పాఠశాలలోని ఓ గదిలో తరగతులు ప్రారంభించారు. అయిదేళ్ల పాటు అరకొర గదుల్లో అక్కడే కొనసాగింది. ఒకే గది కళాశాలగా జిల్లాలో మార్మోగింది కూడా. ఆ సమయంలో అధ్యాపకులు, విద్యార్థులు ఎదుర్కొన్న కష్టాలు అంతా ఇంతా కాదు. కూర్చోవడానికి కుర్చీలు, బల్లలు లేవు. బోధించడానికి గదులు లేవు. ప్రాథమికోన్నత పాఠశాలలో శిథిల దశకు చేరిన ఒకటి రెండు తరగతి గదుల్లోనే కార్యాలయాలు ఏర్పాటుచేసి, చెట్ల కింద విద్యను బోధించారు. తరవాత అశ్వాపురం-అమీర్దా మార్గంలో ఎట్టకేలకు అయిదెకరాల స్థలాన్ని కేటాయించారు. రూ.40 లక్షలతో తాత్కాలికంగా నాలుగు తరగతి గదులను ఏర్పాటు చేశారు. 2013 జనవరిలో కళాశాల ఆ గదులలోకి మారింది. సొంత భవనం అనే తప్ప అక్కడకు చేరిన తరవాత చేకూరింది ఏమీ లేదు. తరవాత ఆనాటి ఎమ్మెల్యే రేగా కాంతారావు హయాంలో దీనికి రూ.1.07 కోట్లు మంజూరయ్యాయి. కళాశాలకు భవన నిర్మాణం చేపట్టారు. తరవాత అది అర్ధంతరంగానే నిలిచిపోయింది. మళ్లీ ప్రస్తుత ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు హయాంలో ఎట్టకేలకు భవన నిర్మాణం పూర్తయింది.

నేడు అన్ని హంగులతో..

గ్రంథాలయం, పుస్తకాలు, తాగునీటి సౌకర్యం, ప్రత్యేక శుద్ధజల ప్లాంటు, మరుగుదొడ్ల సౌకర్యం, విశాల తరగతి గదులు, అందరూ కూర్చునేందుకు బల్లలు, అన్ని వసతులతో ప్రయోగశాల, నాలుగు ఎకరాల్లో క్రీడా స్థలం, కావలసినన్ని క్రీడా పరికరాలు.. ఇదీ నేటి కళాశాల ప్రత్యేకత. బోధన విషయానికొస్తే.. ఆది నుంచీ కాంట్రాక్టు అధ్యాపకులే బోధన చేసేవారు. 12 మంది అధ్యాపకులున్నారు. ఇటీవలే 12 అధ్యాపక పోస్టులు, మరో నాలుగు పీడీ, లైబ్రేరియన్, సీనియర్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్ పోస్టులను ప్రభుత్వం మంజూరు చేసింది. ఇంకా భర్తీ చేయాల్సి ఉంది.

పలు విషయాల్లో..

భద్రాద్రి కొత్తగూడెం జల్లాలో ఈ కళాశాల అగ్రగామిగా ఉంది. 80 శాతం మెరిట్‌తో జిల్లాలోనే కాదు.. ప్రభుత్వ కళాశాలల్లో ఫలితాల్లో రాష్ట్రస్థాయిలోనే ముందంజలో ఉంది. గతేడాది ఈ కళాశాలకు చెందిన హెచ్ఈసీ విద్యార్థి గొడ్ల రాము ఏకంగా 904 మార్కులు సాధించి రాష్ట్రంలోనే అయిదో స్థానంలో నిలిచారు. సారపాక ఐటీసీ సహకారంతో ఉచిత రాత పుస్తకాలను ఏటా అందజేస్తున్నారు. టీఎస్ఆర్‌డీసీ (గతంలో ఏపీఆర్‌డీసీ) ర్యాంకుల సాధనలో కళాశాల జిల్లాలోనే ఆదర్శంగా నిలుస్తోంది. ఏటా ప్రథమ, ద్వితీయ, తృతీయ ర్యాంకులు ఈ కళాశాల విద్యార్థులకే దక్కుతాయి. ఆటల్లో విద్యార్థులు జిల్లా, రాష్ట్రస్థాయిల్లో రాణిస్తున్నారు. కళాశాలకు చెందిన సంధ్య, గాంధీ అనే విద్యార్థులు ఇటీవల రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో రాణించి ఉన్నతాధికారుల ప్రశంసలు అందుకున్నారు. గురుకుల డిగ్రీ కళాశాలల్లో ఏటా ఈ కళాశాలకు చెందిన విద్యార్థులు ప్రవేశం పొందుతున్నారు. ఈ మేరకు అధ్యాపకులు ప్రత్యేకంగా చొరవ తీసుకుని కృషి చేస్తున్నారు. ఏటా 3 నుంచి 5 వరకు మెరిట్ స్కాలర్‌షిప్‌లు పొందుతోన్న ఏకైక కళాశాల ఇదే. ప్రస్తుతం కళాశాలలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో 101 మంది, ద్వితీయ సంవత్సరంలో 95 మంది విద్యార్థులు ఉన్నారు.

అందరి సహాయ సహకారాలతోనే..



ఎండీ యూసుఫ్, ప్రిన్సిపల్, అశ్వాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల

అనతి కాలంలోనే అశ్వాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల చాలా విషయాల్లోనూ ప్రత్యేకతను సంపాదించుకుంది. దీనివెనుక చాలా మంది కృషి ఉంది. అధ్యాపకులు, తల్లిదండ్రులు ఎంతగానో సహకరిస్తున్నారు. దాతలు, ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధుల సహాయ సహకారాలతోనే కళాశాల ఉనికిని నిలుపుకొని ఆపై మెరుగైన ఫలితాలు సాధించే స్థాయికి చేరుకున్నాం. ఇదే ప్రగతిని కొనసాగిస్తాం.

బొమ్మల 'రాయుడు'

● ప్రఖ్యాత నమూనాల రూపకల్పనలో దిట్ట ● ప్రత్యేక ప్రదర్శనలతో ఆకట్టుకుంటున్న సీతారాం


రెండు దశబ్దాలకు పైగా తనకు వచ్చిన కళలో తిరుగులేని విధంగా రాణిస్తున్నారో కళాకారుడు. దేవాలయాలు, స్వామివార్ల ప్రతిమలు, వైజ్ఞానిక, ఆధ్యాత్మిక, సింగరేణి అంశాలకు సంబంధించి నమూనాలు తయారు చేసి అబ్బుర పరుస్తున్న ఆ వ్యక్తే మణుగూరుకు చెందిన రాయుడు సీతారాం. రాయుడు సింగరేణి విశ్రాంత కార్మికుడు. 35 సంవత్సరాలు సింగరేణి సంస్థకు సేవలు అందించారు. 21 సంవత్సరాల నుంచి కమ్యూనికేషన్ విభాగంలో పని చేస్తూ గతేడాది నవంబరులో పదవీ విరమణ పొందారు. కార్మికుడిగానే కాకుండా, చిన్నతనం నుంచి ఉన్న ఆసక్తితో నమూనాలు, కళా రూపాలు తయారు చేసి ఆకట్టుకుంటున్నారు. సింగరేణి డైరెక్టర్ల మన్ననలు పొందిన సీతారాం.. 'బొమ్మల రాయుడు'గా పేరు సంపాదించుకున్నారు.

పీవీ కాలనీ (మణుగూరు), న్యూస్‌టుడే

రాయుడు సీతారాం గనుల నమూనాలు, దైవ సన్నిధి నమూనాలను చేతితో తీర్చిదిద్దడంలో సిద్ధహస్తుడు. థర్మా కోల్, కర్ర, ప్లాస్టిక్ వస్తువులతో బొమ్మలను కూడా తయారు చేస్తారు. ఇంద్రకీలాద్రి, తిరుపతి, భద్రాచలం, యాదాద్రి ఆలయాలతో పాటు మెట్రో రైల్ వంటి ప్రాజెక్టు, మణుగూరు ఓసీ, కొండాపురం గనుల నమూనాలను తీర్చిదిద్దిన తీరు చూపరులను ఆశ్చర్యచకితుల్ని చేస్తుంది. ఇలా తాను రూపుదిద్దిన నమూనాలను గతేడాది హైదరాబాద్‌లో జరిగిన పారిశ్రామిక ప్రదర్శన, 2001లో దిల్లీలో జరిగిన 'మినరల్స్-మెటల్స్ ప్రదర్శన'లో కొలువదీర్చి బహుమతులను సైతం కైవసం చేసుకున్నారు. 2003లో వరల్డ్ మైనింగ్ కాంగ్రెస్ ఎక్స్‌పోలో సింగరేణి తరఫున ప్రదర్శించిన, రాయుడు తయారు చేసిన గని నమూనా హైలెట్‌గా నిలిచి బహుమతిని పొందింది.

అదీ.. బొమ్మల కొలువంటే..

సంక్రాంతి వస్తే చాలు.. మణుగూరులోని సింగరేణి ఇల్లెందు అతిథి గృహంలో రాయుడు ప్రత్యేక బొమ్మల కొలువును ఏర్పాటు చేస్తారు. స్వయంగా తయారు చేసిన బొమ్మలతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించి అలరించడం ఆయన ప్రత్యేక. బొమ్మల కొలువు అనే కంటే ప్రత్యేక ఎగ్జిబిషన్ అంటే బాగుంటుందేమో అనిపించేలా ఏర్పాట్లు చేస్తారు. వైజ్ఞానిక ప్రదర్శనల నమూనాలు, పలు సందర్భాల్లో జరిగే బొమ్మల కొలువులకు రాయుడు సహకారం అందిస్తుంటారు. ఈ నెల సంక్రాంతి పండుగకు ఇల్లెందు అతిథి గృహంలో బొమ్మల కొలువులో భాగంగా కైలాస మానస సరోవరం నమూనాను రూపుదిద్దడంలో రాయుడు నిమగ్నం అయ్యారు.




కళ్లకు కట్టేలా ఇన్‌పిట్ క్రషింగ్ టెక్నాలజీ నమూనా..



సీతారాం తీర్చిదిద్దిన తిరుమల తిరుపతి దేవస్థాన ఆలయ నమూనా

చిన్నతనం నుంచే ఆసక్తి



రాయుడు సీతారాం

చిన్నతనం నుంచే బొమ్మలను తయారు చేయటం ఎంతో ఆసక్తి. చిన్నప్పుడు కర్ర సహాయంతో పలు రకాల బొమ్మలను, వస్తువులను తయారు చేశాను. సింగరేణి ఉద్యోగం వచ్చాక ఖాళీ సమయంలో థర్మాకోల్, ప్లాస్టిక్ వస్తువులతో ప్రత్యేక బొమ్మలను తయారు చేశాను. కొద్దికాలం తర్వాత పలు రకాల నమూనాలను ప్రదర్శించి బహుమతులు అందుకున్నాను. బొమ్మలు, నమూనాల రూపకల్పనలో సింగరేణి యాజమాన్యం ఎంతగానో సహకరించింది.

కొత్త ఏడాది ప్రారంభంలోనే కర్షకులకు ప్రభుత్వం 24 గంటల నిరంత విద్యుత్తు సరఫరాతో కానుక ఇచ్చింది. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేందుకు రైతులోకం ఇప్పటికే సిద్ధమైంది. ముందు నుంచే యాసంగి సాగుపై దృష్టినిలిపారు. దీంతో ఎన్నడూ లేనంతగా ఇప్పుడు యాసంగి సాగు కొత్త పుంతలు తొక్కనుంది. సీజన్‌లో విస్తీర్ణం గణనీయంగా పెరగనుంది. ఖరీఫ్‌లో ఒడిదొడుకులు ఎదుర్కొన్నప్పటికీ.. యాసంగిలో మళ్లీ సాగుకు సిద్ధమయ్యారు. సాగునీటి సౌకర్యం ఉన్న ప్రాంతాల్లో ఏ పంటలు వేయాలో ముందే నిర్ణయించుకున్నారు.



యాసంగికి కొత్త 'వెలుగు'లు

నిరంతర విద్యుత్తుతో పెరగనున్న సాగు విస్తీర్ణం

జూలూరుపాడు, న్యూస్‌టుడే

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో యాసంగి సాధారణ విస్తీర్ణం 21,693 హెక్టార్లు. ఈ విస్తీర్ణం కరెంటు నిరంతర సరఫరాతో పెరిగే అవకాశం ఉందని వ్యవసాయాధికారులు అభిప్రాయపడుతున్నారు. గతంలో విద్యుత్తు 9 గంటల సరఫరాకు పరిమితం కాగా, ఆపై ఎప్పుడు సరఫరా అవుతుందో, అంతరాయం కలుగుతుందో తెలియని అయోమయ పరిస్థితులను అన్నదాతలు ఎదుర్కొన్నారు. కానీ, ప్రస్తుతం రెప్పపాటు సమయం కూడా సరఫరాలో అంతరాయం రానివ్వం అంటూ ప్రభుత్వం ఆత్మవిశ్వాసంతో ప్రకటించడంతో రైతుల్లో నమ్మకం పెరిగింది. 24 గంటల్లో ఎప్పుడు అవకాశం ఉంటే అప్పుడే నీటి తడులు కల్పించుకోవచ్చని అన్నదాతలు భావిస్తున్నారు. దీంతో బావులు, బోర్ల కింద వివిధ పంటలకు సంబంధించి విత్తనాలు ఇప్పటికే నాటారు. వరినారు మళ్లు పోశారు. కూరగాయల సాగుపై దృష్టిపెట్టారు. పెసర, మినుములు సాగుచేయనున్నారు. ఇక మొక్కజొన్న సాగు విస్తీర్ణం చూస్తే రెండింతలు పెరిగే సూచనలు కనిపిస్తున్నాయి. ఒక వైపు పత్తి దెబ్బతినడంతో దాన్ని తొలగించి మొక్కజొన్న సాగుచేసేందుకు సిద్ధమవగా, మరో వైపు 24 గంటల విద్యుత్తు వల్ల బోర్లు, బావులు ఉన్న ప్రతి రైతు ఎంతో కొంత మేర సాగు చేయాలని నిర్ణయించుకోవడంతో రబీ కాలంలోనూ పచ్చని పైర్లు కనువిందు చేస్తున్నాయి. నవంబరు నుంచే దీనికి రైతులు సన్నద్ధమయ్యారు. జనవరి నుంచి నిరంతర సరఫరాతో పంటలకు నీటి తడులు కల్పించే సమస్య తొలగిపోతుందని చెబుతున్నారు. జిల్లాలో దమ్మపేట, ములకలపల్లి, అశ్వారావుపేట, పినపాక, చర్ల, దుమ్ముగూడెం, పాల్వంచ, బూర్గంపాడు, ఇల్లెందు, కరకగూడెం, లక్ష్మీదేవిపల్లి తదితర మండలాల్లో యాసంగి సాగు విస్తీర్ణం అధికం. ఇక్కడ సాగునీటి వనరులు ఉండటంతో పాటు, ఎత్తిపోతల పథకాలకు సైతం నిరంతర విద్యుత్తు సరఫరా కానుండటంతో సాగు విస్తీర్ణం ఒక్కసారిగా పెరగనుంది. జిల్లాలో 36,689 వ్యవసాయ విద్యుత్తు కనెక్షన్లు ఉన్నాయి.

ఖమ్మం జిల్లాలో ఇలా..

ఖమ్మం జిల్లాలో వర్షాధారంపైన సాగు చేస్తున్న విస్తీర్ణం 2,37,228 ఎకరాలు ఉంది. ఖరీఫ్‌లో సాగర్ జలాలు రాని కారణంగా యాసంగిలో సాగర్ ఆయకట్టుతో పాటు బోర్లు, బావుల కింద పంటల సాగుకు రైతులు మొగ్గుచూపుతున్నారు. ఈ కారణంగానే ఇప్పటికే ఆరుతడి పంటల సాగు చేపట్టారు. ఈ జిల్లాలోనూ వరి అత్యధిక విస్తీర్ణంలో సాగుకానుంది. మొక్కజొన్న, అపరాల సాగుతో పాటు ఇతర పంటల సాగు విస్తీర్ణం గణనీయంగా పెరగనుందని వ్యవసాయ అధికారులు పేర్కొంటున్నారు. నిరంతర సరఫరా ఇస్తే పంటలకు ఎలాంటి ఇబ్బంది ఉండదనేది రైతుల అభిప్రాయం. ఈ జిల్లాలోనూ ఎత్తిపోతల పథకాలు ఉన్నందున వాటికి కూడా విద్యుత్తు సరఫరా అవుతుందని ఇప్పటికే అధికారులు ప్రకటించారు. ఈ జిల్లాలో 95,280 వ్యవసాయ విద్యుత్తు కనెక్షన్లు ఉన్నాయి. మొత్తమ్మీద యాసంగి పంటకు 'కొత్త వెలుగులు' రానున్నాయి.

అవాంతరాలు లేకుండా చూడాలి..

యల్లంకి పుల్లయ్య, రైతు, జూలూరుపాడు

వ్యవసాయానికి 24గంటలు విద్యుత్తు ఇవ్వడం రైతులకు వరంలాంటిదే. కానీ సరఫరాలో ఎలాంటి అవాంతరాలు తలెత్తకుండా చూడాలి. రైతులు చాలా మంది ఇప్పటికే కరెంటు సమస్య ఉండదనే యాసంగి పంటల సాగుకు మొగ్గుచూపుతున్నారు. ఈ పరిస్థితుల్లో భారం అంతా విద్యుత్తు శాఖపైనే వేసినట్లే. సరఫరాలో అంతరాయం లేకుంటే రైతులకు ఎలాంటి ఇబ్బంది ఉండదు. లేదంటే మళ్లీ కరెంటు కోసం గంటల తరబడి పొలాల వద్ద వేచి చూడాల్సి ఉంటుంది.

సాగు విస్తీర్ణం పెరుగుతుంది

తుమ్మలపల్లి కరుణశ్రీ, ఏడీఏ, కొత్తగూడెం

నిరంతర విద్యుత్తు సరఫరా వల్ల యాసంగిలో పంటల సాగు విస్తీర్ణం కూడా పెరిగే అవకాశం ఉంది. ఇన్నాళ్లు బోర్లు, బావుల్లో నీరున్నప్పటికీ వాటిని వినియోగించుకునేందుకు రైతులు అవస్థలు పడ్డారు. ఇప్పుడు నిరంతర విద్యుత్తు ఉండనుండటంతో సాగునీటి సమస్య చాలా వరకు తీరినట్లే. రాత్రి వేళల్లో పొలాల్లో ఉండాల్సిన పని ఉండదు. ప్రమాదాలు తగ్గుతాయి. యాసంగిలో ఆరుతడి పంటలు వేసుకోవాలని రైతులకు సూచిస్తున్నాం. వరిసాగు తగ్గించుకుంటే మంచిది. కరెంటు ఉన్నప్పటికీ భూగర్భ జల్లాలు సరిపడా ఉండాలి. లేకుంటే వరి రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటారు.



జూలూరుపాడులో విద్యుత్తు సరఫరాకు సిద్ధమైన 400కేవీ ఉప కేంద్రం

మార్పునకు శ్రీకారం

జిల్లాలో ప్రప్రథమంగా నేరుగా విత్తన విత్తు పద్ధతిలో వరి సాగు

ప్రతికూల వాతావరణం, భారీగా పెరుగుతున్న కూలీల వ్యయం, ఎరువులు, మందుల ఖర్చుతో రైతు ఆరుగాలం కష్టపడినా గిట్టుబాటు ఆదాయాన్ని గడించడం నేడు గగనంగా మారుతుంది. రైతులు పంట దిగుబడి కోసం అధిక పెట్టుబడులు పెట్టేందుకూ వెనుకాడరు. ఉత్పత్తి వ్యయం పెరుగుతుండటంతో అధిక దిగుబడి వచ్చినా చివరకు వచ్చే లాభాలు అంతంతమాత్రంగానే ఉంటున్నాయి. వీటిని పరిగణలోకి తీసుకొని చుంచుపల్లి మండలం పెనుబల్లికి చెందిన రైతు వేల్పుల మల్లేశ్ సాగులో ఆధునికతను జోడించారు.

కొత్తగూడెం వ్యవసాయం, న్యూస్‌టుడే

రైతు వేల్పుల మల్లేశ్ తన తల్లి వీరమ్మ కలిసి తమకున్న 25 ఎకరాల్లో నూతన పద్ధతిలో రబీ పంటగా వరిని డైరెక్ట్ సోయింగ్(నేరుగా విత్తనం విత్తు) పద్ధతిలో సాగు చేశారు. జిల్లాలోనే ఇంతవరకు ఎవరూ చేయని విధంగా ఈ సాగును చేపట్టారు. ఈ పద్ధతిలో సాగుచేసేందుకు ఆ రైతు సీడ్ కం ఫెర్టిలైజర్ డ్రిలింగ్ యంత్రాన్ని కొనుగోలు చేశారు. పంజాబ్‌లో ఎక్కువ ఈ యంత్రాన్ని వినియోగిస్తారు. వైరాలో ఉండే ఓ వ్యాపారి ద్వారా ఈ యంత్రాన్ని రూ.55వేలకు కొనుగోలు చేశారు. సాధారణ పద్ధతిలో వరి సాగుచేయాలంటే నారుమడి ఏర్పాటు చేసుకొని బురదలో నాట్లు వేయాల్సి ఉంటుంది. ప్రస్తుతం కూలీల కొరత అధికంగా ఉండడమే కాకుండా వ్యయం కూడా ఉంది. వీటిని దృష్టిలో పెట్టుకొని ఆధునిక పద్ధతికి శ్రీకారం చుట్టారు. ఈ విధానంతో ఎకరానికి సాధారణం కన్న రెండు నుంచి మూడు బస్తాలు దిగుబడి అధికంగా ఉంటుందని, కూలీలు, వరినాట్లు, దమ్ము ఖర్చు 25 ఎకరాలకు సుమారు రూ.1.5 లక్షలు ఆదా అవుతుందని వ్యవసాయాధికారులంటున్నారు.



తాను సాగు చేసిన పొలంలో రైతు వేల్పుల మల్లేశ్

ఆధునిక సాగును అవలంబిద్దామనే..

వేల్పుల మల్లేశ్, రైతు

ప్రస్తుతం రబీలో లావు రకమైన ఐఆర్-64 రకాన్ని సాగు చేశాం. 60-70 శాతం నీరు ఆదా అవుతోంది. మొక్క మొక్కకు నిర్ణీత దూరంలో విత్తనాలు విత్తుతాం కాబట్టి గాలి, వెలుతురు సమృద్ధిగా అంది మంచి దిగుబడిని ఇస్తుంది. దీన్ని ఎరోబిక్ రైస్ అంటారు. కూలీల కొరత వరినాట్లకు ఇబ్బందిగా ఉంది. వ్యయం అధికమవుతోంది. దీనికి భిన్నంగా ఆధునిక సాగును చేపట్టాలని ఆలోచన రావడంతో అంతర్జాలంలో పరిశీలించి, పలు ప్రాంతాల్లో సాగు వివరాలు తెలుసుకొని ఫెర్టిలైజర్ డ్రిలింగ్ యంత్రం ద్వారా సాగును ఎంపిక చేసుకొన్నాను. ఈ సాగు విధానం ఆంధ్రాలోని తెనాలి ప్రాంతంలో చేశారు. మంచి లాభాలు వచ్చాయని తెలుసుకొన్నాను.



మల్లేశ్ వేసిన వరిసాగును పరిశీలిస్తున్న ఏవో రాజేశ్వరి

బరిలో దిగితే స్వర్ణమే



ఈత పోటీల్లో అభిలాష్ రాణింపు

జాతీయ స్థాయి రికార్డులకు చేరువలో ఖమ్మం కుర్రాడు



ఖమ్మం క్రీడలు, న్యూస్‌టుడే

ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలోని ఈత కొలనులో అంచెలంచెలుగా ఈత సాధన చేసిన ఓ యువ క్రీడాకారుడు.. మరోసారి పతకాల పంటను పండించి తనకు తిరుగులేదనిపించారు. ఇటీవల కరీంనగర్‌లో జరిగిన జాతీయ క్రీడలకు పాల్గొనే జట్టు ఎంపికల్లో ఏకంగా అయిదు స్వర్ణాలు సాధించిన అభిలాష్.. తన నాలుగేళ్ల ప్రస్థానంలో 35 స్వర్ణాలను ఖాతాలో వేసుకున్నాడు.

ఖమ్మం నగరానికి చెందిన అభిలాష్ ప్రస్తుతం కేంద్రీయ విద్యాలయలో ఇంటర్ (ప్లస్ వన్) చదువుతున్నారు. ఆయన ఏడో తరగతి నుంచి ఈత సాధన చేస్తున్నారు. వంద, రెండు వందలు, నాలుగు వందలు, అయిదు వందలు మీటర్ల ఈతలో ఇప్పుడు రాష్ట్రంలోనే ప్రతిభగల క్రీడాకారుడిగా పేరుగాంచారు. ఈత అంశంలో 16 నుంచి 18 ఏళ్లలోపు వారిని గ్రూప్ వన్ విభాగంగా పరిగణిస్తారు. ఈ విభాగంలో 200 మీటర్ల అంశంలో జాతీయ రికార్డు రెండు నిమిషాలు ఉండగా.. అభిలాష్ ఇటీవల కరీంనగర్‌లో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో రెండు నిమిషాల తొమ్మిది సెకండ్లలో లక్ష్యాన్ని చేరారు. జాతీయ రికార్డుకు తొమ్మిది సెకన్ల దూరంలో ఉన్న ఈ యువ క్రీడాకారుడి వైపు రాష్ట్ర ఈత సంఘం ఆశలు మళ్లాయి. వంద మీటర్ల ఈత పోటీల్లో జాతీయ రికార్డు 56 సెకన్లు ఉండగా.. అభిలాష్ నాలుగు సెకన్ల దూరంలోకి చేరువ అయ్యారు. అతి వేగంగా స్పందించే కఠినతరమైన అంశాలను ఎంచుకున్న అభిలాష్ పట్టుదలతో సాధన చేస్తున్నారు. ఇటీవల దిల్లీలో జరిగిన కేంద్రీయ విద్యాలయ జాతీయ క్రీడల్లో.. మూడు అంశాల్లో మూడు స్వర్ణాలు సాధించుకొచ్చారు. తర్వాత జాతీయ కేంద్రీయ విద్యాలయ సంఘటన్ క్రీడాకారుడిగా జాతీయ పాఠశాల క్రీడల్లో పాల్గొని తన ప్రతిభ చూపారు. జాతీయ స్కూల్‌గేమ్స్‌లో కేంద్రీయ విద్యాలయ సంఘటన్ నుంచి ప్రాతినిధ్యం వహించిన తొలి జిల్లా క్రీడాకారుడు అభిలాష్ కావడం విశేషం.

ప్రభుత్వ పాఠశాల నుంచి ప్రస్థానం

ఈతలో ఆసక్తి ఉన్న అభిలాష్‌కు తండ్రి బాలానందం అండదండలు, ప్రోత్సాహం ఎంతో ఉపకరించాయి. ఆయన ఖమ్మం ఎన్నెస్పీ ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నారు. తాను పనిచేస్తున్న పాఠశాలలోనే తనయుడు అభిలాష్‌ను చేర్పించి.. అక్కడి నుంచే ఈత సాధనలో ప్రస్థానం ప్రారంభించారు. సాధనకు ఎక్కువ సమయం అవసరం కావడం, ఆ సమయం ప్రైవేట్ పాఠశాలలు అంత సమయం ఇవ్వక పోవడంతో ప్రభుత్వ పాఠశాలను ఎంచుకోవడం విశేషం. అనంతరం కేంద్రీయ విద్యాలయంలో ప్లస్ వన్‌లో చేరి.. ఖమ్మం సర్దార్ పటేల్ మైదానంలోని ఈత కొలనులో సాధన కొనసాగిస్తున్నారు.


★ అభిలాష్ పట్టుదల గల క్రీడాకారుడని, జాతీయ రికార్డు నెలకొల్పగలరని శిక్షకుడు కొండల రావు, మేనేజర్ నాగేశ్వ రావు, డీవైఎస్‌వో పరంధామరెడ్డి విశ్వాసం వ్యక్తం చేశారు.

ఓ బామ్మా.. నీ దీవెన చాలమ్మా

అర్ధరాత్రి కేరింతలు వేస్తూ.. బైకులపై చక్కర్లు కొడుతూ.. గొంతు చించుకుని అరవడం ఏటా కొత్త సంవత్సర వేడుకల్లో మామూలే. ఇందుకు భిన్నంగా ఏదైనా చేస్తే పోలా? అనుకున్నారు చర్ల మండలం ఆర్.కొత్తగూడెంలోని యువత. ఓ ఆలోచన తళుక్కున మెరవడం.. దాన్ని ఆచరించడం చకచకా జరిగిపోయాయి. వారి వినూత్న ఆలోచన ఏమిటంటే.. స్థానికురాలైన 102 ఏళ్ల వృద్ధురాలు కలిదిండి కాంతాయమ్మతో ఆదివారం రాత్రి సంబురాల్లో భాగంగా కేకును కట్ చేయించారు. అనంతరం ఆమె ఆశీర్వాదాన్ని పొందిన యువత.. నేటి విపరీత పోకడలకు పోకుండా స్ఫూర్తిగా నిలిచారు. కేక్‌ను పంచుకున్న అనంతరం వేడుకను ఘనంగా జరుపుకోవడం విశేషం. రంగులు చల్లుకొని యువత నృత్యాలతో సందడి చేసింది. కొత్త సంవత్సరం వేళ శ్రుతి మించి ప్రమాదాలకు పోకుండా వేడుకను నిర్వహించుకున్న తీరు మిగిలిన వారికి స్ఫూర్తిదాయకం. - చర్ల, న్యూస్‌టుడే



హాయ్! బుజ్జీ!!



ఈ పిట్టలు అపార్టుమెంట్లు కట్టేస్తాయ్!

పక్షి గూళ్లు చూసే ఉంటారు... ఏ చూరుకో చెట్లపైనో కనిపిస్తుంటాయి... గుప్పెడంతే ఉంటాయా గూళ్లు... అయితే ఓ రకమైన పక్షులు న్నాయి... అవి ఏకంగా అపార్టుమెంట్లు కట్టేస్తాయి... ఆశ్చర్యపరిచే ఆ సంగతులేంటో చదివేయండి మరి!

ఓ పది, ఇరవై కుటుంబాలతో మనం అపార్టుమెంట్లు కట్టుకుంటాం. ఒకే పెద్ద భవంతిలో వాటాల్ని పంచుకుంటాం. గదులు కేటాయించుకుంటాం. ఇలా చేసేది మనమేనా? సోషల్ వీవర్ పక్షులూ చేసేస్తాయి. అయితే అపార్టుమెంట్లు అనగానే మనలా ఇసుక, సిమెంటుతో కట్టినవి కాదండోయ్... చెట్లపైన చిన్న చిన్న కర్రలు... గడ్డి ఆకులు వంటి వాటితోనే. అయితే మిగతా పక్షి గూళ్లలా ఇవి చిన్నగా ఉండవు. భారీ పరిమాణంలో ఉంటాయి. లోపల అంతరాలు అంతరాలుగా వందల సంఖ్యలో గదులుంటాయి. ఒక్కమాటలో చెప్పాలంటే బోలెడు పక్షులు కలిసి ఒకే పెద్ద పక్షి గూడుని నిర్మించుకుంటాయన్నమాట.

■ ఈ గూళ్ల కొలతలు వింటే అయ్య బాబోయ్ అనేస్తారు. ఇరవై అడుగుల వెడల్పు, పది అడుగుల ఎత్తు, వెయ్యి కిలోల బరువుతో ఉంటాయివి. 100 జంటల పక్షులుండేంత పరిమాణం ఈ గూళ్లది.



> ■ ఆశ్చర్య పరిచే సంగతి తెలుసా? చెట్లు, విద్యుత్తు స్తంభాలపై కట్టుకునే ఈ గూళ్లు గాలి వానకో, వాన నీటికో అంత సులువుగా కూలిపోవట. ఏకంగా ఏళ్లకు ఏళ్లు దృఢంగా స్థిరంగా ఉంటాయట.

ఈ గూళ్లతో ఏకంగా చెట్టే పడిపోగలదు.

■ అద్భుతమైన ఈ గూటికి... ఎండిపోయిన చెట్ల కొమ్మలే సిమెంట్. మనం ఇంటిని అలంకరించుకున్నట్టే ఈ పక్షులు కూడా గూటి లోపల నిర్మాణానికి గడ్డి, దూది, ఆకులు, ఈకల్ని వాడేస్తాయి. పది అంగుళాల పొడవుతో మూడు అంగుళాల వెడల్పుతో ద్వారమూ నిర్మించుకుంటాయి. వీటికి ఎంత తెలివంటే... పాముల్లాంటి శత్రువులు లోపలికి చొరబడకుండా ముళ్లతో ప్రత్యేకఏర్పాటు చేసుకుంటాయి.


■ అంతేకాదూ... ఈ గూళ్ల మధ్యలో హాలు లాంటి విశాలమైన గది దాని చుట్టూ బోలెడు బుల్లి గదులు ఉంటాయి. వీటి ప్రత్యేకతలు ఏమిటంటే... గూడు మధ్యలోని పెద్ద గది ఉష్ణాన్ని నిలిపి ఉంచుకుంటూ రాత్రుల్లో వెచ్చగా ఉంటుంది. పగటిపూట బయట వాతవరణ ఉష్ణోగ్రత ఎక్కువగా ఉంటుందిగా... దానికి తగ్గట్టు చుట్టూ ఉన్న గదులు పగటిపూట 7 నుంచి 8 డిగ్రీల సెల్సియస్‌తో చల్లగా ఉంటాయట. ఏమైనా భలే ఏర్పాటులెండి.

■ వీటిని చూస్తే మనకే కాదూ ఇతర జాతి పక్షులకూ ముచ్చటేస్తుందేమో... అందుకే పిగ్మీ ఫాల్కన్, రెడ్ హెడ్డెడ్ ఫించెస్ వంటి పక్షులూ ఈ గూళ్లను ఎంచక్కా వాడేసుకుంటాయి.

■ ఐదున్నర అంగుళాల పొడవు, 26 నుంచి 32 గ్రాముల బరువుండే ఈ పక్షుల చిరునామా ఆఫ్రికా.

■ ఈ చిట్టిపొట్టి పిట్టలు... కీటకాలు, పురుగులు, విత్తనాల్లాంటివి తిని పొట్ట నింపుకొంటాయి. ఇవి నీటిని తాగవట. పదార్థాల నుంచే అవసరమయ్యే తేమను గ్రహిస్తాయట.

అంకెల్లో బొమ్మ




ఆణిముత్యం

మౌనంగా ఉండటం అంటే మనం ఇంకో మార్గం ద్వారా మన వాదనను కొనసాగించడమే
– చేగువేరా

నేర్చుకుందాం!

Lose = కోల్పోవడం
Loose = వదులుగా ఉన్న

దారేది?




బావిలో నీరు వేడిగా ఉంటుందేం?

ఎందుకు ఏమిటి ఎలా

ప్రశ్న: బావిలో నీరు చలికాలంలో వేడిగా, వేసవి కాలంలో చల్లగా ఎందుకుంటుంది?

జవాబు: నీటికున్న ఉష్ణ వాహకత్వ లక్షణం వల్ల ఈ తేడా వస్తుంది. నీటి ఉష్ణవాహకత చాలా తక్కువ. వేసవికాలంలో పగలు చాలా వేడిగా ఉంటుంది. అయినా ఆ వేడిని నీరు గ్రహించి వేడిగా కావడానికి సాయంత్రం వరకూ పడుతుంది. అందుకే వేసవి కాలంలో పగలు బావి నీళ్లు చల్లగా ఉంటాయి. రాత్రి పూట కాస్త వెచ్చగా అనిపిస్తాయి. అదే విధంగా చలికాలంలో పగటిపూట ఉన్న చల్లదనాన్ని మెల్లగా పొందుతాయి. కానీ పగటి పూట ఉన్న ఎంతోకొంత ఎండ వల్ల వచ్చిన వేడిని గ్రహించడానికి సాయంత్రం వరకూ పడుతుంది. ఆ వేడి మరుసటి రోజు పగటి పూట వరకూ అంతో ఇంతో ఉంటుంది. చలికాలంలో రాత్రి పూట బయట ఉన్న చలి వల్ల, బావి నీటికున్న అధమ ఉష్ణ వాహకత్వం వల్ల తన దగ్గరున్న వేడిని అంత తొందరగా కోల్పోదు. అందువల్ల పగటి పూట బావి నీరు కొంత వెచ్చగా అనిపిస్తుంది. ఒక్కోసారి మనం బయట ఉన్న లోహ పదార్థాల్ని తాకి, బావిలో నీటిని తాకితే అవి వెచ్చగా, లోహపు వస్తువులు చల్లగా అనిపిస్తాయి. అందుకు కారణం లోహపు వస్తువు వేడిగా ఉందని, బావిలో నీరు చల్లగా ఉందని భావించకూడదు. మన శరీరం నుంచి వేడిని స్వీకరించేతత్వం లోహపు వస్తువులకు ఎక్కువగా ఉండటం వల్ల అవి చల్లగా, నీటికి ఆ తత్వం తక్కువగా ఉండటం వల్ల సాధారణంగా అలా అనిపిస్తాయి.



- ప్రొ॥ ఎ.రామచంద్రయ్య, నిట్, వరంగల్; ఎడిటర్, చెకుముకి, జనవిజ్ఞాన వేదిక(తెలంగాణ)

సబ్జెక్ట్ ల్యాబ్ ఇంగ్లిష్

ఆంగ్ల అచ్చులైన a, e, i, o, u లను బొమ్మల ఆధారంగా సరైన చోట నింపితే పదాలు అర్థవంతమవుతాయి.

1) _ pple
2) s _ t
3) d _ g
4) r _ d
5) b _ nch
6) v _ n
7) b _ s
8) p _ g

స్కూల్ సవాల్

జర్మనీ రాజధాని?

1. మన దేశంలో 'సిటీ ఆఫ్ సెవెన్ ఐలాండ్స్' అని ఏ నగరాన్ని పిలుస్తారు?
2. 'రాజతరంగిణి' రాసిందెవరు?
3. జర్మనీ రాజధాని ఏది?



దారిశెట్టి సాన్వి, కృష్ణవేణి పాఠశాల, సిర్పూర్ కాగజ్‌నగర్

జవాబులు: స్కూల్ సవాల్: 1. ముంబయి 2. కల్హణుడు 3. బెర్లిన్
సబ్జెక్ట్ ల్యాబ్ - ఇంగ్లిష్: 1-A 2-I 3-O 4-E 5-E 6-A 7-U 8-I





2018 నూతనోత్సాహం

ఘనంగా కొత్త సంవత్సరం వేడుకలు

ఉభయ జిల్లాల్లో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాత సంవత్సరానికి వీడ్కోలు చెబుతూ కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ జరిపిన వేడుకలు అంబరాన్నంటాయి. ఈ సందర్భంగా దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. చర్చిల్లో అర్ధరాత్రి నుంచి ప్రత్యేక ప్రార్థనలను నిర్వహించారు. –కొత్తగూడెం సాంస్కృతికం, న్యూస్‌టుడే



వెంగన్నపాలెంలో సంబురాల్లో యువత జోష్



ఏన్కూరులో రంగవల్లులు వేస్తున్న మహిళలు



ఖమ్మంలో జడ్పీ అధ్యక్షురాలు కవితకు శుభాకాంక్షలు తెలుపుతున్న మహిళా సిబ్బంది, చిన్నారులు



ఖమ్మం: మంత్రి తుమ్మలకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న కలెక్టర్ లోకేశ్‌కుమార్, సీపీ ఇక్బాల్



పాల్వంచ సాంస్కృతికం: పెద్దమ్మ గుడిలో భక్తుల సందడి



కొత్తగూడెం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కేక్‌ను కట్ చేస్తున్న జలగం



ఖమ్మం స్తంభాద్రి ఆలయంలో...



పినపాక: తెల్లవారుజామున లోగిళ్లలో రంగవల్లులు అద్దుతున్న మహిళలు



జమలాపురంలో శ్రీవారి దర్శనానికి వేచి ఉన్న భక్తులు



మణుగూరులోని సెయింట్ పాల్ చర్చిలో కేకును కట్ చేస్తున్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



పాల్వంచ ఆర్సీఎం చర్చిలో కొవ్వొత్తి వెలిగిస్తున్న మత పెద్ద ఆంథోని



కొత్తగూడెం కూలీలైన్‌లో కేక్ కట్ చేస్తున్న కోనేరు చిన్ని



ఖమ్మంలో కేకు కట్ చేస్తున్న ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య



కొత్తగూడెం: ఎస్పీ కార్యాలయంలో వేడుకల్లో చిన్నారులతో ఎస్పీ కిశోర్ ఝా



కొత్తగూడెం ఆర్సీఎం చర్చిలో వేడుకల్లో క్రైస్తవ విశ్వాసులు

మంత్రి తుమ్మలను కలిసిన ఖమ్మం కలెక్టర్, సీపీ

ఖమ్మం నగరం, న్యూస్‌టుడే: మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కలెక్టర్ లోకేశ్‌కుమార్, పోలీస్ కమిషనర్ తఫ్సీర్ ఇక్బాల్ సోమవారం కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పూల మొక్కలతో కూడిన కుండీలను మంత్రి తుమ్మలకు అందించారు. సహజంగా పుష్పగుచ్ఛాలు అందించటం ఆనవాయితీ కాగా పుష్పగుచ్ఛాలను తీసుకున్న తర్వాత ఉపయోగించే అవకాశం ఉండదు. హరితహారంలో మొక్కలు నాటాలనే ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా నూతన సంవత్సరం రోజున పుష్పగుచ్ఛాలకు బదులుగా పూల మొక్కలతో కూడిన కుండీలను బహూకరించే సంప్రదాయానికి కలెక్టర్, సీపీ తెర తీశారు. మంత్రి తుమ్మల పూల మొక్కల కుండీలు తీసుకుని వాటిని జాగ్రత్తగా పెంచాలని సూచించారు. మంత్రిని కలసిన వారిలో డీఎఫ్ఓ డాక్టర్ సునీల్ హిరామత్ ఉన్నారు.

ఖమ్మం సాంస్కృతికం, న్యూస్‌టుడే: ఆంగ్ల నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని పలువురు ప్రజాప్రతినిధులు, జిల్లా ఉన్నతాధికారులు మంత్రి తుమ్మలను సోమవారం క్యాంపు కార్యాలయంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కలెక్టర్ లోకేష్‌కుమార్, సీపీ తఫ్సీర్ ఇక్బాల్, సంయుక్తకలెక్టర వినయ్‌కృష్ణారెడ్డి, నగరపాలకసంస్థ కమిషనర్ సందీప్‌కుమార్‌ఝూ, ట్రైనీ కలెక్టర్ హనమంతు, డీసీసీ సురేష్‌కుమర్ మంత్రిని క్యాంపు కార్యాలయంలో కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జడ్పీ అధ్యక్షురాలు గడిపల్లి కవిత, శాసనమండలి సభ్యుడు బాలసాని లక్ష్మినారాయణ, శాసనసభ్యుడు పువ్వాడ అజయ్‌కుమార్, తెరాస నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. వీరితోపాటు పలువురు జిల్లా ఉన్నతాధికారులు మంత్రిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

టీమాస్ ఆధ్వర్యంలో ఆటాపాట

కొత్తగూడెం పట్టణం, న్యూస్‌టుడే: ప్రతీ ఒక్కరూ సామాజిక న్యాయం కోసం ఆర్థికంగా, రాజకీయంగా చైతన్యమైన ఆలోచనలతో రాజ్యాధికారమే లక్ష్యంగా ముందుకు సాగాలని టీమాస్ జిల్లా కన్వీనర్ మచ్చా వెంకటేశ్వర్లు అన్నారు. టీమాస్ ఆధ్వర్యంలో ప్రగతినగర్ ఏరియాలో ఆటాపాట, మాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ వెనకబడిన అన్ని వర్గాల ప్రజలు ఐక్యంగా ఉండాలన్నారు. చిన్నారులు ఆటపాట కార్యక్రమాలతో అలరించారు. టీమాస్ ఫోరం స్టీరింగ్ కమిటీ సభ్యులు అన్నవరపు సత్యనారాయణ, భూక్యా రమేష్, లిక్కి బాలరాజు, ఎండి.జలాల్, నందిపాటి రమేష్, చల్లా శకుంతల, అన్నవరపు ఇందిర, మచ్చా రమ, కోటేశ్వరరావు, దుర్గమ్మ, హైమావతి, సీతారాములు, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: మంగళవారం గోంగూర దానంచేస్తే ఆర్థిక విషయాలు అనుకూలిస్తాయా?, వాస్తుదోషాలు ఆరోగ్యంపై ఎలాంటి ప్రభావం చూపిస్తాయి?, 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: అమ్మో! ఒకటో తారీఖు (శ్రీకాంత్, రాశి).

మధ్యాహ్నం

12-00: తెలుగు'రుచి': ఘుమఘుమలు 'బెండకాయ కొబ్బరి వేపుడు', మీ చేతి వంట 'మలైకోఫ్తా కర్రీ', 'ఆలూకార్న్ సూప్', జస్ట్ ఎ మినిట్ 'గుమ్మడి పరోటా' తయారుచేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు, 01-00: స్టార్ మహిళ: (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు(విధి-2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: ఋతుగీతం (డైలీ సీరియల్), 04-30: వసంతం (డైలీ సీరియల్), 05-00: జబర్దస్త్ (రిపీట్), 06-00: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్) 06-30: తేనె మనసులు (డైలీ సీరియల్)

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతిచినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: సైసై సయ్యారే: దర్శకేంద్రుడి పాటల సందడి..., 10-30: 'ఫన్' డే (స్పెషల్ కామెడీ ప్రోగ్రాం).

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్

మధ్యాహ్నం

12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 అమ్మాయి క్యూటు అబ్బాయి నాటు రిపీట్
01:15 పిట్టగోడ రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు
03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్
03:30 పోవే..పోరా రిపీట్

సాయంత్రం

04:30 నా షో నా ఇష్టం రిపీట్
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా

రాత్రి 07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 అల్లరే అల్లరి
08:30 సరదాగా కాసేపు
09:00 పటాస్
09:30 మహాతల్లి
09:45 ఫ్రూట్స్
10:00 నా షో నా ఇష్టం రిపీట్
11:00 పటాస్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

- ★ మానస: సాఫ్ట్ స్కిల్స్ ఎవరికి ఎంత అవసరం - పార్ట్ 1 (ఉ.6:00, రా.11:30)
- ★ యోగమంత్ర (ఉ.7:00, సా.6:00, రా.10:30)
- ★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ.7:30, సా.6:30, రా.10:00)
- ★ అమృతం: వండర్ వెజిటబుల్స్ (ఉ.8:00, మ.12:30, రా.8:00)
- ★ హెల్దీ & టేస్టీ (ఉ.8:30, మ.1:00, రా.8:30)
- ★ కౌంట్ యువర్ కేలరీస్ (మ.1:30)
- ★ జీవనరేఖ – విమెన్స్ హెల్త్: మహిళల్లో గుండె జబ్బులా? ఎలా అడ్డుకుందాం? (ఉ.9:30)
- ★ జీవనరేఖ – విమెన్స్ హెల్త్: స్త్రీలలో మూత్రనాళ సమస్యలా? ఎటువంటి జాగ్రత్తలు అవసరం? (మ.2:00, రా.7:00)
- ★ అంతరంగం: కొత్త సంవత్సరంలో తీసుకునే సంకల్పాలను..మీరు మధ్యలోనే వదిలేయకుండా ఉండాలంటే ఏంచేయాలి? (ఉ.10:00)
- ★ అంతరంగం: మీ పిల్లల ఫోన్లను చెక్ చేయాలనుకుంటున్నారా? మరి వారిని ఎలా మ్యానేజ్ చేయాలి? (మ.2:30, రా.9:30)
- ★ ఆరోగ్యమస్తు: 1. నూతన సంవత్సరం - ఆరోగ్య సంకల్పాలు, 2. పూర్ణాయుషుకు పోషకాహారం, 3. లాలాజలం..ఓ దివ్యౌషధం (ఉ.10:30)
- ★ ఆరోగ్యమస్తు: 1. రక్తంలో పూడికలు ఏర్పడడానికి కారణాలు, 2. మనం హోటళ్లో తినగా మిగిలిన ఆహారాన్ని ప్యాక్ చేసి ఇంటికి తీసుకొని వెళ్లడం మంచిదేనా?, 3. శరీరంలో వాపుల వెనుక దాగున్న వాస్తవాలు (మ.3:00, రా.9:00)
- ★ డా. ఈటీవీ: గుండె ఆరోగ్యం (ఉ.11:00)
- ★ డా. ఈటీవీ: చర్మ సంరక్షణ (ఉ.11:15)
- ★ డా. ఈటీవీ: మధుమేహం (మ.3:30, రా.7:30)
- ★ డా. ఈటీవీ: ENT (మ.3:45, రా.7:45)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: టెలీషాపింగ్ 7-00: సన్‌రైజ్ సినిమా: దొంగపెళ్ళి (శోభన్‌బాబు, విజయశాంతి) 10-00: మార్నింగ్ షో: బాలమిత్రుల కథ (మాస్టర్‌దేవానంద్, మాస్టర్ సురేంద్ర) మధ్యాహ్నం: 1-00: మాటినీ: ఘటోత్కచుడు (ఆలీ, రోజా) సాయంత్రం: 4-00: ఈవినింగ్‌షో : హృదయం (మురళి, హీరా) రాత్రి: 7-00: ఫస్ట్‌షో: బాగ్దాద్ గజదొంగ (ఎన్టీఆర్, జయలలిత) 10-00: మై ఛాయిస్ (స్పెషల్ ప్రోగ్రాం).

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - కోడిగుడ్డు శెనగల ఛాట్ & గోధుమగడ్డి బాదం పాన్‌కేక్, ఉ.8.00, రా.9.00: బ్రేక్ ఫాస్ట్ షో - కాబూలీ చెనా ముల్లంగి పరాటా & మష్రూమ్ మఫిన్స్, ఉ.8.45: టేస్ట్ ఆఫ్ ఇండియా (పంజాబీ క్యూసైన్) - చోలే ఆలూ ఔర్ గోబీ కా టిక్కీ ఛాట్, ఉ.9.30: సూపర్ భీమ్ - గేమ్ షో, ఉ.11.00: గోరుముద్దలు - కర్డ్ అండ్ ఓట్స్ సెరియల్, ఉ.11.15, రా.8.30: డైట్ మెనూ (మైగ్రేన్ నివారణకు) - స్పినాచ్ ఎగ్ పొంగణాలు, ఉ.11.30, రా.8:00: గోదావరి నెయ్యి "బాబాయ్ హోటల్" - మటన్ దమ్ బిర్యానీ & కార్జం వేపుడు, మ.12.00, సా.5.45: టేస్ట్ ఆఫ్ ఇండియా (కర్ణాటక క్యూసైన్) - అవలక్కి ఎర్రియప్ప, మ.12.15, రా.10.15: మమ్మీస్ కిచెన్ - అరవి కబాబ్, మ.12.30, రా.8.45: సూపర్ చెఫ్ - గుమ్మడికాయ హల్వా, మ.12.45, సా.6.15: ఛాట్స్ & సూప్స్ - గుమ్మడికాయ గింజలతో సూప్, మ.1.00, సా.4.30: వావ్ ఏమి రుచి (పారిస్ క్యూసైన్) - పార్శీ ఫ్రైడ్ చికెన్ & చికెన్ కర్రీ విత్ పొటాటోస్, మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) ఇండియన్ కేక్, మ.1.45, రా.7.30: ట్రెండీ ట్రీట్స్ - స్టఫ్డ్ ఎగ్ విత్ చికెన్ & చాక్లెట్ ఎక్లైర్స్, మ.2.15: మటన్‌తో మస్తీ మస్తీ - పెరుగు మర్చీ మటన్ బిర్యానీ & కాజు మటన్ ఫ్రై, మ.2.30, సా.6.00: మంత్రా డిటర్జెంట్ సోప్ "చోటా షెఫ్" - ఉల్లి పునుగులు, మ.2.45, రా.10.30: ఎట్‌హోమ్ - మ్యాంగో స్క్వాష్ & క్లాసీ రంచ్ డ్రెస్సింగ్, మ.3.30: ఆహారవీధిలో - ప్రముఖ రెస్టారెంట్‌లో.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 ⁰, 08-30 యువ (రి), 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360 ⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ లక్ష్మీనారాయణ దేవాలయం, మధురవాడ, విశాఖపట్నం, 5-00 ఘంటారావం, 05-30 కమర్షియల్ స్లాట్, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360 ⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 బీబీసీ ప్రపంచం, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి.

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రి), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 ⁰, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్, 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360 ⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ గోదారంగనాథస్వామి ఆలయం, ఎదులాబాద్, మేడ్చల్ జిల్లా, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ, 05-00 ఘంటారావం, 05-30 కమర్షియల్ స్లాట్, 06-00 ఘంటారావం, 06-30 జైకిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి!, 08-00 ఈటీవీ 360 ⁰, 09-00 ఈటీవీ న్యూస్, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 బీబీసీ ప్రపంచం, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి.

ఏ ఛానల్లో ఏముంది.. 02-01-2018

SVBC — **ఉదయం:** 05-30 తిరుప్పావై - గోదాస్తుతి, 06-30 శుభోదయం నిత్యపూజలివిగో, 07-00 విష్ణు సహస్రనామస్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు (అష్టాదళ పాదపద్మారాధన సేవ), 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయె - ఆంజనేయ స్వామి, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 లైవ్ శ్రీపద్మావతి అమ్మవారికల్యాణం - తిరుచానూరు, 11-30 స్పెషల్ న్యూస్ +ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:**12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణుసహస్ర నామామృతం + లైవ్ డోలోత్సవం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 భగవద్గీత - బాలవికాసం, 03-30 అద్భుత ఆలయాలు - మురుడేశ్వర్ (రిపీట్), **సాయంత్రం:** 04-00 శ్రీదేవీ కటాక్షం, 04-30 విలువలు - విజ్ఞానం, 05-00 లైవ్ ఎస్.డి.సేవ - తిరుమల + స్పెషల్ న్యూస్ + ఆళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + శివపంచాక్షరి + లింగాష్టకం, 08-00 లైవ్ అధ్యయనోత్సవాలు - భక్తిచైతన్యం, 08-30 మల్లికార్జున సుప్రభాతం - చాగంటి, 09-00 ఆలయదర్శనం - గుహ్య అగస్త్యేశ్వరస్వామి ఆలయం, 09-30 శివమహాపురాణం - శ్రీసామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 శ్రీరామ రసవాహిని - సాటులూరి గోపాలకృష్ణమాచార్యులు.

భక్తి TV — **ఉదయం:** 06-00 శ్రీ లలితాసహస్రం, 06-30 హనుమాన్ చాలీసా, 07-00 అర్చన, 07-30 శ్రీ కనకధారాస్తోత్రం 08-00 పుణ్యక్షేత్రం, 08-30 ఆరుద్ర దర్శనం (లైవ్), 11-00 ధర్మ సందేహాలు, **సాయంత్రం:** 04-30 పుణ్యక్షేత్రం, 05-00 శ్రీ కనకధారాస్తోత్రం, 05-30 హనుమాన్ చాలీసా, 06-00 శ్రీ లలితాసహస్రం, **రాత్రి:** 07-00 భక్తి విశేషాలు, 07-30 అమృత కలశం 08-00 ఆరుద్ర దర్శన మహోత్సవం 08-30 శ్రీమద్భగవద్గీత, 09-00 దుర్గాసప్తశతి 09-30 మహా భారత పాత్రలు, 10-00 ధర్మ సందేహాలు, 10-30 భక్తి విశేషాలు, 11-00 గోదామృతం.

ZEE తెలుగు — **ఉదయం:** 07-00 టెలిషాపింగ్, 07-30 శుభోదయం, 08-30 సినిమా: చందమామ, 11-30 వారెవా, **మధ్యాహ్నం:** 12-00 రారండోయ్ వేడుకచేద్దాం, 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం రిపీట్, 03-30 కళ్యాణ వైభోగం రిపీట్, **సాయంత్రం:** 04-00 డ్రామా జూనియర్స్ రిపీట్, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమభాగ్య, 06-00 పక్కింటమ్మాయి, 06-30 పున్నాగ, **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మీ, 08-30 ఎవరే నువ్వు మోహిని 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 నా కోడలు బంగారం (రిపీట్).

maa — **ఉదయం:** 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 హరహర మహాదేవ, 08-00 రాశి ఫలాలు దినఫలం, 08-30 జానకి రాముడు, 09-00 సినిమా: పోకిరి, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కోడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లి కూతురు, 01-00 కుంకుమపువ్వు (రిపీట్), 01-30 చూపులు కలిసిన శుభవేళ, 02-00 కార్తీక దీపం, 02-30 సినిమా: లీడర్, **సాయంత్రం:** 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 అగ్నిసాక్షి, **రాత్రి:** 07-00 లక్ష్మీ కల్యాణం, 07-30 కార్తీకదీపం, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 సుందరకాండ, 09-30 పవిత్ర బంధం, 10-00 నీలికలువలు, 10-30 స్టార్ మా పరివార్ అవార్డ్స్.

GEMINI — **ఉదయం:** 06-00 టెలీషాపింగ్, 07-00 అమృతకలశం, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం (రిపీట్), 08-30 సినిమా: నేనున్నాను, 11-30 నాగిని 2 (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 షిరిడి సాయి, 03-00 సినిమా: శంభో శివ శంభో, 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 జై జై వినాయక, 08-00 మాతృదేవోభవ, 08-30 శనీశ్వరుని దివ్యచరిత్ర, 09-00 నందిని, 09-30 జూలకటక, 10-30 సినిమా: మిస్టర్ పర్‌ఫెక్ట్.

HBO — **ఉదయం:** 06-00 స్నిచ్, 07-54 రాక్ ఆఫ్ ఏజెస్, 09-53 టీనేజ్ మ్యుటెంట్ నింజా టర్‌టిల్స్: ఔట్ ఆఫ్ ది షాడోస్, 11-52 300: రైజ్ ఆఫ్ యాన్ అంపైర్, **మధ్యాహ్నం:** 01-24 బ్యాట్‌మ్యాన్ వర్సెస్ సూపర్‌మ్యాన్: డాన్ ఆఫ్ జస్టిస్.

ఉపాధిహామి ద్వారా కూరగాయల సాగు



సకాలంలో వర్షాలు కురవక రైతులు పంటలు సాగు చేయలేకపోతున్నారు. ఉపాధి అవకాశాల కోసం ఇతర ప్రాంతాలకు వలస వెళుతున్నారు. గ్రామీణ ప్రజలకు ఉపాధి కల్పించడానికి మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామి పథకం ద్వారా కూరగాయల పెంపకానికి రుణాలు అందిస్తున్నారు. దీంతో ప్రజలకు తమ గ్రామంలోనే ఉపాధి పొందుతూ ఆర్థికంగా ఎదిగే అవకాశం ఏర్పడుతుంది.

నిబంధనలు: రైతులు కూరగాయల పందిళ్లు వేసుకోవడానికి అర ఎకరం పొలం ఉండాలి. దానికి బోరు నీటివసతి ఉండాలి. ఉపాధిహామి జాబ్‌కార్డు ఉండి, ఏడాదిలో కనీసం ఇరవై రోజులు పనిచేసి ఉండాలి. బోరు ఉన్నట్లు ధ్రువపత్రం, ఆధార్‌కార్డు, పట్టాదారు పాసు పుస్తకం, రెండు ఫోటోలతో ఉపాధిహామి కార్యాలయంలో సంప్రదించాలి.

అర ఎకరంలో పందిరి వేయడానికి 110 రాతి కడీలు, 8 క్వింటాళ్ల ఇనుప వైరు అవసరం. కడీలు పాతడం, పందిరి వేయడం వంటి వాటికి రూ.1.13 లక్షలు ఖర్చవుతుంది. వీటిని పూర్తి రాయితీకింద 3 విడతల్లో చెల్లిస్తారు. వివరాలకు స్థానిక ఎంపీడీవో, ఉపాధిహామి కార్యాలయాల్లో సంప్రదించాలని నర్సాపూర్ ఎంపీడీవో శ్రవణ్‌కుమార్ తెలిపారు.

సాగు సులభం: కూరగాయల సాగుకు నీటి అవసరం ఎక్కువగా ఉండదు. ఎకరా వరి సాగుకు అవసరమయ్యే నీటితో సుమారు 4 ఎకరాల వరకు కూరగాయలు సాగుచేసే అవకాశం ఉంటుంది. ఆరుతడి పంటలుగా వీటిని పెంచవచ్చు. కాకర, బీర, సోర, టమాట, గుమ్మడి, చిక్కుడు వీటితోపాటు ఇతర పంటలను అంతర పంటలుగా సాగు చేసుకునే అవకాశం ఉంది.

– న్యూస్‌టుడే, నర్సాపూర్ రూరల్

రబీ మొక్కజొన్నలో చీడల నివారణ

రబీలో సాగుచేసిన మొక్కజొన్నలో పలు చీడపీడలు ఆశించి నష్టపరుస్తున్నాయి. వాటిని సకాలంలో గుర్తించి తగునివారణ చర్యలు చేపడితే మంచి దిగుబడులు సాధించవచ్చని కేవీకే శాస్త్రవేత్త ఎస్.నర్సింహారెడ్డి సూచించారు. మొక్కజొన్నకు పూతకు ముందు నుంచి గింజ పోసుకునే వరకు నీటి తడులు అందించాలి. మొక్కజొన్నలో రసం పీల్చే పురుగులు, కాండం తొలిచే పురుగులు ఎక్కువగా ఆశిస్తున్నాయి.

కాండం తొలిచే చారల పురుగు: ఇవి లార్వా దశలో ఆకుముడతలో దాగి ఉండి ఆకులోని పచ్చని భాగాన్ని తిని నష్టం కల్గిస్తాయి. తర్వాత దశలో కాండం అడుగుభాగాన చేరి కాండాన్ని తొలిచి రంధ్రం చేస్తాయి.

గులాబీ రంగు పురుగు: ఇది ఆకుల పత్రహరితాన్ని గోకి తినడం వల్ల ఆకులు పలుచగా మారతాయి. పెరిగిన లార్వా కాండానికి రంధ్రం చేసి మొవ్వు భాగాన్ని తిని మొక్క చనిపోయేటట్లు చేస్తుంది. ఈ పురుగుల నివారణకు పురుగాశించిన మొక్కలను పీకి నాశనం చేయాలి. మోనోక్రోటోఫాస్ 1.6 మి.లీ., లీటరు నీటికి కలిపి మొక్క మొలిచిన 15 రోజుల్లోపు పిచికారి చేయాలి. ఉధృతి ఎక్కువగా ఉంటే 30 రోజుల తర్వాత ఆకు సుడుల్లో కార్బోఫ్యూరాన్ 3జీ గుళికలను వేయాలి.

రసం పీల్చే పురుగు: 25 నుంచి 30 రోజుల పైబడిన పైరుపై పేనుబంక నల్లి ఆశించి దిగుబడులను తగ్గిస్తాయి. వీటి తల్లిపురుగులు మొక్క ఎదిగే భాగాల నుంచి, ఆకుల నుంచి రసం పీల్చడం వలన ఆకులు లేత పసుపు రంగుకు మారి మొక్కలు గిడసబారిపోతాయి. ఇవి విసర్జించే తేనెలాంటి జిగురు పదార్థంపై నల్లని బూజు ఏర్పడి కిరణజన్య సంయోగక్రియకు ఆటంకం కలుగుతుంది. వీటి నివారణకు ఎసిఫేట్ 1.5 మి.లీ. లేదా మోనోక్రోటోఫాస్ 1.6 మి.లీ. లేదా డైమిథోయేట్ 2 మి.లీ, లీటరు నీటికి చొప్పున కలిపి పైరుపై పిచికారి చేయాలి.

మొవ్వుతొలిచే పురుగు: ఈ పురుగుల వల్ల 90 శాతం పంటకు నష్టం కలిగే ప్రమాదం ఉంది. ఈగ ఆకు అడుగు భాగాలలో తెల్లని, సన్నటి పొడవాటి గుడ్లను విడివిడిగా పెడుతుంది. ఈ గుడ్లు 3 రోజుల్లో పొదిగి పిల్లపురుగు మొవ్వు భాగం నుంచి మొక్కలోకి ప్రవేశించి తినడం వలన మొవ్వు ఎండిపోతుంది. ఎండిన మొవ్వులను పీకితే తేలికగా వస్తాయి. నివారణకు కార్బోఫ్యూరాన్ 3జి గుళికలను మొవ్వు తొలిచే ఈగ నివారణకు చాళ్లలో విత్తేటపుడు ఒక మీటరు కు 2 గ్రాముల చొప్పున వాడాలి.

కంకినల్లి: పూతదశ నుంచి గింజలు గట్టిపడే దశవరకు కంకినల్లి బెడద ఎక్కువగా ఉంటుంది. పసుపుపచ్చ రంగులో ఉన్న వందల కొద్ది నల్లులు కంకిని ఆశించి రసం పీల్చి నష్టపరుస్తాయి. గింజలు కట్టక 10-80 శాతం నష్టం జరుగుతుంది. గాలిలో తేమ ఎక్కువగా ఉన్నపుడు నల్లిసోకిన కంకులపై బూజు తెగులు ఎక్కువగా రావడానికి అవకాశం ఉంది. దీని నివారణకు కార్బరిల్ 5 శాతం పొడి మందును ఎకరానికి 8 కిలోల చొప్పున కంకులపై చల్లాలి.

– న్యూస్‌టుడే, గరిడేపల్లి

మెరుగైన బొగ్గు ఉత్పత్తికి నిరంతర కృషి

మణుగూరు ఏరియా ప్రధానాధికారి నర్సింహారావు



అధికారులతో కలిసి కేకును కట్ చేస్తున్న ప్రధాన అధికారి నర్సింహారావు

పీవీకాలనీ (మణుగూరు), న్యూస్‌టుడే: మణుగూరు ఏరియా బొగ్గు ఉత్పత్తిలో 113 శాతంతో లక్ష్యానికి మించి ఉత్పత్తిని సాధించామని ఏరియా ప్రధాన అధికారి చిలుకూరి నర్సింహారావు వెల్లడించారు. సోమవారం ఏరియా ప్రధాన అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. సమావేశంలో తొలుత నూతన సంవత్సర సందర్భంగా అధికారులతో కలిసి కేకును కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అయన మాట్లాడుతూ.. ప్రస్తుత లక్ష్యాల స్ఫూర్తితో భవిష్యత్తులో అనుకున్న విధంగా ఉత్పత్తిని సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. 5,84,000 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తికి గాను 6,60,946 టన్నుల బొగ్గు ఉత్పత్తిని సాధించామన్నారు. బొగ్గు రవాణాలో 6,42,313 టన్నులకు గాను 7,68,061 టన్నులను రవాణా చేశామన్నారు. మణుగూరు ఓసీ గనిపై ఇప్పటికే ఓ అభిప్రాయం, తుది రూపు వచ్చిందని, ఇందులో అధికారుల కృషి ఎంతగానో ఉందన్నారు. ఓసీలో ఫ్రీ వేజ్‌ను ఏర్పాటు చేస్తున్నామని నర్సింహారావు వెల్లడించారు. బంకర్ల నిర్మాణం పూర్తయిందని, త్వరలో వాటిని వినియోగంలోకి తీసుకొస్తామన్నారు. ఓసీ 4 గనిలో విస్తరణ పనులు జరుగుతున్నాయన్నారు. ఆ గనిలో 35 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తులు లక్ష్యమన్నారు. వచ్చే సంవసత్సరానికి 15 లక్షల టన్నుల బొగ్గను ఉత్పత్తి చేసి భవిష్యత్తులో మరింత పెంచుతామన్నారు. వచ్చే 10 సంవత్సరాల వరకు ఓసీ 4గనిలో బొగ్గు ఉత్పత్తికి ఢోకా లేదన్నారు. ఓసీ 2 గనికి కొత్త షావల్ యంత్రాలు ఫిబ్రవరి నెల చివరికల్లా వస్తాయన్నారు. సీఎస్‌పీలో 60 వేల టన్నుల బంకరు ఏర్పాటు చేస్తున్నామన్నారు. కార్మిక వసతి గృహాలకు శీతల యంత్రాల ఏర్పాటుకు ప్రత్యేకంగా రెండు విద్యుత్తు నియంత్రికలను ఏర్పాటు చేస్తామన్నారు. మొత్తం 570 ఎంసీ నివాస గృహాలకు దశల వారీగా శీతల యంత్రాలను ఏర్పాటు చేయటం జరుగుతుందన్నారు. సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు. విద్యార్థులకు, పిల్లలకు సింగరేణి ఆధ్వర్యంలో నూతనంగా నృత్య ప్రదర్శన శిక్షణ మొదలు పెడతామన్నారు. కార్యక్రమంలో ఏరియా ప్రత్యేక అధికారి సురేష్, అదికార ప్రతినిధి రేవు సీతారాం, ఎల్‌వీ సూర్యనారాయణ, సుధాకర్, రవి, కారం వెంకటేశ్వర్లు, నాగరాజు తదితరులు ఉన్నారు.

అన్ని రంగాల్లో ప్రతిభ కనబర్చిన కొత్తగూడెం ఏరియా

కొత్తగూడెం(సింగరేణి), న్యూస్‌టుడే: 2017లో కొత్తగూడెం ఏరియా అన్ని రంగాల్లో ప్రతిభను కనబర్చి గుర్తింపును పొందిందని ఏరియా జీఎం కేవీ రమణమూర్తి అన్నారు. నూతన సంవత్సర ప్రారంభాన్ని పురస్కరించుకొని సోమవారం జీఎం కార్యాలయం ఆవరణలో నూతన సంవత్సర వేడుకలను నిర్వహించారు. ఏజీఎం కేక్‌ను కట్‌చేసి ఉద్యోగులందరికీ పంచారు. ఈ సందర్భంగా జీఎం కేవీ రమణమూర్తి మాట్లాడుతూ బొగ్గు ఉత్పత్తిలో, రవాణాలో మాత్రమే కాకుండా వివిధ రంగాల్లో ఏరియా మంచి ప్రతిభను కనబర్చిందన్నారు. హరితహారం కార్యక్రమాన్ని సమర్థంగా నిర్వహించిన పర్యావరణ విభాగాన్ని, ప్రధాని ఆదేశాలమేరకు స్వచ్ఛ పక్వాడా, స్వచ్ఛతాహిసేవా కార్యక్రమాలను నిర్వహించిన పర్సనల్ విభాగం అధికారులను, ఉద్యోగులను అభినందించారు. ఏజీఎం సత్యనారాయణ, డీజీఎం పర్సనల్ సోల్మన్, పీవీకే-5 ఏజెంటు బైద్య, అధికారులు పాండురంగారావు, జ్యోతి, శ్రీధర్, నర్సింహం, శశిభూషణ్‌రావు, శేషశ్రీ, మహేశ్వర్, మహిళా ఉద్యోగులు నాగమణి, సూర్యప్రభ, గుర్తింపు సంఘం నాయకులు సంగం చందర్, కూసన వీరభద్రయ్య, కాపు కృష్ణ, నిర్మలాదేవి, వజ్రమ్మ పాల్గొన్నారు.



నూతన సంవత్సరం వేడుకల్లో పాల్గొన్న జీఎం కార్యాలయం ఉద్యోగులు

పీవీకే గనిలో వేడుకలు

పీవీకే-5 గనిలో నూతన సంవత్సర వేడుకలు సోమవారం నిర్వహించారు. గని మేనేజర్ శ్రీనాథ్, ఏజెంటు బైద్య, గుర్తింపు సంఘం నాయకుడు సంగం చందర్ కేక్‌ను కట్‌చేసి అందరికీ పంచిపెట్టారు. సేఫ్టీ అధికారి భాస్కర్‌రావు, డిప్యూటీ మేనేజర్ రవికుమార్, పిట్ ఇంజినీర్ హరిప్రసాద్, వెంటిలేషన్ అధికారి కిషోర్, అండర్ మేనేజర్ సతీష్, గుర్తింపు సంఘం నాయకులు కూసన వీరభద్రయ్య, చిలక రాజయ్య, గడప రాజయ్య, ఖాజాహబీబుద్దీన్, మామిడి కనకరాజు, ఏఐటీయూసీ నాయకులు వీరాస్వామి, ఐఎన్‌టీయూసీ రమణయ్య, హెచ్‌ఎంఎస్ రాంశంకర్‌కోరి, సీఐటీయూ ఎలగొండ రఘు, సంక్షేమాధికారి అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

☛ డైరెక్టర్(ఆపరేషన్స్) చంద్రశేఖర్‌ను గుర్తింపు సంఘం నాయకుడు టి.నరేంద్రబాబు, కార్పొరేట్ ఉద్యోగులు సోమవారం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. డైరెక్టర్ ఛాంబర్‌లో ఆయన్ను కలిసి శుభాకాంక్షలను అందించారు.

నాణ్యతతో కూడిన బొగ్గునందించాలి: డైరెక్టర్లు

కొత్తగూడెం (సింగరేణి), న్యూస్‌టుడే: సింగరేణి భూగర్భగనుల్లో ఉద్యోగులు రక్షణతో విధులు నిర్వహిస్తూ నాణ్యతతో కూడిన బొగ్గును ఉత్పత్తి చేసే దిశగా కృషిచేయాలని సింగరేణి డైరెక్టర్(ఆపరేషన్స్) ఎస్.చంద్రశేఖర్, డైరెక్టర్(ఈ,ఎం) ఎస్.శంకర్ సూచించారు. కొత్తగూడెం ఏరియాలోని భూగర్భ గనుల అధికారులతో సోమవారం వారు సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. చంద్రశేఖర్, శంకర్ మాట్లాడుతూ ప్రపంచీకరణలో భాగంగా బొగ్గుకు డిమాండ్ అధికంగా ఉందని, ప్రత్యామ్నాయాలు ఎన్నో ఉన్నా దీనికి డిమాండ్ తగ్గలేదని అన్నారు. బొగ్గు అవసరం ఉన్న నేపథ్యంలో దేశ అవసరానికి తగిన విధంగా అందించాల్సిన బాధ్యత పరిశ్రమలపై ఉంటుందన్నారు. ఇటీవలే పీవీకే-5 గనిలో మూడు ఎల్‌హెచ్‌డీ యంత్రాలను ప్రారంభించిన విషయాన్ని గుర్తుచేశారు. కార్పొరేట్ జీఎంలు రుష్యేంద్రుడు, టీవీరావు, కొత్తగూడెం ఏరియా జీఎం కేవీ రమణమూర్తి, ఏజీఎం సత్యనారాయణ, ఏజెంట్లు బైద్య, జీపీరావు, ఏరియా సేఫ్టీ అధికారి తివారీ, డీజీఎం జ్యోతి, మేనేజర్లు శ్రీనాథ్, కనకయ్య, ఏరియా స్టోర్స్ ఇంజినీర్ ప్రకాశ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు నిల్వ చేసుకునే సెలవుల సంఖ్య పెంపు

ఇల్లెందు గ్రామీణం(సింగరేణి), న్యూస్‌టుడే: పదోవేతన ఒప్పందం ప్రకారం సెలవుల నిల్వ, జాతీయ పండుగ సెలవులపై సింగరేణి యాజమాన్యం అమలు ఉత్తర్వులు జారీ చేసింది. ఇటీవల యాజమాన్యం విడుదల చేసిన సర్క్యులర్ అన్ని ఏరియాలకు అందింది. వార్షిక సెలవులను 1952 నాటి గనుల చట్టం ప్రకారం కొనసాగుతుయని పేర్కొంది. 150 ఆర్జిత సెలవులు నిల్వ చేసుకోవచ్చనీ, ఏటా ఉద్యోగులు 15 ఆర్జిత సెలవుల్ని నగదుగా మార్చుకునే అవకాశం ఉంటుందని తెలిపింది. ఉద్యోగ విరమణ పొందిన వారికి, మరణించిన, స్వచ్ఛంద పదవీ విరమణ పొందిన వారికి 150 మించకుండా ఉన్న ఆర్జిత సెలవుల్ని ఇకనుంచి నగదుగా చెల్లిస్తారు. ఏడాదికి 15 చొప్పున పూర్తిస్థాయి వేతనం ఇచ్చే సిక్ లీవులు ఇస్తారు. వీటిని గరిష్ఠంగా 120 రోజుల వరకు నిల్వ చేసుకునే అవకాశం ఉంటుంది. ఏడాదికి 11 చొప్పున క్యాజువల్ లీవులు(సీఎల్) ఇస్తారు. ప్రస్తుతం విధానం ప్రకారం ఒక్కసారిగా వరుసగా నాలుగు రోజుల వరకు సీఎల్ మంజూరు చేస్తారు. అలవాటు ప్రకారం గైర్హాజరు కానివారికి మాత్రం ప్రత్యేక పరిస్థితుల్లో గరిష్ఠంగా ఏడు రోజులు సీఎల్ వాడుకోవచ్చు. ప్రస్తుతం ఉన్న జాతీయ పండుగ సెలవులు కొనసాగుతాయి. వీటితోపాటు అదనంగా అంబేడ్కర్ జయంతి సందర్భంగా ఏప్రిల్ 14న వేతనంతో కూడిన సెలవు, మరో వేతనంతో కూడిన ఐచ్ఛిక సెలవు సంక్రాంతి, రంజాన్, క్రిస్మస్‌లకు లభిస్తుంది. యాజమాన్యం జారీ చేసిన ఉత్తర్వులతో 2018 జనవరి నుంచి కొత్తగా లభించే ఆర్జిత, సిక్‌లీవుల నిల్వ సామర్థ్యం ప్రకారం కార్మికులు అదనంగా మరో పది చొప్పున దాచుకునే అవకాశం ఉంటుంది.



పీఆర్‌టీయూ దైనందిని, కాలమానిని ఆవిష్కరిస్తున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



టీపీటీఎఫ్ కాలమానిని ఆవిష్కరించిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.మనోహర్‌రాజు



టీఎస్‌టీయూటీఎఫ్ దైనందిని, కాలమానిని ఆవిష్కరిస్తున్న జిల్లా కలెక్టర్ డీఎస్ లోకేశ్‌కుమార్

పీఆర్‌టీయూ దైనందిని, కాలమానిని ఆవిష్కరణ

ఖమ్మం విద్యావిభాగం, న్యూస్‌టుడే: పీఆర్‌టీయూ నూతన సంవత్సరం దైనందిని, కాలమానిని సోమవారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆవిష్కరించారు. రాష్ట్రంలో బలమైన ఉపాధ్యాయ సంఘంగా ఉన్నందును పీఆర్‌టీయూ నాయకులు విద్యారంగం బలోపేతానికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు కేవీఎస్ చలపతిరావు, అసోసియేట్ అధ్యక్షుడు మోత్కూరు మధు, జిల్లా నాయకులు వై.వెంకటేశ్వరరావు, సైదయ్య, రత్నకుమార్, సాంబశివరావు, సోమ్లా తదితరులు పాల్గొన్నారు.

టీపీటీఎఫ్ ఆధ్వర్యంలో..

తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ నూతన సంవత్సర దైనందిని, కాలమానిని జిల్లా కార్యాలయంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.మనోహర్‌రాజు ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.విజయ్, రాష్ట్ర కౌన్సిలర్లు పి.నాగిరెడ్డి, కె.నర్సింహారావు, కె.రవికుమార్, ఏ.రామారావు, జిల్లా కార్యదర్శులు ఎం.నాగిరెడ్డి, నాగేశ్వరరావు, శ్రీనివాసరావు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో..

టీఎస్‌యూటీఎఫ్ నూతన సంవత్సరం దైనందిని, కాలమానిని కలెక్టర్ కార్యాలయంలో జిల్లా పాలనాధికారి డీఎస్ లోకేశ్‌కుమార్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జీవీ నాగమల్లేశ్వరరావు, ఎన్.వీరబాబు, నాయకులు వెంకన్న, రంజాన్, సర్వర్‌బాబు, లక్ష్మినారాయణ, నాగేశ్వరరావు, రజబ్‌ఆలీ పాల్గొన్నారు.



డిసెంబరు నెలలో అధికోత్పత్తి: జీఎం

కొత్తగూడెం (సింగరేణి), న్యూస్‌టుడే: డిసెంబరు నెలలో కొత్తగూడెం ఏరియా అధికోత్పత్తిని సాధించినట్లు ఏరియా జీఎం కేవీ రమణమూర్తి తెలిపారు. సోమవారం ఆయన ఉత్పత్తి, రవాణా వివరాలను అందించారు. డిసెంబరులో 10,18,992 టన్నుల బొగ్గను ఉత్పత్తి చేసినట్లు వివరించారు. 10,01,576 టన్నుల బొగ్గను రవాణా చేశామన్నారు. డిసెంబరు నెలలో రైలు ద్వారా మొత్తం 238 ర్యాకులను రవాణా చేశామని, కొత్తగూడెం ఏరియాలో ఇది రికార్డు అని పేర్కొన్నారు. అధికోత్పత్తిని, అధిక మొత్తం బొగ్గను రవాణా చేసిన నేపథ్యంలో కార్మికులకు, సహకరించిన అధికారులకు అభినందనలు తెలిపారు.

ఎస్‌ఎల్‌పీ పదోన్నతుల పత్రాలు అందజేసిన జీఎం

ఇల్లెందు గ్రామీణం(సింగరేణి), న్యూస్‌టుడే: ఏరియాలోని కార్మికులకు సర్వీసు లింక్డ్ పదోన్నతులకు సంబంధించిన పత్రాలను జీఎం కందుకూరి లక్ష్మీనారాయణ సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..2018 నాటికి ఉపరితలంలో 8సంవత్సరాలు సర్వీసును పూర్తిచేసిన కార్మికులకు యాజమాన్యం ఎస్‌ఎల్‌పీ పదోన్నతులను కల్పించినట్లు పేర్కొన్నారు. అన్ని గనుల్లో, విభాగాల్లోని కార్మికులకు పత్రాలను పంపిణీ చేయనున్నట్లు ప్రతీ కార్మికుడు ఈ పత్రాలను తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎస్వోటూ జీఎం మల్లెల సుబ్బారావు, పీఎం లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. అంతకు ముందు 21 ఇంక్లైన్ గని కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకల కేక్‌ను జీఎం అధికారులతో కలిసి కట్ చేశారు. కార్యక్రమంలో అధికారులు శ్రీనివాసరావు, సాయిప్రసాద్, శ్రీహరి, బి.వెంకటేశ్వర్లు, కీర్తి రమేశ్ పాల్గొన్నారు.

రుగ్మతల నివారణకు సంజీవని యోగా

కొత్తగూడెం(సింగరేణి): మానసిక, శారీరక రుగ్మతలకు యోగా సంజీవనిలా పనిచేస్తుందని సింగరేణి డైరెక్టర్లు బి.భాస్కర్‌రావు, ఎస్.చంద్రశేఖర్, ఎస్.శంకర్ అన్నారు. మానవ వనరుల విభాగం జీఎం ఎస్‌వీఎస్‌ఎస్ రామలింగేశ్వరుడు ఆధ్వర్యంలో సోమవారం నుంచి మూడు నెలలపాటు ప్రధాన కార్యాలయంలోని కొత్త సమావేశ మందిరంలో యోగా శిక్షణ తరగతులను ప్రారంభించారు. ప్రతిరోజు సాయంత్రం 5గంటల నుంచి 7దాకా ఈ యోగా ధ్యాన శిక్షణ ఉంటుంది. తరగతుల ప్రారంభం సందర్భంగా డైరెక్టర్లు మాట్లాడుతూ సంస్థ ఛైర్మన్ శ్రీధర్ ఆదేశాల మేరకు ప్రవేశపెట్టిన యోగా సింగరేణిలో మంచి ఫలితాలను అందిస్తోందన్నారు. మనుషుల్లో ఒత్తిడులను అధిగమించేందుకు ఎంతో ఉపయోగపడుతోందన్నారు. యోగా ధ్యాన శిక్షకులు మార్తాండ, విజయలక్ష్మి, శ్రీనివాసరాజు, బాబూరావు పాల్గొన్నారు.

అత్యధిక రవాణాతో నూతనోత్సాహం

టేకులపల్లి(ఇల్లెందుపట్టణం), న్యూస్‌టుడే: కోయగూడెం ఓసీపీలో ఒక్క షిఫ్టులోనే అత్యధిక బొగ్గు రవాణాతో కొత్త సంవత్సరం ప్రారంభంలోనే నూతనోత్సాహం నెలకొందని కేవోసీ పీవో వేణుగోపాల్ పేర్కొన్నారు. ఈ మేరకు కేవోసీలో సోమవారం అధికారులకు, కార్మికులకు అభినందన పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబరు 31న రెండో షిఫ్ట్ లోనే 4,671 టన్నుల బొగ్గు రవాణా లక్ష్యాన్ని సాధించారని తెలిపారు. ఇదే స్ఫూర్తితో అధికారులు, కార్మికులు సమష్టి కృషితో రక్షణతో నిర్దేశించిన లక్ష్యాన్ని సాధించాలని కోరారు. లక్ష్యసాధనకు కృషి చేసిన షిఫ్ట్ అండర్ ఎం.కోటేశ్వరరావుతోపాటు సిబ్బందిని ఏరియా జీఎం కందుకూరి లక్ష్మీనారాయణ అభినందించారు.

TENTH Social Studies

Globalisation

2 Marks Questions

Q: Why do Government try to attract more foreign investment?

A: More foreign investment helps in increasing the economic activities. This helps in employment generation. So the Government try to attract more foreign investment.

Q: Where do MNC's setup offices and factories for production? Give reason.

A: MNC's establish offices and factories for production near the markets or places where skilled and unskilled labours are available or where factors of production is available.

Q: What are the various ways in which countries can be linked?

A: The various ways in which countries can be linked are

★ The movement of goods, services, investment and technology.

★ The movement of people between countries in search of better income, better jobs, better education.

Q: The impact of globalisation has not been Uniform. Explain the statement.

A: ★ It is benifitted to rich persons in the urban areas.

★ Some large Indian companies emerged as MNCs.

★ Thousands of small producers closed their units and met losses.

★ Many employees lost their employment and workers saw their rights erode.

Q: Why do developed countries want developing countries to liberalise their trade and investment? What do you think should the developing countries in return?

A: ★ Developed countries want developing countries to liberalise their foreign trade and foreign investment.

★ So that MNC's owned by these developed countries can expand into developing countries.

★ Developed countries with huge wealth, which is greater than the budgets of many developing countries can influence the world trade balance.

Q: Appreciate the role of WTO in promoting Globalisation.

A: W.T.O. is playing a crucial role in promoting globalisation. It promotes global business and international trade. It is the process of rapid integration of the countries. It provides a global platform to the countries for smoother solution for their problems and to establish greater free trade agreements on goods, services and technology.

Q: MNCs provide better quality products. Do you agree?

A: MNCs setup offices and factories for production in regions where they can get cheap labour and other resources.

★ The production process is divided into small parts and spread out across the globe.

★ This is done so that the cost of production is low and the MNC's can earn greater Profits giving quality products.

Q: What is the difference between foreign trade and foreign investment?

A: **Foreign trade:** It is any kind of trade (exports & imports) with other countries of the world.

Foreign investment: Private capital investment by firms of one country into those of another country is called foreign investment.

Q: What are the problems being faced by the small producers and workers by the impact of Globalisation? (2 Marks)

A: The MNC place orders for production with small producers. The products produced are sold by the MNCs under their own brand names. The MNC's have tremendous power to determine manufacturing conditions for the local producers. The History has shown the most of the local producers have failed to compete with the MNC's. So, either they have sold their units to the MNC's or have been wiped off.

ప్రతిభ

What was the previous name of WTO?

Q: Nearly all major multi nationals are American, Japanese or European such as Nike, Coca-Cola, Pepsi, Honda, Nokia. Can you guess why?

A: To start a MNC, enormous wealth is required. Only developed countries like the above can start MNC's as their wealth sometimes exceeds the entire budget of the developing countries. They are financially strong. So most of the MNC's are from America, Europe and Japan.

4 Marks Questions

Q: How has liberalisation of trade and investment policies helped the globalisation process?

A: ★ Liberalisation of trade and investment helped the Globalisation process.

★ Its policies removed many barriers and restrictions in Industrialisation.

★ Establishment of MNCs accelerated the globalisation.

★ Quality of goods increased

★ Goods and services availability is greatly increased throughout the world.

★ Due to liberalisation of trade and investment policies transport system developed well.

★ Mobile Phones, internet and computer facilities developed well.

★ We can access any information with low cost internet facilities within seconds.

Q: What were the reasons for putting barriers to foreign trade and investment by the Indian Government? Why did it wish to remove these barriers?

A: ★ To protect the producers within the country from foreign competition.

★ Industries were just coming up, with foreign competition they may not survive.

★ Foreign investment may be influence our economy.

★ Our goods quality is less than compare to foreign goods.



Writer:
K. Srinivasa Rao
Subject Expert

★ Around 1991, Indian government decided that the time had come for foreign competition.

★ It believed that competition would improve our goods quality.

★ Foreign technology help for us.

★ So it wished to removed these barriers.

Q: Globalisation will continue in the future. Can you imagine what the world would be like twenty years from now? Give reasons for your answer.

A: After 20 years the world would undergo a positive change with the features of the following.

★ Improved quality of products

★ More access to information technology

★ Healthy competition

★ Better living standards

★ Increased volume of output, income and employment.

The above changes are going to happen because-

★ Human resources are plenty.

★ Enterpreneurship will grow.

★ Domestic markets of all major countries will experience growth.

★ All major countries will have a broad resource and Industrial base.

Q: Elsewhere we read what may be development for one may be destructive for others. The setting of SEZs has been opposed by some people in India. Find out who are these people why are they opposing it.

A: ★ What may be development for one may be destructive for others.

★ The setting of Special Economic zones has been opposed by some people.

★ SEZs need not pay taxes for first five years

★ SEZs have flexible labour laws.

★ They have world class facilities

★ People are against SEZs as many companies which setup SEZs are not functioning well.

★ They were provided exemptions at the expense of other companies.

Q: How is information technology connected with globalisation? Would globalisation have been possible without the expansion of IT?

A: Information and communication technology has played a major role in spreading out production of service across countries.

★ The development in IT in the areas of computers Tele communications, internet have been changing rapidly.

★ Internet also allows us to send instant e -mail and talk across the world at negligible costs.

★ With the help of IT, Globalisation able to integrate of one's country's economy with world economy.

★ Globalisation would not have been possible without expansion of IT.

Q: Supposing you find two people arguing: One is saying that globalisation has hurt our country's development. The other is telling globalisation is helping India develop. How would you respond to these arguments?

A: Positive Impact

1) Increases in the volume of trade in goods and services.

2) Inflow of private foreign capital and export orientation of the economy.

3) Increases the volume of out put, income and employment

Negative impact

1) It may not help in achieving sustainable growth

2) It may lead to aggravation of income inequalities within countries.

3) Whatever may be the negative impacts of the globalisation I feel that it has now become a process which is catching the fancy of more and more nations. Hence we must become ready to accept globalisation with grace and also maximise economic gains from the world market.

1 Mark Questions

Q: What is Globalisation?

A: Globalisation is a major change that occurred across the globe in the late 20th century. This has political, cultural as well as economic dimensions.

Q: What is Arab spring?

A: Tunisia, Egypt were influenced by each other's revolutions and uprooting of dictators. This was called Arab spring in the media.

Q: Would you say Ford motors is an MNC? Why?

A: Yes, we can say Ford motors is an MNC, because its production units have spread over 26 countries of the world. This is the most important feature of an MNC.

Q: What was the previous name of WTO?

A: The previous name of WTO was GATT (General Agreement on Trade and Tariff)

Q: When was the W.T.O established?

A: The W.T.O was established on 01.01.1995

Q: How many countries are currently the members of the W.T.O.?

A: The W.T.O has 159 member countries as on 2.3.2013

Q: What is tariff?

A: A tax on a duty on imports which can be levied on physical units is called tariff.

Q: What is Privatisation?

A: Privatisation means encouraging private sector and discouraging public sector.

Q: Where is the Headquarters of W.T.O?

A: It is in Geneva - Switzerland.

Q: What is meant by MNC?

A: An MNC is a Multi National Corporation, owns and controls production in more than one nation.

Q: What is liberalisation?

A: Removing barriers or restrictions set by the Government is known as liberalisation.

Q: Why was World Trade Organisation setup?

A: The World Trade Organisation was setup to liberalise international trade.

Q: Define Economic reforms of New Economic Policy 1991.

A: The Economic Reforms of NEP 1991 was called liberalisation of trade and business.

Q: Expand I.B.R.D. and S.E.Z and IMF.

A: I.B.R.D: International Bank for Reconstruction and Development.

S.E.Z: Special Economic Zone

IMF: International Monetary Fund

Q: What is outsourcing?

A: Outsourcing means going out to a source outside the company to buy regular service.

Q: State the new strategies of New Economic Policy.

A: 1) Liberalisation

2) Privatisation

3) Globalisation

Q: Write any two impacts of liberalisation and globalisation in India?

A: 1) There are better services in communication sector.

2) Many food processing companies have taken over the market.

టీఆర్‌టీ-2017

తెలుగు (కంటెంట్)

ప్రతిభ

తెలుగు సాహిత్యంలో చాలా ఉద్యమాలు వెలువడ్డా ఎక్కువగా కవిత్వోద్యమాలు సాహిత్యాన్ని ప్రభావితం చేశాయి. ఉద్యమం అంటే తీవ్రమైన ప్రయత్నం. ఇది కార్యరూపంగా కూడా ఉంటుంది. ఆధునిక ఉద్యమాల్లో జాతీయోద్యమం, భావ కవిత్వోద్యమాలు సమాంతరంగా కొనసాగాయి.

‘కిన్నెరసాని’ ఎవరి ఊహా ప్రేయసి ...?

జాతీయోద్యమ కవిత్వం

దీన్నే స్వాతంత్ర్యోద్యమం అంటారు. ‘అందరూ ఒక్కటే’ అనే భావమే జాతీయత. ఈ ఉద్యమం దేశభక్తితో కూడింది. ఆంగ్లేయుల పాలనకు వ్యతిరేకంగా, స్వాతంత్ర్య కాంక్షకు ప్రతిబింబంగా జాతీయోద్యమం ప్రారంభమైంది. దీనికి అనుగుణంగా తెలుగు కవులు తమ కలాలను ఝుళిపించి ‘మేము సైతం’ అన్నారు. తమ పాటలు, కావ్యాల ద్వారా ప్రజలను జాగృతపరిచారు. దేశభక్తిని రగిలించారు.

‘భరత ఖండంబు చక్కని పాడియావు
హిందువులు లేగదూడలై ఏడ్చుచుండ
తెల్లవారను గడుసరి గొల్లవారు
పితుకుచున్నారు మూతులు బిగియగట్టి’

అనే చిలకమర్తి వారి పద్యం తెలుగువారిని ఉద్రేకపరిచింది. ఇందులో ఆంగ్లేయుల దోపిడీని అందరికీ అర్థమయ్యేలా వెల్లడించారు. చిలకమర్తివారే జైలుకు వెళ్లడం మాతృభక్తికి నిదర్శనమంటూ - ‘చెరసాలల్ పృధుచంద్రశాలలెయగున్... ’ అని చాటారు. రాయప్రోలు సుబ్బారావు దేశభక్తితో కూడిన పద్యాలు, గేయాలు ఎన్నో రాశారు. ఆంధ్రావళి, జడకుచ్చులు లాంటి రచనలు చేసి ‘కోకిలస్వామి’ అనిపించుకున్నారు. రాయప్రోలు వారి...

‘ఏ దేశమేగినా ఎందుకాలిడిన
ఏ పీఠమెక్కినా ఎవ్వరెదురైన
పొగడరా నీ తల్లి భూమి భారతిని
నిలుపరా నీ జాతి నిండు గౌరవము’

గేయం నేటికీ ప్రచారంలో ఉంది.

తుమ్మల సీతారామమూర్తిని ‘మహాత్ముడి ఆస్థాన కవి’ అంటారు. ‘తెనుగులెంక’ (లెంక అంటే సేవకుడు) అనే బిరుదు సంపాదించారు. వీరి ‘రాష్ట్ర గానం’, ‘మహాత్మకథ’, ‘ధర్మజ్యోతి’ లాంటి రచనలు స్వాతంత్ర్యోద్యమానికి ఊపిరినిచ్చాయి.

జాతీయోద్యమంలో అంటరానితనం నిర్మూలన, ఖాదీ ఉద్యమం, ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా, మద్యపాన నిషేధం లాంటివి అంతర్భాగాలయ్యాయి. వీటి గురించి తెలుగు కవులు ప్రచారం చేశారు. అంటరానితనాన్ని తీవ్రంగా నిరసిస్తూ మంగిపూడి వేంకటశర్మ ‘నిరుద్ధ భారతం’ రాశారు. అస్పృశ్యతపై రాసిన తొలి ఖండ కావ్యమిది. విశ్వనాథ, తుమ్మల, దాశరథి, వానమామలై వరదాచార్యులు, పుట్టపర్తి నారాయణాచార్యులు... ఇలా ఎందరో తమ కలాలతో ఆంగ్లేయులపై నిప్పులు కురిపించారు.

‘మాతలకు మాత సంకల సంపత్సమేత
మా భరతమాత’

అన్న జాషువా ‘బాపూజీ’, ‘నేతాజీ’ లాంటి ఖండ కావ్యాలే కాకుండా, ‘గబ్బిలం’ సగమంతా దేశభక్తిని చాటేదే. గడియారం వేంకటశేషశాస్త్రి ‘శివభారతం’, దుర్భాక రాజశేఖర శతావధాని ‘రాణా ప్రతాపసింహ’, విశ్వనాథ ‘ఝాన్సీలక్ష్మి’ ఆ రోజుల్లో ఉత్తేజపరిచాయి. ‘జాతీయ గేయ కవిసార్వభౌమ’గా పేరొందిన గరిమెళ్ల సత్యనారాయణ రాసిన ‘మాకొద్దీ తెల్లదొరతనము దేవా..’ అనే 120 పంక్తుల గేయం ఆంగ్లేయులను గడగడలాడించింది. తెలుగువారిని ఉద్రేకపరిచింది. ఉన్నవ లక్ష్మీనారాయణ - మాలపల్లి, వట్టికోట ఆళ్వారుస్వామి - ప్రజల మనిషి, మహీధర రామమోహనరావు - కొల్లాయి గట్టితేనేమి, వేంకట పార్వతీశ కవులు - మాతృ మందిరం... మొదలైన నవలలు స్వాతంత్ర్య పోరాటానికి సమాయత్తం చేశాయి. దామరాజు పుండరీకాక్షుడు రాసిన ‘స్వరాజ్యసోపానాలు’, ‘గాంధీ మహోదయం’, కొప్పరపు సుబ్బారావు రాసిన ‘రోషనార’, వేదం వెంకట్రాయశాస్త్రి రాసిన ‘ప్రతాపరుద్రీయం’ లాంటి నాటకాలు మరింత దేశభక్తికి తోడ్పడ్డాయి. శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి, గోపీచంద్, గంగినేని వెంకటేశ్వరరావు, బొల్లిముంత శివరామకృష్ణ, నెల్లూరి కేశవస్వామి మొదలైన వారంతా తమ కథల ద్వారా చైతన్యం కలిగించారు. కనుపర్తి వరలక్ష్మమ్మ ‘గాంధీ దండకం’ రాస్తే మంగిపూడి ‘గాంధీ శతకం’ రాశారు. గాంధీపై వచ్చినంత కవిత్వం మరో నాయకుడిపై రాలేదు. జాతీయ పతాకం, రాట్నం కవితా వస్తువులయ్యాయి. జాతీయ పతాకాన్ని తెలుగువాడైన పింగళి వెంకయ్య రూపొందించడం గర్వకారణం. గురజాడ ‘దేశభక్తి’ గేయం అంతర్జాతీయ గేయంగా ప్రశంసలు పొందింది.

జాతీయోద్యమ కవిత్వంపై ఆచార్య మద్దూరి సుబ్బారెడ్డి అక్షరాలా పరిశోధన చేసి, గ్రంథం వెలువరించారు. ఆంధ్ర రాష్ట్రోద్యమం, తెలంగాణ సాయుధ పోరాటం జాతీయోద్యమంలో భాగంగానే భావించాలి.



రచయిత
ద్వానా శాస్త్రి
విషయ నిపుణులు

భావ కవిత్వోద్యమం

ఆంగ్లంలోని కాల్పనికోద్యమం భావ కవిత్వ ఉద్యమానికి మూలం. ఫ్రాన్స్, జర్మనీ, ఇంగ్లండ్ దేశాల్లో దీని ప్రభావం బాగా ఎక్కువ. ‘లిరికల్ పొయెట్రీ’ పేరు కూడా భావ కవిత్వానికి వాడుతున్నారు. భావ కవిత్వానికి ఆ పేరు పెట్టిన వారు గాడిచర్ల హరిసర్వోత్తమరావు. ఈ కవిత్వం 1910 లో ప్రారంభమై దాదాపు 1935 వరకు కొనసాగింది. ఆంగ్ల కవులైన జాన్సన్, షెల్లీ, వర్డ్స్‌వర్త్, కీట్స్, బైరన్, షేక్స్పియర్‌ల ప్రభావం తెలుగు కవులపై బాగా ఉంది. ‘భావ కవిత్వం’ అనే పేరుపై వాదోపవాదాలు జరిగాయి. భావం లేని కవిత్వం ఉండదు కదా! ఇందులో అస్పష్టత ఎక్కువ కాబట్టి ‘అభావ కవిత్వం’ అంటే సముచితంగా ఉంటుందన్నారు. ‘వస్తువు, భావం, భాషలలో భావానికే ప్రాధాన్యం ఎక్కువ కాబట్టి భావ కవిత్వం అనే పేరు సమంజసమే’ అన్నారు సి. నారాయణరెడ్డి.

భావ కవిత్వ లక్షణాలు:

★ ప్రకృతి ప్రీతి ★ ప్రణయారాధన
★ స్వేచ్ఛా ప్రయత్నం ★ ఆత్మాశ్రయరీతి
★ అపూర్వత లేదా అద్భుతతత్వం

డా. సి. నారాయణరెడ్డి ‘ఆధునికాంధ్ర కవిత్వం - సంప్రదాయములు - ప్రయోగములు’ అనే సిద్ధాంత వ్యాసంలో దేశభక్తి కవిత్వం - సంఘ సంస్కరణ కవిత్వం - స్మృతి కవిత్వం అనేవి కూడా చేర్చారు.

భావ కవిత్వంలో ప్రణయ తత్వానికే పెద్దపీట. ఇది ప్రబంధాల్లోని శృంగారం లాంటిది కాదు. భావ కవిత్వం ఉదాత్త ప్రణయానికి ప్రాధాన్యంతో వెలువడింది. స్త్రీని ఒక ఆరాధ్య దేవతగా భావిస్తారు. ప్రేయసిగా ఆదరిస్తారు. సహచరిగా గౌరవిస్తారు. రాయప్రోలు సుబ్బారావు ‘తృణకంకణం’ కావ్యంతో భావ కవిత్వం మొదలైంది. ఈయన ‘అమలిన శృంగార సిద్ధాంతం’ ప్రతిపాదించారు. ఇందులో శారీరకమైన ఆకర్షణ కంటే స్నేహ మాధుర్యం ఎక్కువ. సంయోగ శృంగారంలో కంటే వియోగ శృంగారంలో పరవశిస్తారు. ఇందులో ఆత్మాశ్రయత్వం ఉంటుంది. ఒక్కొక్క కవి ఒక్కొక్క ఊహా ప్రేయసిని ఊహించుకుంటాడు.

దేవులపల్లి కృష్ణశాస్త్రి - ఊర్వశి
నాయని సుబ్బారావు - వత్సల
అడవి బాపిరాజు - శశికళ
శివశంకరశాస్త్రి - హృదయేశ్వరి
విశ్వనాథ - కిన్నెరసాని

దేవులపల్లి కృష్ణశాస్త్రిపై ఆంగ్ల కవి షెల్లీ ప్రభావం ఎక్కువ. అందుకని ఆయన్ను ‘ఆంధ్రా షెల్లీ’ అంటారు. ‘కృష్ణపక్షం’లో ఆత్మాశ్రయత్వం ఎక్కువ. కవి తన అనుభవాలను, కోరికలను, బాధలను నిర్భయంగా ప్రకటిస్తాడు. భావకవిత్వంలో దేశభక్తి, స్మృతి కవిత్వాలకు చెందినవి ఉంటాయనడానికి మచ్చుకి కొన్ని: విశ్వనాథ - వరలక్ష్మీ త్రిశతి, ఆంధ్రప్రశస్తి, దువ్వూరి రామిరెడ్డి - భగ్న హృదయం, నాయని సుబ్బారావు - మాతృ గీతాలు.

భావకవులు కొత్త భావచిత్రాలు ప్రయోగించి భావ నవ్యత తీసుకువచ్చారు. ‘రేయి కడుపున చీకటి ఛాయవోలె’ అనేది ఇలాంటి భావ చిత్రమే. కొత్త పదబంధాలు సృష్టించారు. మూగకనులు - మంచుమంట - లేత గుసగుసలు - వలపుటాకలి మొదలైనవి.

భావ కవిత్వంపై ప్రతి విమర్శ ఎక్కువగా వచ్చింది. ఇది కవి సొంత గోడు అన్నారు. అస్పష్టత హద్దులు మీరిందన్నారు. ఏడుపుగొట్టు కవిత్వం అన్నారు. భావకవిత్వం ‘అంధానుకరణ’ తప్ప ఏమీలేదన్నారు. అక్కిరాజు ఉమాకాంతం అనే పండితుడు ‘నేటికాలపు కవిత్వం’ అనే పుస్తకంలో భావ కవిత్వంపై దుమ్మెత్తి పోశారు. భావ కవిత్వం ‘పులుముడు కవిత్వం’గా నిరసించారు. ఇంత వ్యతిరేకత వెలువడినా ఆధునిక కవిత్వంలో భావ కవిత్వం ఒక వినూత్నరీతిగా నిలదొక్కుకుంది. ‘కొత్తపాతల మేలు కలయికతో సంప్రదాయ ప్రయోగముల సముచిత మేళనముతో తెలుగునాట వెలుగులు చిమ్మినదీ భావకవిత్వము’ అని సినారె ప్రకటించారు.

జాతీయోద్యమంలో వెలువడిన గీతాలు, కవులు

★ శ్రీగాంధీ నామం మరువాం మరువాం
సిద్ధము జైలుకు వెరువాం వెరువాం
- దామరాజు పుండరీకాక్షుడు

★ కొల్లాయిగట్టితేనేమి? మాగాంధి
కోమటై పుట్టితేనేమి?
- బసవరాజు అప్పారావు

★ గాంధీలాలీ మోహన గాంధీ లాలీ
కరుణాసాంద్రా మోహన దాస
- కనుపర్తి వరలక్ష్మమ్మ

★ దండాలు దండాలు భారతమాత
అవి అందుకొని దీవించు భారతమాత
- వడ్డాది సీతారామాంజనేయ కవి

★ జండాయెత్తర - జాతికి ముక్తిర
నిండగు శక్తిర - నిల్పర కీర్తి
- గురజాడ రాఘవశర్మ

★ పరదేశీయులు తొలగండి
ఈ భారతదేశం మా దేశం
- వానమామలై వరదాచార్యులు

భావ కవిత్వంలో వెలువడిన ముఖ్యమైన కావ్యాలు

రాయప్రోలు సుబ్బారావు	తృణకంకణం, కష్టకవుల, వనమాల
దేవులపల్లి కృష్ణశాస్త్రి	కృష్ణపక్షం, ఊర్వశి, ప్రవాసం
నాయని సుబ్బారావు	సౌభద్రుని ప్రణయయాత్ర
వేదుల సత్యనారాయణశాస్త్రి	దీపావళి
నండూరి సుబ్బారావు	యెంకి పాటలు
విశ్వనాథ సత్యనారాయణ	కిన్నెరసాని పాటలు
దువ్వూరి రామిరెడ్డి	కృషీవలుడు, వనకుమారి
పింగళి, కాటూరి	సౌందరనందం
వేంకట పార్వతీశ కవులు	ఏకాంత సేవ

భావకవులు - వారి ముఖ్యమైన కవిత్వ పంక్తులు

దేవులపల్లి కృష్ణశాస్త్రి	‘ఆకులో ఆకునై పూవులో పూవునై .....’ ‘నవ్వింపోదురుగాక నాకేటిసిగ్గు’ ‘నా మరణశయ్య పరచుకున్నాను నేనె’
నాయని సుబ్బారావు	‘దైవతమ నీవు, నీదు ప్రత్యక్షమునకు గడియలెంచుచునుండు భక్తుడను నేను’
నండూరి సుబ్బారావు	‘గుండె గొంతుకలోన కొట్లాడుతాదిరా కూకుండనీదు కూసింతసేపు’
బసవరాజు అప్పారావు	‘కోకిలా కోకిలా కూయబోకే గుండెలు బద్దలు చేయబోకే’
రాయప్రోలు సుబ్బారావు	‘సరససాంగత్య సుఖవికాసములకన్న దుస్సహ వియోగభారమెమధురము సకియ’
గురజాడ అప్పారావు	‘ప్రేమనిచ్చిన ప్రేమ వచ్చును ప్రేమనిలిపిన ప్రేమనిలుచును’
విశ్వనాథ సత్యనారాయణ	‘జలజలా పొంగింది - బిలబిలా నడిచింది పరికిణీతొక్కాడు పదియేళ్ళకన్నిలా’

అభ్యాస ప్రశ్నలు

1. ‘చెరసాలల్ పృధు చంద్రశాలలె యగున్ ....’ అన్నదెవరు?
1) రాయప్రోలు 2) గరిమెళ్ల
3) చిలకమర్తి 4) మంగిపూడిశర్మ

2. ‘మహాత్ముడి ఆస్థాన కవి’గా పేరుగాంచింది ఎవరు?
1) తుమ్మల సీతారామమూర్తి 2) జాషువా
3) విశ్వనాథ 4) గురజాడ

3. ‘జాతీయ గేయ కవిసార్వభౌమ’ ఎవరు?
1) వానమామలై వరదాచార్యులు 2) విశ్వనాథ
3) దాశరథి 4) గరిమెళ్ల

4. ‘నిరుద్ధ భారతం’ రాసిన కవి ఎవరు?
1) కుసుమ ధర్మన్న 2) బోయి భీమన్న
3) మంగిపూడి వేంకటశర్మ 4) ఎవరూకాదు

5. కనుపర్తి వరలక్ష్మమ్మ రచన ఏది?
1) గాంధీ దండకం 2) గాంధీ నాటకం
3) బాపూజీ కావ్యం 4) నేతాజీ కావ్యం

6. ‘కొల్లాయి గట్టితేనేమి మా గాంధి కోమటై పుట్టితేనేమి’ రాసినవారు?
1) బసవరాజు అప్పారావు
2) తుమ్మల సీతారామమూర్తి
3) జాషువా 4) కాళోజీ

7. ‘జాతీయోద్యమ కవిత్వం’పై సిద్ధాంత గ్రంథం రాసిందెవరు?
1) రాయప్రోలు 2) మద్దూరి సుబ్బారెడ్డి
3) జి.ఎన్. రెడ్డి 4) ఆరుద్ర

8. ‘శ్రీగాంధి నామం మరువాం మరువాం ...’ అనే గేయం రచించిన కవి ఎవరు?
1) దామరాజు పుండరీకాక్షుడు 2) గరిమెళ్ల
3) వడ్డాది సీతారామాంజనేయ కవి 4) ఎవరూకాదు

9. భావ కవులపై ఏ ఆంగ్ల కవి ప్రభావం ఉంది?
1) షెల్లీ 2) కీట్స్ 3) వర్డ్స్‌వర్త్ 4) అందరూ

10. ‘అమలిన శృంగార సిద్ధాంతం’ అంటే ఏమిటి?
1) దాంపత్య శృంగారం
2) దేవతా స్త్రీల శృంగారం
3) స్నేహపూర్వకమైన శృంగారం
4) వియోగ శృంగారం

11. భావ కవిత్వపు కాలం ఏది?
1) 1910–25 2) 1910–35
3) 1915–35 4) 1900–25

12. ‘శశికళ’ ఎవరి ఊహా ప్రేయసి?
1) దేవులపల్లి 2) విశ్వనాథ
3) అడివి బాపిరాజు 4) ఎవరూకాదు

13. ‘గుండె గొంతుకలోన కొట్లాడుతాదిరా ....’ అన్న కవి రాసిన కావ్యం ఏది?
1) యెంకి పాటలు 2) నీలగిరి పాటలు
3) కిన్నెరసాని పాటలు
4) బసవరాజు గేయ సంపుటి

14. భావ కవిత్వంలోని కొత్త పదబంధానికి ఉదాహరణ ఏది?
1) మంచుమంట 2) వలపుటాకలి
3) మూగకనులు 4) అన్నీ

15. ‘నేటి కాలపు కవిత్వం’ రచించిందెవరు?
1) సి. ఆర్. రెడ్డి 2) దేవులపల్లి
3) అక్కిరాజు 4) రాళ్లపల్లి అనంతకృష్ణశర్మ

సమాధానాలు

1–3	4–3	7–2	10–3	13–1
2–1	5–1	8–1	11–2	14–4
3–4	6–1	9–4	12–3	15–3.

మీ అభిప్రాయాలు పంపాల్సిన మెయిల్ ఐడీ...
pratibhadesk@eenadu.net

కళ తప్పింది..

➡ టీఆర్‌టీలో దక్కని చోటు
➡ ఏళ్ల తరబడి ఎదురుచూపులు
➡ పాఠశాలల్లో భర్తీకి నోచని ఆర్ట్ క్రాఫ్ట్ ఉపాధ్యాయుల పోస్టులు



బోధిస్తున్న క్రాఫ్ట్ ఉపాధ్యాయురాలు

మ్యూజిక్, డ్రాయింగ్, డ్యాన్స్, క్రాఫ్ట్ పోస్టులు ఇలా...

సంగీతం (మ్యూజిక్) పోస్టులు: 6
ఖాళీలు: 3
నృత్యం(డ్యాన్స్): 2
ఖాళీ: 1
చిత్రలేఖనం (డ్రాయింగ్): 6
ఖాళీ 5.
క్రాఫ్ట్: 40
ఖాళీలు 12

పాల్వంచ సాంస్కృతికం, న్యూస్‌టుడే

పిల్లల్లో సృజనాత్మకతను పెంచి, జ్ఞాపక శక్తిని మెరుగుపరచటంలో కళలు కీలక పాత్ర పోషిస్తాయి. వీటిలో ప్రావీణ్య సంపాదించటం ద్వారా పిల్లలు అన్ని రంగాల్లో రాణించే అవకాశం ఉంటుంది. ఇలాంటి కోర్సుల పట్ల ఆసక్తి ఉన్నా నేర్పించే వారు కరవయ్యారు. ప్రధానంగా ప్రభుత్వ పాఠశాలల్లో ఈ సమస్య తీవ్రంగా ఉంది. మరోపక్క ఈ కోర్సులు చేసిన చాలామంది నిరుద్యోగులు మనోవేదనకు గురవుతున్నారు. అవిభాజ్య ఖమ్మం జిల్లాలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో మ్యూజిక్, డ్యాన్స్, డ్రాయింగ్, క్రాఫ్ట్ ఉపాధ్యాయుల పోస్టుల భర్తీలో ప్రభుత్వం మొండిచెయ్యి చూపింది. వృత్తిని విద్యగా మార్చుకొని జీవించే అవకాశం ఉన్న సబ్జెక్టు కొంతకాలంగా నిర్లక్ష్యానికి గురవుతోంది. ఉన్నత పాఠశాలల్లో ఈ పోస్టులు ఏళ్లుగా భర్తీకి నోచుకోవటం లేదు. ఓ వైపు రాష్ట్ర ప్రభుత్వం టీఆర్‌టీ రూపంలో ఉద్యోగ ప్రకటన జారీ చేసినా అయితే ఆర్ట్, క్రాఫ్ట్ పోస్టులు ప్రకటించకపోవటంతో 'కళ' తప్పింది.

ఉమ్మడి జిల్లాలో పాఠశాలలు.. విద్యార్థులు

ప్రాథమిక పాఠశాలలు: 2,111
విద్యార్థులు 96,351
ప్రాథమికోన్నత : 565
విద్యార్థులు: 52,879
ఉన్నత పాఠశాలలు: 368
విద్యార్థులు 34,591

భర్తీకి నోచుకోని పోస్టులు

1989 నుంచి ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని మ్యూజిక్, డాన్స్, డ్రాయింగ్, క్రాఫ్ట్ పోస్టులు భర్తీ చేయటం లేదు. మొత్తం 54 పోస్టులకు 33 మంది ఆయా పాఠశాలల్లో పనిచేస్తున్నారు. 21 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. దీంట్లో చాలా మంది ఉద్యోగ విరమణ పొందారు. అయినప్పటికీ ప్రభుత్వం వీటి భర్తీలో నిర్లక్ష్యం వహిస్తుంది. దీంతో కళను నమ్ముకొని జీవనం సాగించే వారి పరిస్థితి దారుణంగా తయారైంది. మానసిక ఉల్లాసాన్నందించే మ్యూజిక్, డాన్స్... కుంచె పట్టి మనసు పెడితే జీవం ఉట్టిపడేలా చిత్రాలను గీసే బతుకులు చిక్కశల్యమవుతున్నాయి. వృత్తి ఉన్నా ఆకలి బాధలు తీరడం లేదు. ప్రభుత్వ కొలువుల కోసం ఎదురుచూస్తున్న వారి ఆశలు అడియాశలుగానే మిగలనున్నాయి. 2015లో తాత్కాలిక పద్ధతిలో 100 మందిపైగా విద్యార్థులున్న ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో 24 మంది డ్రాయింగ్, క్రాఫ్ట్ ఉపాధ్యాయులను తీసుకోవడం జరిగింది. అప్పటినుంచి మళ్లీ పోస్టులను భర్తీ చేయలేదు.

కళలు అంతరిస్తాయేమో...




అర్జున్ (డ్రాయింగ్ ఉపాధ్యాయుడు)

కళలను ప్రభుత్వం ఆదుకోవాలి. ఇప్పటికే కళాకారులు ఉపాధి లేక కూలీ పనులకు వెళ్తున్నారు. ఆధునిక ప్రపంచంలో సాంకేతిక పరిజ్ఞానం పెరిగిపోతోంది. నిమిషాల్లో చిత్రాలు, పెయింటింగ్ పనులు అయిపోతున్నాయి. రానున్న రోజుల్లో కళాకారులు కనిపించని పరిస్థితి నెలకొంది. ఈ పోస్టులు విద్యార్థులకు చాలా రకాలుగా ఉపయోగపడతాయి.

ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తాం: వాసంతి డీఈవో

పోస్టుల భర్తీ జరగడం లేదు. సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తాం. డ్రాయింగ్, డ్యాన్స్, మ్యూజిక్, క్రాఫ్ట్ పోస్టులు విద్యార్థులకు చాలా అవసరం.



పూజల్లో పాల్గొన్న భక్తులు



రామయ్యకు కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

భద్రాద్రి రామాలయంలో భక్తుల సందడి

భద్రాచలం, న్యూస్‌టుడే: భద్రాచలం రామాలయంలో సోమవారం స్వామివారు ముత్తంగి రూపంలో దర్శనమిచ్చారు. ముత్యాలతో పొదిగిన వస్త్రాలంకృతుడ్ని దర్శించుకున్న భక్తులు మురిసిపోయారు. తమకు కలిగిన భాగ్యానికి తన్మయులై జై శ్రీరామ్ అంటూ నీరాజనాలు పలికారు. ఆంగ్ల సంవత్సరాది కావడంతో హడావుడి కనిపించింది. క్యూలైన్లు కిటకిటలాడాయి. పాపికొండల యాత్రకు వెళ్లేవారు ఇక్కడ బస చేసి ఉదయాన్నే స్వామిని దర్శించుకునేందుకు రావడంతో మాడవీధులన్నీ సందడిగా మారాయి. ప్రధాన కోవెలలో సుప్రభాతం పలికిన అర్చకులు ఆరాధన చేసి అర్చనలు జరిపారు. క్షేత్ర విశిష్టతను వైదిక పెద్దలు ప్రవచించిన తీరుకు భక్తులు దాసోహమయ్యారు. కానుకలు సమర్పించి తీర్థప్రసాదాలను స్వీకరించారు. వైష్ణవ సంప్రదాయం మేరకు విష్వక్సేన పూజ చేసి పుణ్యాహవాచనం జరిపి కంకణ ధారణ జరిపారు. కన్యాదానం చేసి ప్రవరను పఠించి సీతమ్మకు యోక్త్రాన్ని రామయ్యకు యజ్ఞోపవీతాన్ని ధరింపజేశారు. మంగళ వాయిద్యాలు మార్మోగుతుండగా మాంగళ్య ధారణ చేసి తలంబ్రాల వేడుక నిర్వహించారు. దర్బారు సేవ పరమానందాన్ని పంచింది. భద్రాచలానికి చెందిన బ్రహ్మదేవర విజయ్‌కుమార్ 800 గ్రాముల బరువు గల వెండి తాంబూలాన్ని అందించారు. ఇదే గ్రామానికి చెందిన జి.వెంకట సత్యనారాయణ కుటుంబ సభ్యులతో ఆలయ దర్శనం చేసుకుని అన్నదానం నిమిత్తం రూ.51,116 విరాళాన్ని అందించారు. వీరికి స్వామివారి ప్రసాదాన్ని అందించినట్లు ఏఈవో శ్రావణ్‌కుమార్ తెలిపారు. రద్దీ కారణంగా అన్నదానంలో భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు.



వెండి తాంబూలం అందించిన భక్తులు

భర్తీ చేయాల్సిన పోస్టులపై శ్వేతపత్రాన్ని విడుదల చేయాలి

కొత్తగూడెం(సింగరేణి), న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం అధికారాన్ని చేపట్టి మూడున్నరేళ్లు గడుస్తున్నా పోస్టులను భర్తీ చేయడం లేదని ఆరోపిస్తూ, భర్తీ చేయాల్సిన పోస్టులపై ప్రభుత్వం శ్వేతపత్రాన్ని విడుదల చేయాలని వామపక్ష విద్యార్థి, యువజన సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. వామపక్ష విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో కొనసాగుతున్న బస్సు యాత్ర సోమవారం కొత్తగూడెం చేరుకొంది. పట్టనంలోని పోస్టాఫీస్ కూడలి వద్ద నాయకులు మాట్లాడుతూ ఇంటికో ఉద్యోగం ఇస్తామని నమ్మబలికి ఓట్లు దండుకొన్న తెరాస ప్రభుత్వం గద్దెనెక్కిన తర్వాత ఆ వాగ్దానాన్ని విస్మరించడమే కాకుండా ఉద్యమించేందుకు ప్రయత్నించిన నిరుద్యోగులపై దాడులు చేయిస్తోందని, కేసులతో ఉద్యమాలను అణగదొక్కేందుకు ప్రయత్నిస్తోందని ఆరోపించారు. నీళ్లు, నిధులు, నియామకాలంటూ ప్రధానంగా సాగిన ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో యువజనులు, విద్యార్థులు కీలక పాత్రను పోషించిన విషయాన్ని విస్మరించరాదన్నారు. తెలంగాణను సాధించుకొన్న యువతకు మిగిలింది తీవ్ర నిరాశేనన్నారు. ఖాళీగా ఉన్న పోస్టులపై శ్వేతపత్రాన్ని విడుదల చేయాలని కోరుతూ ఉద్యమిస్తామని, తెరాస ప్రభుత్వానికి బుద్ధి చెబుతామన్నారు. ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావి శివరామకృష్ణ, ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి సిద్దినేని కర్ణకుమార్, పీవైఎల్ రాష్ట్ర సహాయ కార్యదర్శి పుల్లయ్య, డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి విజయ్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటా రమేష్, పీడీఎస్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాము, ఏఐడీవైవో రాష్ట్ర కార్యదర్శి భరత్, తేవివే రాష్ట్ర కార్యదర్శి భరత్, ఏఐఎఫ్‌డీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సుధాకర్ ప్రసంగించారు. తెలంగాణ జేఏసీ జిల్లా కన్వీనర్ మల్లెల రామనాథం, ప్రజాఫ్రంట్ జిల్లా అధ్యక్షుడు చార్వాక బస్సుయాత్రకు సంఘీభావం ప్రకటించారు. విద్యార్థి, యువజన సంఘాల నాయకులు ఉప్పుశెట్టి రాహుల్, లిక్కి బాలరాజు, పృథ్వి, మారపాక రమేష్, జలాల్, బోస్, బాలకృష్ణ, నాగరాజు, చంటి, సందీప్, చాంద్‌పాషా, ఫహీంఖాన్, ఉపేందర్, వినోద్, హరికృష్ణ, వంశీ, కృష్ణార్జున్, వెంకన్న, సూర్య, విజయ్, పవిత్ర, సంధ్య, అశోక్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

రామదూత ఆలయంలో రామయ్యకు రాపత్తు సేవ

భద్రాచలం పట్టణం, న్యూస్‌టుడే: భద్రాచలంలోని లక్ష్మణ సమేత సీతారాములకు రాపత్తు ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాల్లో భాగంగా డిసెంబరు 29 వరకు పగలుపత్తు ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆ రోజు నుంచి రాపత్తు ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈ ఉత్సవాల్లో భాగంగా సోమవారం రామయ్య తండ్రికి బ్రిడ్జి సెంటరులోని రామదూత ఆలయంలో రాపత్తు ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. శ్రీసీతారామచంద్ర స్వామి వారి ఆలయం నుంచి మేళతాళాలు, వేదమంత్రాలు, అర్చకుల మంత్రోచ్ఛారణలు కోలాటాల నడుమ తిరువీధుల నుంచి బయలుదేరిన సీతారాములు రహదారిలో భక్తుల పూజలందుకుంటూ అభయాంజనేయస్వామి వారి ఆలయానికి చేరుకున్నారు. అనంతరం అక్కడ ఆలయంలో ప్రత్యేక పూజలు అందుకుని భక్తులకు ఆశీర్వచనం అందించారు. ఘనంగా నిర్వహించిన ఈ ఉత్సవంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. చిన్నారులు చేసిన కూచిపూడి నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి. అక్కడి నుంచి బయలుదేరిన స్వామి వారు తాతగుడి వద్దకు చేరుకుని అక్కడ పూజలు అందుకుని ఆలయానికి తరలివెళ్లారు. ఈ ఉత్సవాల్లో నేడు తాతగుడి సెంటర్లోని తాతగుడి వద్ద రాపత్తు సేవ జరుగుతుందని ఆలయ ప్రధాన అర్చకులు జగన్నాథాచార్యులు తెలిపారు.



కోడిపుంజుల వాగుపై వంతెన ప్రారంభం

మణుగూరు గ్రామీణం, న్యూస్‌టుడే: మణుగూరు-బూర్గంపాడు ప్రధాన రహదారిపై సమితి సింగారం పంచాయతీలోని కోడిపుంజుల వాగుపై నూతనంగా రూ.2.20 కోట్లతో నిర్మించిన వంతెనను సోమవారం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రధాన రహదారిపై వంతెన కుంగిపోయి గత నాలుగు నెలలుగా ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడ్డారన్నారు. మణుగూరు పట్టణంలో ప్రధాన రహదారి వంతెన కుంగి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ర.భ.స మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకి వినతి అందజేయడంతో వెంటనే స్పందించినట్లు చెప్పారు. రూ.4.40 కోట్లతో నాలుగు వరుస వంతెన నిర్మాణానికి తుమ్మల నిధులు మంజూరు చేశారన్నారు. ముందుగా రూ.2.20 కోట్లతో రెండు వరుసల వంతెన నిర్మాణం చేపట్టామన్నారు. రహదారి భవనాల శాఖ అధికారులు, స్థానిక అధికారుల సహకారంతో వంతెన నిర్మాణం పనులు త్వరితగతిన పూర్తి అయ్యాయన్నారు. వంతెనను ప్రారంభించడంతో వాహనాలు పీవీకాలనీ మీదుగా వెళ్లే ఇబ్బందులు తప్పాయని ఈ సందర్భంగా మండల ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్‌పర్సన్ విజయనిర్మల, సర్పంచి బచ్చల భారతి, ఏఎంసీ డైరెక్టర్లు వట్టం రాంబాబు, నాగేశ్వరరావు, కుర్రి నాగేశ్వరరావు, ముత్యంబాబు, రామారావు పాల్గొన్నారు.

రైతుబజారు కూరగాయల ధరలు (కిలోల్లో రూ.లలో)

ఖమ్మంవ్యవసాయం, న్యూస్‌టుడే: టమాట రూ.10, వంకాయ 20, బెండకాయ 34, పచ్చిమిరప 26, కాకర 28, బీర 44, కాలీఫ్లవర్ 26, క్యాబేజీ 26, క్యారెట్ 54, దొండకాయ 24, ఆలుగడ్డలు 14, ఉల్లిగడ్డలు 45, గోరుచిక్కుడు 30, దోసకాయ 20, సొరకాయ 10, పొట్లకాయ 24, అరటికాయ (1) 10, ఫీల్డుబీన్స్ 40, చామగడ్డ 34, ములగకాడ 10, ఆకుకూరలు 10, కంద 60, బీట్‌రూట్ 34, కీరదోస 20, బీన్స్ 44.

చేతిపంపు ప్రారంభం

ప్రకాష్‌నగర్(ఖమ్మం నగరపాలకం), న్యూస్‌టుడే: పార్లమెంటు సభ్యుడు పొంగులేటి శ్రీనివాసరెడ్డి నిధులతో ప్రకాష్‌నగర్‌లోని చర్చికి మంజూరు చేసిన చేతిపంపును ఎంపీ కార్యాలయ ఇన్‌ఛార్జి టి.దయాకర్‌రెడ్డి సోమవారం ప్రారంభించారు. కార్యక్రమంలో తెరాస నాయకులు రామ్మూర్తి, కె.శ్రీనివాస్, ఎన్.వెంకటేశ్వర్లు, కె.విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

ఫలించిన వ్యూహం.. పూర్తయిన నిర్మాణం

రఘునాథపాలెం, న్యూస్‌టుడే...

- రూ.6 కోట్ల ఉపాధి నిధులతో 5 వేల శౌచాలయాలు మంజూరు
- 17 పంచాయతీలలో 12 పంచాయతీలలో పూర్తి

కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన 'మహిళల ఆత్మగౌరవాన్ని కాపాడండి..' అనే నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళుతూ గ్రామీణ ప్రాంతాల్లో బహిరంగ మలవిసర్జనను నివారించేందుకు అధికారులు నడుం బిగించారు. 'స్వచ్ఛ భారత్' కార్యక్రమానికి ఉపాధి హామీ పథకంలో నిధులను కేటాయిస్తూ వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలను వేగిరం చేయిస్తున్నారు. దీన్ని ఉద్యమంలా చేపట్టిన రఘునాథపాలెం మండల అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజల సహాయ సహకారాలతో అద్భుత ఫలితాలను సాధించారు. క్షేత్ర స్థాయిలో ప్రతిఘటనలు, పలు సమస్యలు ఎదురైనా అధైర్యపడకుండా ప్రజలపై ఒత్తిడి తెచ్చి శౌచాలయాల నిర్మాణానికి అంగీకరించేలా చేసి సఫలీకృతులయ్యారు. స్వచ్ఛ మండలంగా సాధించే దిశగా సాగుతున్న మహోద్యమంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రజల మన్ననలు అందుకుంటున్నారు.

★ 17 పంచాయతీల్లో 5వేల నిర్మాణాలు

నూతనంగా ఏర్పాటైన రఘునాథపాలెం మండలంలో మొత్తం 19 పంచాయతీలు ఉన్నాయి. ప్రస్తుతం 17 పంచాయతీల పాలకవర్గాలు మాత్రమే ఉన్నాయి. దారేడు, కామంచికల్ పంచాయతీల ప్రస్తుత సర్పంచుల పదవీ కాలం ముగిసే వరకు ఖమ్మం గ్రామీణ మండలంలో కొనసాగనున్నాయి. దీంతో 17 పంచాయతీలను ప్రాతిపదికగా తీసుకొని వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలను అధికారులు ప్రోత్సహించారు. నిరుపేద గిరిజన గ్రామాలు అధికంగా ఉన్న మండలం అయినా 5,000 శౌచాలయాలు నిర్మాణ లక్ష్యంగా చేసుకొని అన్ని శాఖల సిబ్బంది సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతంగా కొనసాగిస్తున్నారు. ఇంటింటా మరుగుదొడ్ల నిర్మాణాలను పూర్తి చేసి ప్రస్తుతం 12 పంచాయతీలను బహిరంగ మలవిసర్జన రహిత గ్రామాలుగా తీర్చిదిద్దారు. మరో నాలుగు పంచాయతీలు ఓడీఎఫ్ వైపు అడుగులు వేస్తున్నాయి.

★ ఒప్పించేందుకు ఒత్తిడి పెంచి

ప్రభుత్వం ప్రోత్సహిస్తూ రూ.12 వేలు ఇస్తున్నా మండలంలోని అనేక గ్రామాల్లో మరుగుదొడ్డి నిర్మాణాలకు పలు కుటుంబాలు ముందుకు రాలేదు. ఇందుకు నిరక్షరాస్యత, కడు పేదరికం ప్రధాన కారణాలుగా ఉన్నాయి. అయితే అధికారులు, ప్రజాప్రతినిధులు ఇంటింటా తిరుగుతూ వారిని ఒప్పించేందుకు తీవ్రంగా కృషి చేయాల్సి వచ్చింది. బహిరంగ మలవిసర్జనతో కలిగే నష్టాలను వివరించడంతో పాటు, వారిని ఒప్పించేందుకు విద్యుత్తు, తాగునీరు, చరవాణి సిగ్నల్, మద్యం సరఫరా వంటి వాటిని నిలిపివేసి కుటుంబాలపై ఒత్తిడి తీసుకొచ్చారు. ఇందుకు వారు తీవ్రంగానే శ్రమించాల్సి వచ్చింది. అన్నం తినకుండా, గాలి పీల్చకుండా ఉండగలరేమోగాని నేడు చరవాణి పట్టుకోకుండా ఉండలేకపోతున్నారు. దీన్ని గుర్తించిన అధికారులు పలు గ్రామాల్లో జిల్లా ఉన్నతాధికారుల సహకారంతో చరవాణి సిగ్నల్స్‌ను నిలిపివేసి చాలా వరకు విజయం సాధించారు.

★ 12 పంచాయతీలలో ఓడీఎఫ్

మండలంలోని 17 పంచాయతీలలో 5 వేల నివాసాలలో మరుగుదొడ్లు లేవని గుర్తించారు. ఒక్కొక్క మరుగుదొడ్డి నిర్మాణానికి రూ.12 వేలు చొప్పున ఉపాధిహామీ నిధులు మొత్తం రూ.6 కోట్లను దీనికి కేటాయించారు. నిర్మాణాలు పూర్తయిన వాటికి రెండు దశలలో నిధులు మంజూరు చేస్తున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధుల ప్రోత్సాహంతో చింతగుర్తి, గణేశ్వరం, వేపకుంట్ల, వి.వెంకటాయపాలెం, రఘునాథపాలెం, కోయచలక, రేగులచలక, కోటపాడు, చిమ్మపూడి, బూడిదంపాడు, మంచుకొండ, శివాయిగూడెం గ్రామాల్లో వంద శాతం మరుగుదొడ్ల నిర్మాణాలను పూర్తి చేయగలిగారు. పంగిడి, ఈర్లపూడి, రాంక్యాతండా, మల్లేపల్లి, పాపటపల్లి పంచాయతీలలో గిరిజన నిరుపేద కుటుంబాలు ఎక్కువగా ఉన్నాయి. ఈ పంచాయతీల పరిధిలోని పలు గ్రామాల్లో 150 నుంచి 200 నివాసాలకు కేవలం 5, 6 మరుగుదొడ్లే ఉన్నాయి. ఈ గ్రామాలలో నిర్మాణాలను ప్రోత్సహిస్తూ ప్రస్తుతం సుమారు 1,200 నిర్మాణ దశలో ఉండే విధంగా కృషి చేశారు. వీటిని పూర్తి చేస్తే మండలంలోని అన్ని గ్రామాలు ఓడీఎఫ్ సాధించినట్లు అవుతుంది. ఈ దిశగా శక్తివంచన లేకుండా కృషి కొనసాగుతోంది. మరో వారం, పది రోజులలో లక్ష్యాన్ని పూర్తి చేయాలని అధికారులు పట్టుదలగా ఉన్నారు.



మరుగుదొడ్డి నిర్మించుకోవాలని అవగాహన కల్పిస్తున్న అధికారులు

★ బిల్లులు వెంటనే విడుదల చేస్తున్నాం: అమ్మాజాన్, ఏపీవో

మరుగుదొడ్డి నిర్మించుకున్న వారికి వెంటనే బిల్లులు చెల్లిస్తున్నాం. ఎక్కడా ఇబ్బంది లేకుండా చూస్తున్నాం. అన్ని శాఖల సిబ్బంది నెలల తరబడి గ్రామాల్లో తిరిగారు. వారందరూ అభినందనీయులు.

★ సమన్వయంతో పని చేశారు: శారద, ఏపీఎం

అన్ని శాఖల సిబ్బంది సమన్వయంతో పని చేశారు. ఇది అందరి విజయం. నిర్మించుకున్న వారిని వినియోగించేలా కూడా ప్రోత్సహిస్తున్నాం. దీంతో గ్రామాలలో తీవ్రమైన మార్పు కనిపిస్తోంది.

అన్ని శాఖల అధికారుల కృషి: మాళోతు శాంత, ఎంపీపీ



అన్ని శాఖల అధికారులు ప్రతిరోజూ గ్రామంలో ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు. విజయంలో అందరి పాత్ర ఎంతో ఉంది. గిరిజన గ్రామాల్లోనే కొంత వెనుకబాటు ఉన్నా త్వరలోనే అందరి సహకారంతో సమష్టి విజయం సాధిస్తాం.

తీవ్ర ఒత్తిడి తీసుకురావాల్సి వచ్చింది: ఏలూరి శ్రీనివాసరావు, ఎంపీడీవో



కొన్ని గ్రామాల్లో నిర్మాణ విషయంలో ప్రతిఘటన ఎదురయ్యింది. వారిని ఒప్పించేందుకు తీవ్ర ఒత్తిడి తీసుకురావాల్సి వచ్చింది. అన్ని శాఖల అధికారులను ప్రత్యేకంగా ఇందుకోసమే కేటాయించాం. వారు నిత్యం గ్రామాల్లో తిరుగుతూ నిర్మాణాలు ప్రారంభించేలా కృషి చేశారు. అన్ని గ్రామాల ప్రజాప్రతినిధులు, ప్రజల సహకారంతో లక్ష్యం వైపు పయనిస్తున్నాం. ఇది అందరి సమష్టి విజయం.

మరుగుదొడ్డి ప్రయోజనాన్ని వివరించగలిగాం: నజ్మాసుల్తానా, ఈవోఆర్డీ



బహిరంగ మలవిసర్జనను నివారించేందుకు ఎంతో కష్టపడాల్సి వచ్చింది. గ్రామాలలో ఇంటింటికి తిరిగి సిబ్బంది దీని వలన కలిగే నష్టాలను, ప్రయోజనాలను వివరించారు. కొందరు సహకరించకున్నా ఒత్తిడి తీసుకొచ్చాం. అన్ని నిర్మాణాలు త్వరలోనే పూర్తి చేస్తాం.

దుప్పట్లు పంపిణీ



దుప్పట్లు పంపిణీ చేస్తున్న తెరాస నాయకురాలు షర్మిలా సంపత్, డాక్టర్ గంగరాజు తదితరులు

ఖమ్మం బుర్హాన్‌పురం, న్యూస్‌టుడే: నగరంలోని వివిధ ప్రాంతాల్లో రోడ్లపై నిద్రిస్తూ జీవనం సాగిస్తున్న విధివంచితులకు తెరాస నాయకురాలు షర్మిలా సంపత్, డాక్టర్ గంగరాజు దుప్పట్లు, పండ్లు పంపిణీ చేశారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ఆదివారం అర్ధరాత్రి నగరంలోని బస్టాండ్, రైల్వేస్టేషన్ ప్రాంత వీధుల్లో నిద్రిస్తున్న వారికి వీటిని అందించారు. వారి వెంట వై.ప్రభాకర్, అశోక్, రమేష్ తదితరులున్నారు.

బోరు నిర్మాణ పనులు ప్రారంభం

చింతగుర్తి(రఘునాథపాలెం), న్యూస్‌టుడే: రఘునాథపాలెం మండలం చింతగుర్తి గ్రామంలో తాగునీటి ఎద్దడి నివారణ కోసం సోమవారం బోరు నిర్మాణ పనులను సర్పంచి తమ్మిన్ని నాగేశ్వరరావు ప్రారంభించారు. గ్రామంలో నీటి ఎద్దడి ఉన్న ప్రాంతంలో బోరు వేయించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు సర్పంచి తెలిపారు. కార్యక్రమంలో బాణోతు నాగులునాయక్, మాళోతు వీరు, మద్దినేని వీరయ్య, గ్రామస్థులు పాల్గొన్నారు.

ఉద్యోగ భద్రత కల్పించాలి

ఖమ్మంవిద్యావిభాగం, న్యూస్‌టుడే: రాష్ట్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల్లో పనిచేస్తున్న పార్ట్‌టైం ఉపాధ్యాయులకు ప్రభుత్వం ఉద్యోగ భద్రత కల్పించాలని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శరణప్ప కోరారు. సోమవారం ఖమ్మంలోని ఎస్‌బీసీఈ ఆవరణలో జరిగిన ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల పార్ట్‌టైం ఉపాధ్యాయుల సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రస్తుతం పనిచేస్తున్న పార్ట్‌టైం ఉపాధ్యాయుల పరిస్థితి అధ్వానంగా ఉందన్నారు. పని భారానికి తగిన వేతనం లేక పోవటం వలన అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. తమ సమస్యల గురించి సంస్థ కార్యదర్శి ప్రవీణ్‌కుమార్ దృష్టికి కూడా తీసుకెళ్లినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల అధ్యక్షులు అనిత, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

హామీల అమలుకు టీ మాస్ ఉద్యమం

ఖమ్మం మయూరిసెంటర్, న్యూస్‌టుడే: సమాజంలో అట్టడుగు వర్గాలుగా ఉన్న వ్యవసాయ కార్మికులైన దళితులు, గిరిజనులు, మైనార్టీ వర్గాలకు చెందిన రైతాంగానికి తెరాస ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం ఉపాధ్యక్షులు బీ.వెంకట్ డిమాండ్ చేశారు. ఖమ్మంలోని మంచికంటి భవన్‌లో సోమవారం జరిగిన వ్యకాస రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. హామీల అమలు కోసం జనవరి 2వ తేదీనుంచి 10వరకు గ్రామ సభలు, సర్వేలు, 11, 12 తేదీల నుంచి ప్రజా ప్రతినిధులకు వినతి పత్రాలు సమర్పణ, 16 నుంచి 19వరకు మండల కేంద్రాల్లో దీక్షలు, 22న చలో కలెక్టరేట్ కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. సంఘం రాష్ట్ర అధ్యక్షులు ప్రసాద్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకట్ రాములు, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వేదగిరి శ్రీనివాసరావు, బీ. లెవిన్, ఎం.వెంకటేశ్వర్లు, కనకయ్య, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వెంకట్

మినీ ఏటీఎం ప్రారంభం

రఘునాథపాలెం, న్యూస్‌టుడే: వాణిజ్య బ్యాంకులకు దీటుగా సహకార బ్యాంకులు ప్రజలకు సేవలందిస్తున్నాయని డీసీసీబీ బ్యాంక్ ఏబీ మార్గ్ బ్రాంచ్ మేనేజర్ సత్యనారాయణరెడ్డి అన్నారు. రఘునాథపాలెం మండలం వి.వెంకటాయపాలెం ప్రాథమిక సహకార పరపతి సంఘంలో సోమవారం మినీ ఏటీఎం(మైక్రో) సేవలను ఆయన ప్రారంభించారు. సంఘం అధ్యక్షుడు రావెళ్ల శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ప్రారంభ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని సత్యనారాయణరెడ్డి మాట్లాడారు. ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా సహకార బ్యాంకుల సేవలను విస్తరించడం జరుగుతోందన్నారు. రాష్ట్రంలోనే పంట రుణాలు అత్యధికంగా ఖమ్మం జిల్లాలో సహకార బ్యాంకుల ద్వారా ఇచ్చామన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత తమ సహకార బ్యాంకుల ద్వారా రూ.400కోట్ల రుణమాఫీ చేశామన్నారు. అధ్యక్షుడు రావెళ్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ తమ సంఘంలో రైతులతో పాటు, గ్రామస్థులందరికీ ఉపయోగపడేలా మినీ ఏటీఎం సేవలను ప్రారంభిస్తున్నామన్నారు. దీని ద్వారా కిసాన్ కార్డుదారులతో పాటు, ఇతర వాణిజ్య బ్యాంకుల ఏటీఎం కార్డులను సైతం వినియోగించుకుని రూ.10వేల వరకు నగదు తీసుకునే వీలుందన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం డైరెక్టర్లు రావూరి సైదుబాబు, తాత వెంకటేశ్వర్లు, చల్లగుండ్ల భారతమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు యరగర్ల పద్మ తదితరులు పాల్గొన్నారు.



మినీ ఏటీఎం సేవలను ప్రారంభిస్తున్న మేనేజరు సత్యనారాయణరెడ్డి, అధ్యక్షుడు శ్రీనివాసరావు

ఖమ్మం

పీఏసీఎస్ సిబ్బందికి ప్రోత్సాహకాలు అందించాలి

ఖమ్మంవ్యవసాయం: జిల్లాలో పనిచేస్తున్న ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల్లో పనిచేస్తున్న సిబ్బందికి డీసీసీబీ ప్రోత్సాహకాలు అందించాలని తెలంగాణ స్టేట్ అగ్రికల్చరల్ కోఆపరేటివ్ ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు టి.వీరభద్రం, వి.వెంకట్రావు కోరారు. ఈమేరకు సోమవారం సంబంధిత అధికారులకు వినతి పత్రం అందజేశారు. డీసీసీబీ ప్రస్తుతం లాభాల్లో ఉన్నందున తమకు ప్రోత్సాహకాలు అందించాలని విజ్ఞప్తి చేశారు.



కల్చరల్ : క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే అజయ్ కుమార్, నాయకులు



ఖమ్మం సాంస్కృతికం: సీఎస్ఐ హోలీట్రినిటీ చర్చిలో నిర్వహించిన ప్రార్థనల్లో పాల్గొన్న క్రైస్తవులు



ఖమ్మం స్తంభాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో దర్శనంకోసం బారులు తీరిన భక్తులు

కొత్త ఏడాదిలో అందరి ఆశయాలు నెరవేరాలి: సీపీ

ఖమ్మం నేరవిభాగం, న్యూస్‌టుడే: నూతన సంవత్సరంలో కొత్త ఆశలతో అందరి ఆశయాలు నెరవేరాలని పోలీసు కమీషనరు తఫ్సీర్ ఇక్బాల్ ఆకాంక్షించారు. ఎస్పీ క్యాంపు కార్యాలయంలో సోమవారం నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ తఫ్సీర్ ఇక్బాల్ కేక్ కట్‌చేసి అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నూతన సంవత్సరంలో అన్ని కుటుంబాలు ఆయురారోగ్యాలతో సకల సంపదలతో కలకాలం సంతోషంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానన్నారు.

★ శ్రీకృష్ణ ప్రసాద్ మెమోరియల్ పాఠశాలలో

శ్రీకృష్ణప్రసాద్ మెమోరియల్ పాఠశాలలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పోలీసు కమీషనర్ తఫ్సీర్ ఇక్బాల్, ఆయన సతీమణి, పాఠశాల ఛైర్‌పర్సన్ జెబాఖానమ్ కేక్ కట్‌చేసి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

ఖమ్మం సాంస్కృతికం,న్యూస్‌టుడే: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని నగరంలోని పలు ఆలయాలు భక్తులతో నిండిపోయాయి. చలికారణంగా ఉదయం కొంత తక్కువగా ఉన్నప్పటికి, 9గంటల అనంతరం ఆలయాలకు భక్తులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. లక్ష్మీ నారసింహ ఆలయాన్ని ఖమ్మం శాసనసభ్యుడు పువ్వాడ అజయ్‌కుమార్ సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తుల విరాళలతో నిర్మించిన షెడ్డును, గర్భాలయ వెండి తలుపులను ఎమ్మెల్యే ప్రారంభించారు.

ఖమ్మం బుర్హాన్‌పురం,న్యూస్‌టుడే: ఖమ్మం శాసనసభ్యుడు పువ్వాడ అజయ్‌కుమార్ క్యాంపు కార్యాలయంలో నతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోమవారం కార్యాలయంలో ఏర్పాటు చేసిన కేక్‌ను ఎమ్మెల్యే కట్‌చేసి నేతలకు పంచారు. టీఎన్జీవోస్, టీజీవోస్ నాయకులు, పలువురు జిల్లా, మండలస్థాయి అధికారులు, ఉద్యోగులు ఆయనకు పుష్పగుచ్ఛాలు ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. డీఈవో వాసంతి, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ మధన్‌సింగ్, ఏసీపీలు గణేష్, నరేష్‌రెడ్డి ఎమ్మెల్యేను కలిసిన వారిలో ఉన్నారు.

★ గుంటుమల్లేశ్వరస్వామి ఆలయంలో పూజలు

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కుమార్ నగరంలోని గుంటుమల్లేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వెంట ఆలయ కమిటీ అధ్యక్షుడు ఆకుల సతీష్, స్థానిక కార్పొరేటర్ లక్ష్మీ, తెరాస నాయకులు న్నారు.

ఖమ్మం సాంస్కృతికం, న్యూస్‌టుడే: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని నగరంలో పలు చర్చిల్లో ఆదివారం అర్థరాత్రి నుంచి సోమవారం తెల్లవారుజాము వరకు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. నగరంలోని ఎన్ఎస్‌పీ క్యాంపు, చర్చికాంపౌండ్, వైరారోడ్డు చర్చిల్లో వందలాది మంది క్రైస్తవులు ప్రార్థన గీతాలను అలాపించారు. కార్యక్రమంలో సెనమ్‌రాజు, జార్జిపాల్, జయరాజు, విజయ తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మం నగరం, న్యూస్‌టుడే: ఖమ్మంలోని జడ్పీ అధ్యక్షురాలి క్యాంపు కార్యాలయంలో ఆదివారం అర్థరాత్రి నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా పరిషత్ ఉద్యోగులు ఉత్సాహంగా ఈ వేడుకల్లో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో జడ్పీ ఉప సీఈఓ శిరీష, ఎంపీడీఓలు శ్రీనివాసరెడ్డి, నవాబ్‌పాషా, వెంకటపతిరాజు, పలువురు మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

ఖానాపురం హవేలి, న్యూస్‌టుడే: ఖమ్మం పౌర సమితి ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. సంఘ కార్యాలయంలో అధ్యక్షుడు పులిపాటి ప్రసాద్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ ఖమర్ సాహెబ్ కేక్ కట్ చేసి సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

ఖమ్మం గట్టయ్యసెంటర్: నగరంలోని సీపీఐ కార్యాలయంలో నూతన సంవత్సరం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ జాతీయ నాయకులు, మాజీ శాసనసభ సభ్యులు పువ్వాడ నాగేశ్వరరావు కేక్‌ను కట్ చేసి కార్యకర్తలకు, నగర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.



టీఎన్జీఓ కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న అధ్యక్షుడు రామయ్య, బాలకృష్ణ తదితరులు



ఖమ్మం గట్టయ్యసెంటర్ : పువ్వాడ నాగేశ్వరరావుకు కేక్‌ను తినిపిస్తున్న సీపీఐ నాయకులు



శ్రీకృష్ణ ప్రసాద్ మెమోరియల్ పాఠశాలలో కేక్ కట్‌చేస్తున్న సీపీ ఇక్బాల్

స్వాతంత్ర్య సమరయోధుడి కన్నుమూత



వస్రాం నాయక్(దాచిన చిత్రం)

మంచుకొండ(రఘునాథపాలెం), న్యూస్‌టుడే: రఘునాథపాలెం మండలం మంచుకొండ గ్రామానికి చెందిన ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు భూక్యా వస్రాం నాయక్(94) సోమవారం వయోభారంతో కన్నుమూసాడు. ఆయనకు ముగ్గురు కుమారులు ఉన్నారు. వస్రాం కోరిక మేరకు ఆయన కుమారులు నేత్రాలను ఖమ్మం నేత్రనిధికి దానం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మందడపు సత్యనారాయణ, నరసింహారావు, సుధాకర్‌రావు, జడ్పీటీసీ అజ్మీరా ఈరూనాయక్, మంచుకొండ సొసైటీ అధ్యక్షుడు తుమ్మలపల్లి మోహన్‌రావు వస్రాం భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు.

అన్నం ఆశ్రమంలో నేత్రవైద్య శిబిరం

ఖమ్మం అర్బన్, న్యూస్‌టుడే: నగరంలోని అన్నం సేవాశ్రమంలో సోమవారం అఖిల కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. వైద్యురాలు డా.మాదవి ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది ఆశ్రమంలోని 80 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. ఇంటిలిజెన్సు అదనపు ఎస్పీ పెండ్యాల బాలకిషన్‌రావు, ప్రముఖ ఆడిటర్ వీవీ అప్పారావు పాల్గొన్నారు. అనంతరం అన్నదానం చేశారు. ఆశ్రమ నిర్వాహకులు డా. అన్నం శ్రీనివాసరావు, వేణుగోపాల్, డా.పారా ఉదయ్ పాల్గొన్నారు.

కాలమానిని ఆవిష్కరణ

ఖమ్మం, క్రీడలు, న్యూస్‌టుడే: గ్రామీణ తపాల ఉద్యోగుల సంఘం సిద్ధం చేసిన కాలమానిని సోమవారం ఖమ్మం ప్రధాన తపాలా కార్యాలయంలో ఎస్పీ ఐసయ్య ఆవిష్కరించారు. అనంతరం ఆయన ఉద్యోగులకు, తపాలా వినియోగదారులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పారు. ఎన్.యు.పి.ఈ గ్రూప్ సి నాయకులు పమ్మివెంకటేశ్వర్లు, కుమార్, ఆదిలక్ష్మి, సత్యవతి, రాష్ట్ర సంఘం కార్యదర్శి వసంతరావు, డివిజన్ నాయకులు ఉన్నారు.

ఖానాపురం హవేలి,న్యూస్‌టుడే: ఖమ్మం కార్పెంటర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కాలమానిని ఆవిష్కరించారు. 17వ డివిజన్ కార్పొరేటర్ పునకొల్లు నీరజ ముఖ్య అతిథిగా హాజరై ఆవిష్కరించారు. కార్యక్రమంలో కొండా పుల్లయ్య, దేశరాజు వెంకటేశ్వర్లు, అనుగోజు శ్రీనివాసరావు, దొంతోజు రామకృష్ణాచారి పాల్గొన్నారు.

బల్లేపల్లి ఆశ్రమంలో అన్నదానం

బల్లేపల్లి(ఖమ్మం అర్బన్), న్యూస్‌టుడే: భాజపా ఖమ్మం గ్రామీణ మండలం అధ్యక్షుడు బట్టు నాగరాజు తన కుమారుని మొదటి పుట్టిన రోజుని సోమవారం బల్లేపల్లిలోని మదర్ థెరిస్సా మానసిక వికలాంగుల ఆశ్రమంలో నిర్వహించాడు. ఆశ్రమంలో కేక్ కట్‌చేసి అనంతరం దివ్యాంగులకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో భాజపా నాయకులు గడ్డం రామకృష్ణ, కోటయ్య, నాగేశ్వరరావు, లింగమ్మ పాల్గొన్నారు.

వ్యక్తిపై దాడి

ఐదుగురిపై కేసు నమోదు

కామేపల్లి, న్యూస్‌టుడే: మద్దులపల్లిలో సోమవారం సైకిల్‌పై వెళ్తున్న వ్యక్తిపై అదే గ్రామానికి చెందిన ఐదుగురు యువకులు అకారణంగా దాడి చేసి గాయపర్చారు. ఎస్సై రంజిత్‌కుమార్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. సైకిల్‌పై వెళ్తున్న గడబోయిన హరీశ్‌ను అకారణంగా అడ్డగించిన సామ కళ్యాణ్‌రెడ్డి, మహేశ్‌రెడ్డి, కృష్ణారెడ్డి, వంశీరెడ్డి, జితేందర్‌రెడ్డి కొట్టి గాయపర్చారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

రైతుల అభివృద్ధే లక్ష్యం

కామేపల్లి, న్యూస్‌టుడే: రైతుల అభివృద్ధే ప్రధాన లక్ష్యమని కొండాయిగూడెం పీఏసీఎస్ అధ్యక్షుడు దండిగాల భద్రయ్య అన్నారు. సోమవారం సంఘం కార్యాలయంలో పాలకవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రైతులకు అందజేయనున్న రుణాలు, రాయితీ విత్తనాలు, ఎరువుల పంపిణీపై సమావేశం జరిగింది. అనంతరం నూతన సంవత్సరం కాలమానిని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు అహల్య, వెంకటేశ్వర్లు, అనంత, రాములు, సీఈవో ముత్తయ్య పాల్గొన్నారు.

ఐదు తరాలు ఒక్క చోట..!

రఘునాథపాలెం, న్యూస్‌టుడే: ఓ వృద్ధురాలి మనసులోని కోరికను తీరుస్తూ ఐదు తరాలకు చెందిన వారు ఒక్క చోట చేరిన అరుదైన సంఘటన రఘునాథపాలెం మండలం వి.వెంకటాయపాలెం గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన కొర్లపాటి వరలక్ష్మి అనే వృద్ధురాలి ఇంట పిల్లలు, పెద్దలు అంతా చేరి ఉత్సాహంగా గడిపారు. గ్రామస్తుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన కుతుంబాక రామయ్య, బాపమ్మ దంపతులకు ఆరుగురు కుమార్తెలు, ఇద్దరు కుమారులు. వీరి ఇద్దరు కుమార్తెలైన కొర్లపాటి వరలక్ష్మి, చంద్ర జానకమ్మ మాత్రమే ప్రస్తుతం జీవించి ఉన్నారు. వీరు కూడా ఇదే గ్రామానికి చెందిన వారు. ప్రస్తుతం వరలక్ష్మికి తమ తండ్రి వంశవృక్షానికి చెందిన కుటుంబాన్ని కలుసుకోవాలని కోరిక కలిగింది. దీంతో ఎక్కడెక్కడో స్థిరపడి వివిధ వృత్తుల్లో, ఉద్యోగాలలో ఉన్న వారందరికీ సమాచారం అందించారు. వృత్తి రీత్యా బిజీగా ఉన్న కొద్దిమంది మాత్రం దీనికి అందుకోలేకున్నా చాలా మంది సోమవారం వరలక్ష్మి ఇంట జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పిల్లలు, పెద్దలు అంతా ఓ చోట చేరి అంతా ఉల్లాసంగా గడిపారు. గత స్మృతులను నెమరు వేసుకున్నారు. చిన్నారులకు తమ అనుబంధాలను వివరించారు.



ఒకే వేదికపైకి చేరిన ఐదు తరాల వారసులు

7న సంగీత విభావరి

ఖమ్మం సాంస్కృతికం,న్యూస్‌టుడే: స్వరరాగసుధ సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల ఏడోతేదీన నగరంలోని భక్తరామదాసు కళాక్షేత్రంలో సంగీత విభావరి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు సంస్థ ప్రతినిధులు ఏ.పురుషోత్తమరావు, ఇశ్రాయిలు తెలిపారు. ఆదివారం సాయంత్రం ఐదు గంటల నుంచి ఈ సంగీత విభావరి నిర్వహించనున్నట్టు వారు వెల్లడించారు.

వితరణ

ఖానాపురం హవేలి,న్యూస్‌టుడే: రాపర్తి నగర్ చర్చి రోడ్డులోని దివ్యాంగుల కేంద్రంలో ఆదివారం దాతలు సాహిత రూ.10వేల నగదు, 90 స్టీల్ పెట్టెలను, జానకి రామయ్య 80కెజీల బియ్యాన్ని వితరణగా ఇచ్చారు. కార్యక్రమంలో సూర్యనారాయణ, రాంమ్మోహన్‌రావు, వీరభద్రరావు నిర్వాహకులు వనజకుమారి తదితరులు పాల్గొన్నారు.

మధిర

విద్యార్థులు ఇష్టపడి చదవాలి

కొత్తలక్ష్మీపురం(ముదిగొండ): విద్యార్థులు ఇష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని ఎంపీపీ పసుపులేటి లక్ష్మి పేర్కొన్నారు. మండలంలోని కొత్తలక్ష్మీపురం కస్తూర్బా బాలికల పాఠశాలలో సోమవారం నుంచి అమలవుతున్న నూతన ఆహార పట్టికను ఆమె ప్రారంభించారు. విద్యార్థినులతో మాట్లాడారు. పదిలో వందశాతం ఫలితాలు సాధించాలని అన్నారు. కార్యక్రమంలో సర్పంచి పాల్వంచ స్వరూపరాణి, కస్తూర్బా పాఠశాల ప్రత్యేకాధికారిణి ఇందిర, ఉపాధ్యాయినులు పాల్గొన్నారు.

జానకీపురం పాఠశాలలో డిజిటల్ తరగతులు ప్రారంభం

బోనకల్లు, న్యూస్‌టుడే: మండలంలోని జానకీపురం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు డిజిటల్ తరగతులు నిర్వహించేందుకు ఎల్‌సీడీ టీవీని సోమవారం ఎన్ఆర్ఐ బొల్లపోగు నరేశ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు కర్లకుంట ముత్తయ్య, ప్రధానోపాధ్యాయురాలు జ్యోతి, గ్రామానికి చెంది చిలకా నాగరాజు తదితరులు పాల్గన్నారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



మధిర: న్యాయమూర్తి బి.రాజేశ్‌కు పుష్ప గుచ్ఛం అందజేస్తున్న బార్ సభ్యులు



మధిర పట్టణం: కృష్ణాపురం చర్చిలో పేదలకు దుస్తులు పంపిణీ చేస్తున్న వెంకటరెడ్డి

మధిర, న్యూస్‌టుడే: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని మధిరలోని ఆలయాలు సోమవారం భక్తులతో పోటెత్తాయి. విఘ్నేశ్వర ఆలయం, సాయిబాబా ఆలయం, అయ్యప్ప స్వామి ఆలయం, శ్రీ వెంకటేశ్వర ఆలయానికి భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి స్వామివారిని దర్శించుకొని తరించారు. మధిర కోర్టులో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేక్‌ను న్యాయమూర్తి బి.రాజేశ్ కట్ చేసి న్యాయవాదులకు శుభాకాంక్షలు తెలిపారు. బార్ అధ్యక్షుడు కేక్‌ను న్యాయమూర్తికి పంచారు. న్యాయవాదులు పుష్పగుచ్ఛాన్ని న్యాయమూర్తికి అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. రాయపట్నంలో క్రీస్తు సంఘంలో నూతన సంవత్సరం సందర్భంగా క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. వృద్ధులు, వితంతువులకు సంఘ సువార్తకుడు గొల్లమందల చందర్‌రావు ఆధ్వరంలో దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమానికి ఎం.కృష్ణ, శీలం పుల్లారెడ్డి కళాశాల వ్యాయామ అధ్యాపకుడు గోపి, ఆర్థిక సహకారాన్ని అందించారు.

మధిర, న్యూస్‌టుడే: కొత్త సంవత్సర వేడుకలు మధిరలో ఆదివారం అర్ధరాత్రి నుంచి అంబరాన్నంటాయి. పట్టణంలోని పలు వీధుల్లో చిన్నారులు కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ కేరింతలు కొడుతూ ఉత్సాహంగా గడిపారు. చెరుకుమల్లివారి వీధిలో చిన్నారులు కేక్ కట్ చేశారు. వాకర్స్‌క్లబ్ మహిళా మండలి ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకల నిర్వహించారు. తెరాస మధిర నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు తోటపల్లి సుధాకర్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర సంబురాలు అంబరాన్నంటేలా నిర్వహించారు.

మధిర పట్టణం, న్యూస్‌టుడే: నూతన సంవత్సరం సందర్భంగా మధిర రాజీవ్‌నగర్‌లో బాలయేసు మందిరం, హెబ్రోను మందిరం, శ్రీనగర్‌కాలనీలోని హోసన్నా మందిర్, అంబేడ్కర్ కూడలిలోని తెలుగు బాప్టిస్టు చర్చిల్లో నూతన సంవత్సరం సందర్భంగా ఆదివారం అర్ధరాత్రి నుంచి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కృష్ణాపురం చర్చిలో భరత్ విద్యా సంస్థల అధినేత శీలం వెంకటరెడ్డి ఆధ్వర్యంలో పేద క్రైస్తవ సోదరులకు దుస్తులు పంపిణీ చేశారు. దెందుకూరులోని జీవము గల దేవుని ప్రార్థనా మందిరంలో మతపెద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. బంజారాకాలనీ శ్రీలక్ష్మి పద్మావతీ సమేత శ్రీ వేంకటేశ్వరాలయంలో ఆలయంలో తెల్లవారుజాము నుంచే ప్రత్యేక పూజలు చేశారు. సాయిబాబా మందిరంలో మధిర సమీప ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి బాబాను దర్శించుకున్నారు. .

చింతకాని, న్యూస్‌టుడే: మండలవ్యాప్తంగా నూతన సంవత్సర వేడుకలు సోమవారం పెద్ద ఎత్తున నిర్వహించారు. అర్ధరాత్రి 12 గంటలకు ఒక్కసారిగా విద్యుత్తు సరఫరా నిలిపివేయడంతో నూతన సంవత్సర వేడుకలు ప్రారంభమయ్యాయి. యువకులు, విద్యార్థులు ఉదయం ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. చింతకానిలో రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ కిలారు మనోహర్ ఆధ్వర్యంలో యువకులు, రైతులు కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు. మద్యం తాగి రోడ్లపై వాహనాలు నడపకుండా గ్రామాల్లోని ప్రధాన సెంటర్, కూడళ్లల్లో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

మల్లారం, వల్లభి (ముదిగొండ), న్యూస్‌టుడే: మండలవ్యాప్తంగా నూతన సంవత్సర వేడుకలు సోమవారం కేరింతల మధ్య జరుపుకొన్నారు. ఆటలు, పాటలు, కేరింతలు ఆనందోత్సాహాల మధ్య నూతన సంవత్సరానికి మండల ప్రజలు ఘన స్వాగతం పలికారు. మేడేపల్లి, ముత్తారం, బాణాపురం, మాదాపురం, ముదిగొండ ఆలయాల్లో భక్తులు పూజలు నిర్వహించారు. చర్చిల్లో ప్రార్థనలు నిర్వహించారు. మహిళలు ఇళ్ల ఎదుట రంగు రంగులతో ముగ్గులు వేశారు. బంధుమిత్రులు, స్నేహితులతో కలిసి కేక్‌లు కట్‌చేసి నృత్యాలు చేస్తూ వేడుకల్ని ఆనందోత్సహాల నడుమ నిర్వహించుకున్నారు.

ఎర్రుపాలెం: న్యూస్‌టుడే: నూతన సంవత్సర పర్వదినాన్ని పురస్కరించుకుని బనిగండ్లపాడు గ్రామంలోని వ్యాకులమాత దేవాలయం పరిధిలోని చొప్పకట్లపాలెం, బుచ్చిరెడ్డిపాలెం, నరసింహాపురం, పెద్దగోపవరం, బనిగండ్లపాడు గ్రామాల్లో ప్రభు ప్రార్థనా మందిరాల్లో ఫాదర్ ఆంథోని ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. అలాగే భరత్ విద్యా సంస్థల అధినేత శీలం వెంకటరెడ్డి కేక్ కోసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ కాపరులు పాల్గొన్నారు.



మధిర: తెరాస యూత్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు



చింతకానిలో కేక్ కట్ చేసి అభినందనలు తెలుపుకొంటున్న యువకులు



విఘ్నేశ్వర ఆలయం వద్ద పూజలు చేస్తున్న భక్తులు



ఎర్రుపాలెం: చర్చిలో కేక్ కోస్తున్న సంఘ కాపరి ఆంథోని, వెంకటరెడ్డి

పేద ప్రజలకు అండగా ఎర్రజెండా

బోనకల్లు, న్యూస్‌టుడే: పేద ప్రజలకు అండగా ఉండేది ఎర్రజెండా మాత్రమేనని సీపీఐ మండల కార్యదర్శి తోట రామాంజనేయులు అన్నారు. ఆ పార్టీ 92వ వార్షికోత్సవం ముగింపు సభ సోమవారం మండలంలోని కలకోటలో నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ పతాకాన్ని ఆయన ఆవిష్కరించారు. వార్షికోత్సవం గుర్తుగా మహిళలు రంగులతో పార్టీ గుర్తుని వేశారు. సభలో రామాంజనేయులు మాట్లాడుతూ... పేద ప్రజలకు ఏనాటికైనా అండగా ఉండేది ఎర్రజెండానే అన్నారు. బడుగు, బలహీన వర్గాల ప్రజలు పెట్టుబడిదారుల మాయ మాటలు నమ్మకుండా ఎర్రజెండా అండగా నిలబడాలన్నారు. పార్టీ కోసం పేద దళితుల కోసం ఎర్రజెండా పట్టుకొని ప్రాణత్యాగం చేసిన నాయకుడు తూము ప్రకాశరావు స్ఫూర్తితో ప్రతీ కార్యకర్త నిస్వార్థంగా పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు ఎంగల ఆనందరావు, తోటపలి ఏసు, కుడుపుగంటి పురుషోత్తం పాల్గొన్నారు.



కలకోటలో పతాకాన్ని ఆవిష్కరిస్తున్న రామాంజనేయులు

యువత లక్ష్యాలు నిర్దేశించుకుని ముందుకు సాగాలి



నూతన సంవత్సరం సందర్భంగా కేక్ కట్ చేస్తున్న డా.రాంబాబు

మధిర పట్టణం, న్యూస్‌టుడే: యువత కొత్త ఏడాదిలో సరికొత్త లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని సాధించేందుకు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని తొలి అడుగు సంస్థ అధ్యక్షుడు డా.కోట రాంబాబు పేర్కొన్నారు. మధిరలోని వైరారోడ్డులో గోస్టైల్ దుకాణం వద్ద ఏర్పాటు చేసిన నూతన సంవత్సర వేడుకల్ని ముందుగా ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో సబ్‌జైలర్ రాజ్‌కుమార్, సిరిపురం ఎస్‌బీహెచ్ బ్రాంచి మేనేజరు సంధ్య, సీపీఐ ప్రాంతీయ కార్యదర్శి మందడపు నాగేశ్వరరావు, మోదుగు సైదులు, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

తక్కెళ్ళపాడులో ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ

ఎరుపాలెం: న్యూస్‌టుడే: నూతన సంవత్సరం సందర్భంగా తక్కెళ్ళపాడులో ఎమ్మార్పీఎస్ జెండా పండుగ నిర్వహించారు. రాష్ట్ర నాయకులు కూరపాటి ప్రభాకర్‌మాదిగ జెండా ఆవిష్కరించి మాట్లాడారు. కేసీఆర్ వర్గీకరణకు దిల్లీ వెళ్లకుండా తాత్సారం చేస్తున్నారని, పార్లమెంట్ సమావేశాలు జనవరి 5వ తేదీ వరకు జరుగుతున్నందున అఖిలపక్ష పార్టీలను దిల్లీకి తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమలాకర్ మాదిగ, కూరపాటి సుధీర్, సునీల్, ఇస్మాయేలు, సంజీవరావు, దయానందం, తదితరులు పాల్గొన్నారు.



జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు



జిల్లా డీడీ సత్యనారాయణకు ఉద్యోగుల సమస్యలు వివరిస్తున్న నాయకులు

ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

మధిర పట్టణం, న్యూస్‌టుడే: నాల్గవ తరగతి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ఎస్సీ, బీసీ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు పార్శపు సుగుణారావు, కార్యవర్గ సభ్యులు మాతంగి శ్యామారావు కోరారు. సోమవారం సాంఘిక సంక్షేమ షెడ్యూల్‌కులాల అభివృద్ధి శాఖ డీడీ కస్తాల సత్యనారాయణను కలసి సమస్యలను ఏకరవు పెట్టుకున్నారు. అర్హత కలిగిన వారికి పదోన్నతులు కల్పించాలని వేడుకున్నారు. కార్యక్రమంలో ఆ సంఘం బాధ్యులు పాల్గొన్నారు.

మధిర

ఘనంగా ముక్కోటి వేడుకలు

పాతర్లపాడు(చింతకాని), న్యూస్‌టుడే: ముక్కోటి ఏకాదశి ఉత్సవాల్లో భాగంగా మండల పరిధిలోని పాతర్లపాడులో సోమవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ఉదయం భక్త బృందంచే భజనా కార్యక్రమం చేపట్టారు. ఉమా అకాడమి ఆధ్వర్యంలో పాటల పోటీలు నిర్వహించారు. ఈ నెల 3న జంజరగాళ్లతో స్వామి ప్రదర్శన ఉంటుందని కమిటీ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



తల్లీ సరస్వతి.. నిన్ను తలచి

● భగవద్గీతలో పిడుగులు.. శ్లోక పఠనంలో ప్రావీణ్యులు

మధిర పట్టణం, న్యూస్‌టుడే

ప్రపంచీకరణ పుణ్యమా అని ఆంగ్ల చదువుల మోజులో పడి తెలుగు స్పష్టంగా మాట్లాడటమే గగనమవుతున్న కాలం ఇది. ప్రయివేటు పాఠశాలల్లో చదివే పిల్లల పరిస్థితి మరింత శోచనీయం. పట్టుమని పది మాటలు కూడా ఆంగ్లం దొర్లకుండా చెప్పలేని దుస్థితి. కానీ తెలుగును స్పష్టంగా మాట్లాడటమే కాదు ఉచ్ఛరించడమే కాదు శ్లోకాలు వేదాల్లోనూ భేష్ అనిపించుకుంటున్నారు మధిరలోని కొందరు చిన్నారులు. భగవద్గీతలోని శ్లోకాలను అనర్గళంగా వల్లెవేస్తూ తమ ప్రతిభను చూపుతున్నారీ చిచ్చర పిడుగులు.


మధిర గీతా మందిర్‌లో నిర్వహిస్తున్న భగవద్గీత పోటీలు

ఆరు అధ్యాయాల్లో దిట్ట నేను



నాపేరు బి.హస్మిత. నేను మధిరలోని ఎస్సీకాలనీ ఉన్నత పాఠశాలలో 6వ తరగతి చదువుతున్నాను. మాది గార్ల మధిరలోని సాంఘిక సంక్షేమ శాఖ బాలికల వసతి గృహంలో ఉంటూ చదువుకుంటున్నాను. మా ఉపాధ్యాయులు అందిస్తున్న ప్రోత్సాహం ముఖ్యంగా తెలుగు ఉపాధ్యాయిని సహకారంతో గీతా పఠనంపై పట్టు సాధించాను. తరగతి పాఠ్యాంశాలతో పాటు గీతాపఠనం కూడా చేస్తున్నాను. గీతా జయంతి సందర్భంగా శ్రీసీతారామచంద్ర స్వామి ఆలయంలోని గీతామందిర్‌లో నిర్వహించిన భగవద్గీత పోటీల్లో పాల్గొని బహుమతి సాధించాను.

పోటీకెళ్తే బహుమతి నాకే..



నా పేరు మేదరమెట్ల లాస్య నేను మిలీనియం పాఠశాలలో 7వ తరగతి చదువుతున్నాను. గీతా పఠన పోటీల్లో పాల్గొన్నానంటే బహుమతి పట్టాల్సిందే. ద్వాదశ, పంచాదశ, అష్టాదశాధ్యాయాల్లో పూర్తి పట్టు ఉంది. ఇప్పటి వరకు గీతా పోటీల్లో పాల్గొని 4 బహుమతులు గెల్చుకున్నాను. గీతా పఠనం చేస్తుంటే చాలా ఉత్సాహంగా ఉంటుంది. ముఖ్యంగా శ్లోకాలు, వేదాల పుస్తకాలను చదవడం వల్ల ఏకాగ్రత పెంపొంది తరగతిలోనూ తోటి విద్యార్థుల కన్నా మంచి మార్కులు సాధించగలుగుతున్నా.

జిల్లాస్థాయిలో ప్రతిభ చాటుతూ...



నా పేరు జింకల శరణ్య నేను భరత్ కిడ్స్ పాఠశాలలో 5వ తరగతి చదువుతున్నాను. జిల్లాస్థాయిలో బాలోత్సవ్‌లో పాల్గొని బహుమతి సాధించాను. గీతలోని 12వ అధ్యాయంలో పూర్తి పట్టుసాధించాను. ఎక్కడ భగవద్గీత శ్లోకాల పోటీలు జరిగినా క్రమం తప్పకుండా హాజరవుతుంటాను. శ్లోకాలను స్పష్టంగా ఉచ్చరించడం నేర్చుకోవడం వల్లే బహుమతులు గెల్చుకుంటున్నా.

స్నేహితుల్ని చూసి నేనూ...



నా పేరు హలీమా మధిరలోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్నాను. నా చుట్టూ ఉండే స్నేహితులు శ్లోకాలు చదువుతుంటే నాకూ నేర్చుకోవాలనే ఆసక్తి కలిగింది. మా పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయినులు ఇచ్చిన ప్రోత్సాహంతో గీతశ్లోకాలను నేర్చుకుని అలవోకగా పఠించగలుగుతున్నా. మధిర ప్రాంతంలో జరిగే గీతా పఠన పోటీలన్నింటిలో పాల్గొంటూ వస్తున్నా. ఇటీవల సాహితీ భారతి సంస్థ నిర్వహించిన పోటీల్లోనూ ప్రథమ బహుమతి గెల్చుకున్నా.

భక్తియోగం అధ్యాయంలో దిట్ట



నా పేరు ఎం.వర్ష నేను భరత్ టెక్నో పాఠశాలలో 5వ తరగతి చదువుతున్నాను. భగవద్గీతలోని భక్తియోగం అధ్యాయంలో పూర్తి పట్టు సాధించాను. ఇటీవల గీతామందిర్‌లో జరిగిన పోటీల్లో పాల్గొని 12వ అధ్యాయం అందరికన్నా స్పష్టంగా పఠించి జూనియర్స్ విభాగం నుంచి ప్రథమ బహుమతి గెల్చుకున్నా. ఇదే స్ఫూర్తితో భగవద్గీతలోని 18 అధ్యాయాల్లో పట్టు సాధించేందుకు సాధన చేస్తున్నా.

ఒకటో తరగతిలోనే బహుమతి



నా పేరు జుజ్జూరు మోక్షిత్ కృష్ణ నేను మిలీనియం పాఠశాలలో ఒకటో తరగతి చదువుతున్నాను. ఇంటి వద్ద అమ్మ ఇచ్చిన శిక్షణతో ఒక అధ్యాయం మొత్తం మంచి ఉచ్చారణతో స్పష్టంగా చెప్పగలుగుతున్నా. ఇటీవల జరిగిన పోటీల్లో పాల్గొని బహుమతి గెల్చుకున్నా. ఇదే స్ఫూర్తితో మరిన్ని అధ్యాయాల్లో శ్లోకాలను నేర్చుకునే దిశగా ముందుకు సాగుతున్నా.

అష్టాదశాధ్యాయంలో అందెవేసిన చేయి



నా పేరు ఎం.శ్రీజ నేను భరత్ పాఠశాలలో 5వ తరగతి చదువుతున్నాను. గీతలోని అష్టాదశాధ్యాయం, పంచాదశాధ్యాయం, ద్వాదశాధ్యాయాలు నాకు కంఠత. రామాలయంలో గీతా జయంతి ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన పోటీల్లో పాల్గొని బహుమతి సాధించా.

ఇరవై శ్లోకాలు అనర్గళంగా



నా పేరు లహరి. నేను 5వ తరగతి చదువుతున్నాను. భగవద్గీతలోని 18వ అధ్యాయంలోని ఇరవై శ్లోకాలు అనర్గళంగా చెబుతాను. అందుకే పోటీల్లో న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించేవారు సైతం ఆశ్చర్యానికి గురవుతుంటారు. తొలుత కష్టమనిపించినా సాధనతో నేర్చుకున్నా. ఇప్పుడు అలవోకగా శ్లోక పఠనం చేయగలుగుతున్నా. పోటీల్లో పాల్గొంటే బహుమతి తప్పకుండా గెలుస్తూ వస్తున్నా.

నేటి నుంచి గ్రామసభలు

చిరుమర్రి, పెద్దమండవ(ముదిగొండ), న్యూస్‌టుడే: మండలంలో నేటి నుంచి గ్రామాల్లో గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో నర్మద ఓ ప్రకటనలో తెలిపారు. మంగళవారం కమలాపురం, చిరుమర్రి, పెద్దమండవ, మల్లారం, వల్లభి, 3న బాణాపురం, అమ్మపేట, పమ్మి, కొత్తలక్ష్మీపురం, 4న వల్లాపురం, పండ్రేగిపల్లి, గంధసిరి, మల్లన్నపాలెం, 5న గోకినేపల్లి, సువర్ణాపురం, మాధాపురం, యడవల్లి, 6న కట్టకూరు, ముత్తారం, మేడేపల్లి, ముదిగొండ, వెంకటాపురం గ్రామపంచాయతీలలో గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామ పంచాయతీలలో పనిచేస్తున్న అన్ని శాఖల గ్రామస్థాయి అధికారులు తప్పనిసరిగా వారి శాఖలకు సంబంధించిన ప్రగతి నివేదికలతో గ్రామసభలకు హాజరై వారి శాఖలకు సంబంధించిన అభివృద్ధి సంక్షేమ పనులను గ్రామసభలలో ప్రజలకు వివరించాలని కోరారు.


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న పీఆర్టీయూ నాయకులు, ఎంఈవో అబ్రహాం

కాలమానిని ఆవిష్కరణ

చింతకాని, న్యూస్‌టుడే: ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించేందుకు పీఆర్టీయూ ఎల్లప్పుడూ ముందంజలో ఉంటుందని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు కేవీఎస్ చలపతిరావు పేర్కొన్నారు. సంఘం జిల్లా కార్యాలయంలో మండల కమిటీ సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కార్యక్రమంలో ఎంఈవో అబ్రహాం, సంఘం మాజీ అధ్యక్షుడు కృష్ణమోహన్, సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు రహీముద్దీన్, నర్సయ్య పాల్గొన్నారు.

మధిర పట్టణం, న్యూస్‌టుడే: పీఆర్‌టీయూ మధిర మండల శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సరం క్యాలెండర్లు, దైనందినిలను సోమవారం ఎంఈవో వై.ప్రభాకర్, పీఆర్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.రంగారావు ఆవిష్కరించారు. ముందుగా సంఘం కార్యాలయంలో కేక్ కట్ చేసి నూతన సంవత్సర సంబురాలను నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర నాయకులు ఎల్.మోహనరెడ్డి, బి.వెంకటేశ్వరరావు, డి.వెంకటేశ్వరరావు, బూసా కోటేశ్వరరావు, ఆర్.బ్రహ్మారెడ్డి, కొమ్ము శ్రీనివాసరావు, కె.జయరాజు, ఎస్కే మదార్ పాల్గొన్నారు


కాలమానిని, దైనందినిలను ఆవిష్కరిస్తున్న పీఆర్‌టీయూ నాయకులు

శ్రీవారి ఆలయానికి తరలివచ్చిన భక్తులు

ఎర్రుపాలెం, న్యూస్‌టుడే: నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం జమలాపురం శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయానికి భక్తులు వేలాదిగా తరలివచ్చారు. తెల్లవారు జాము నుంచి శ్రీవారు, అమ్మవార్లను దర్శించుకున్నారు. వేకువ జామున తెలంగాణలోని ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, ఏపీలోని కృష్ణా, గుంటూరు, పశ్చిమగోదావరి జిల్లాల నుంచి దాదాపు 50,000 మంది భక్తులు తరలివచ్చారు. నూతన సంవత్సరంలో అంతా శుభం కలగాలని, పంటలు బాగా పండాలని రైతులు, ఉన్నత ఉద్యోగావకాశాలు రావాలని విద్యార్థులు, నిరుద్యోగులు శ్రీవారిని వేడుకున్నారు. ఆలయానికి వచ్చిన భక్తులకు ధర్మకర్త ఉప్పల శివరామ్‌ప్రసాద్, పాలక మండలి సభ్యులు ఎన్.వెంకయ్య, టి.సీతారామయ్య, పి.వెంకటేశ్వరావు, పి.చిట్టిబాబు, టీవీఎన్.సాంబశివరావు, వి.వెంకటప్పారెడ్డి, వి.మోహనరావుల ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఆలయానికి వచ్చిన భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఎర్రుపాలెం ఎస్సైలు జె.ఆంజనేయులు, సత్యనారాయణ ఆధ్వర్యంలో వైరా సబ్ డివిజన్‌లోని 30 మంది సిబ్బంది బందోబస్తు నిర్వహించారు. ట్రాఫిక్ ఇక్కట్లు లేకుండా వాహనాలను క్రమబద్ధీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస్‌శర్మ, ఉపసర్పంచి మూల్పూరి శ్రీనివాసరావు పాల్గొన్నారు.


జమలాపురం ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు


మధిర: ధనుర్మాస పూజల్లో పాల్గొన్న భక్తులు



శ్రీవారి ఒక్కరోజు ఆదాయం రూ.3,74,073 : జమలాపురం శ్రీవారి ఆలయానికి వివిధ టిక్కెట్ల విక్రయాల ద్వారా ఒక్కరోజు ఆదాయం రూ.3,74,073 ఆదాయం వచ్చి నట్లు ఈఓ ఏవీ రమణమూర్తి, ధర్మకర్త ఉప్పల శివరామ్‌ప్రసాద్ తెలిపారు. అంతరాలయ దర్శనానికి రూ.1,33,300, లడ్డూ విక్రయాలకు 1,71,240, ప్రత్యేక అర్చన 33,250, వాహనపూజలు 11,700, చిన్న కారు పూజలు 1,250, మోటార్ సైకిల్ పూజలు 11,600, ఇతర ఆదాయాలు 11,733 వచ్చినట్లు వారు వివరించారు.

వైభవంగా ధనుర్మాస ఉత్సవాలు

మధిర, న్యూస్‌టుడే: స్థానిక వర్తక సంఘం ఆవరణలో వేంచేసి ఉన్న శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. సోమవారం పాసురాన్ని డోకుపర్తి మోహిణి అందజేయగా కంఠమాలను మిట్టపల్లి శ్రీనివాసరావు సమర్పించారు. ఇంటింటా గోదా అమ్మవారు కార్యక్రమంలో భాగంగా నాగులారం రామాంజనేయులు ఇంట్లో గోదా అమ్మవారు విగ్రహాన్ని ఉంచి పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

విద్యుత్తు ఉద్యోగుల హర్షం

ఏన్కూరు, న్యూస్‌టుడే: తెలంగాణలో రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయానికి 24 గంటల విద్యుత్తును అందిస్తూ.. దీనికి సహకరిస్తున్న విద్యుత్తు ఉద్యోగులకు ఒక ఇంక్రిమెంట్ ప్రకటించడం పట్ల తెలంగాణ విద్యుత్తు కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షుడు లక్ష్మీశెట్టి నాగయ్య హర్షం వ్యక్తం చేశారు. ఏన్కూరులో సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుల మదిలో నిలిచిపోయారని కొనియాడారు. ప్రభుత్వం ప్రకటించిన ఈ పథకాన్ని విజయవంతానికి విద్యుత్తు కార్మికులు కృషి చేయాలన్నారు.